# మేషరాశి ఫలితములు

| ఆదాయం-2 | వ్యయం-14 | గౌరవం-5 | అగౌరవం-7 |
|---|---|---|---|

అశ్వని 1,2,3,4 పాదములు, భరణి 1,2,3,4 పాదములు, కృత్తిక 1వ పాదముల యందు జన్మించిన వారు “చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, ఆ” అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మేషరాశికి చెందినవారు.

## ఈ రాశిలో జన్మించినవారి సాధారణ

వీళ్ళ జీవితంలో ఒడిదుడుకులు ఎక్కువ. చాలా శ్రమించి, ఎన్నో బాధ్యతలు నేరవేర్చి మంచి స్థితికి వస్తారు. బాల్యంలో కష్టాలు, యవ్వనంలో ఆత్మీయ స్నేహ వర్గాన్ని విడిచి పెట్టి, ఇతర ప్రాంతాలకు వెళ్ళడం, కుటుంబ పరిస్థితులు ఇబ్బందికరంగా మారుట, బాధ్యతలు మోయాల్సిన స్థితికి రావడం. ఆర్థిక పరిస్థితుల ప్రభావం ఎలా ఉంటుందో చాలా చిన్న వయసులోనే తెలుస్తుంది. స్నేహితులను ఆదుకొనడంలో వెనుకా ముందు యోచన చేయరు. క్రీడల పట్ల అభిమానం, సాహస క్రీడల పట్ల మరింత అభిమానం ఉంటుంది. భార్య వైపు బంధువులు కొంతకాలం పెత్తనం చెలాయిస్తారు. ఆస్థి కొరకు, కనిపెట్టుకొని కూర్చునేవాళ్ళు, అధికారాన్ని ఉపయోగించి మేలు చేస్తారని ఆశించేవాళ్ళు బంధువర్గంలో అధికంగా ఉంటారు. చాలా సందర్భాలలో మంచి వాళ్లను చేరదీయడానికి ఏవో కారణాలు ఏర్పడతాయి. జీవితంలో అది కొంత వెలితిగా అనిపిస్తుంది. పరాయి స్త్రీల వల్ల ఇబ్బందులు ఏర్పడతాయి. వృత్తి ఉద్యోగుల్లో మంచి పురోగతి కలిగి వుంటారు. సాంకేతిక, క్రీడ, న్యాయ సంబంధిత, భూమి సంబంధిత, యంత్ర సంబంధిత ఉద్యోగ వ్యాపారాల్లో బాగుగా రాణిస్తారు. సంతానం వల్ల, స్నేహితుల వల్ల ఇబ్బందులు మానసిక ఉద్వేగం కలుగుతాయి. బోగస్ సంస్థల వల్ల నష్టపోతారు. స్థిరాస్థుల వల్ల లాభం, మానసిక ధైర్యం, సాహస నిర్ణయాలు, విదేశీ విషయాలు కలిసి వస్తాయి. ధైర్యం చేసి సందర్భానుసారంగా తీసుకునే నిర్ణయాలు కలిసివస్తాయి. భాగస్వామ్య విభేదాలు జీవితంలో ఓ మలుపుగా చెప్పదగినది. లిఖిత పూర్వక విషయాల్లో ఇతరులకు చెప్పే జాగ్రత్తలు ఏవీ ఆచరణలో పెట్టరు. అనుభవం లేని వ్యాపారాలు నమ్మకమే పెట్టుబడిగా బెట్టి చేసి నష్టపోతారు. షేర్ల బిజినెస్ కలిసిరాదు. వర్గ సంబంధమైన వైషమ్యాలు ప్రారంభంలో ఇబ్బంది కలిగించినా ఎక్కువగా లాభిస్తాయి. గనుల వ్యాపారం, నూనెల వ్యాపారం లాభిస్తాయి. ప్రింటింగ్, చిట్‌ఫండ్స్ వ్యాపారాలు లాభించవు. పాడి పరిశ్రమలో నూతన ప్రయోగాలు లాభిస్తాయి. ఎందరికో ఉపాధి కల్పిస్తారు. సోమరితనం పట్ల చెప్పలేని కోపం, సాధారణంగా అబద్ధాలు ఆడని నైజం, వైద్య విషయాలలో అఖండ జ్ఞాపకశక్తి, పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి.

అనుచరగణం వృద్ధి పొందుతారు. ఓ స్థాయికి వచ్చిన తదుపరి పాత అనుచర గణం ఇబ్బందికరంగా మారుతారు. రాజకీయంగా గురువులను అధిగమిస్తారు. శిష్యులవల్ల ఇబ్బంది, పోటీ ఎదుర్కొంటారు. భూమి తగాదాలు, సహకారుల విషయాలు జీవితంలో చెప్పకోదగిన మలుపులకు కారణం అవుతాయి. కోపం అదుపులో ఉంచుకుంటే చాలా సాధిస్తారు. కుటుంబంలో ఐక్యత ప్రశాంతత ఉన్నంతవరకూ బైట అన్ని విషయాలను విజయపథంలో నడిపించగలరు. సుబ్రహ్మణ్యస్వామి పూజ, లక్ష్మీదేవి పూజ చేయడం

వల్ల కష్టకాలం అధిగమించగలరు. స్త్రీలకు సంబంధించిన విషయాలు వివాదాస్పదంకానంత వరకూ ప్రతిష్టకు ఇబ్బంది లేదు. పత్రికలు, సమాచార సాధనాల వల్ల ప్రయోజనం, నష్టం సరిసమానంగా ఉంటాయి. స్త్రీలకు జీవిత భాగస్వామి, సంతానం వల్ల కొంత ఒడిదుడుకులు ఏర్పడినా చివరకు సమస్యలు సమసిపోతాయి. జ్యేష్ట సంతానం విషయంలో ఈ రాశివారు అధిక జాగ్రత్తలు వహించాలి. చాలా విషయాల్లో మనోధైర్యమే రక్షిస్తుంది. ఆడంబరం లేని పూజా విధానం గుప్తంగా చేసే దానాలు మంచి ఫలితాలనిస్తాయి. మంచి మిత్రులకు ఇచ్చిన వాగ్ధానాలు మరువకండి. మేలు జరుగుతుంది. సహాయ సహకారాలు అర్థించేవారందరూ అవకాశవాదులు, దొంగలు కాదని గ్రహిస్తే మరింత మేలు కలుగుతుంది. తూర్పు, ఉత్తరం సింహద్వారాలు శుభప్రదం. గురువారం విష్ణుపూజ విశేష ఫలితం. నెలలో ఒక్క గురువారమైనా గంధ పుష్పాక్షతలతో విష్ణువునకు పూజచేసి మహా నివేదన పెట్టండి మంచి జరుగుతుంది. రాశి లక్షణాలు, ఇతర సమస్యలు చెప్పి పరిష్కారం చెప్పకపోవడం శాస్త్ర ధర్మం కాదు. అందుకని ఈ రాశివారికి మంచి జరగడానికి అవకాశం ఉన్న విషయాలను కూడా ప్రస్తావించాను. అన్ని రాశులకు వ్యక్తిగత జాతకం ప్రకారం నిర్ణయాలు చేయడం మంచిది.

## 2004-2005 సంవత్సర ఫలితములు

ఈ రాశివారికి ఈ సంవత్సరం అధికార ప్రాప్తి, ఉద్యోగంలో ఉన్నత స్థానాలు లభిస్తాయి. వివాదాస్పద విషయాలు సమసిపోయి స్థిరత్వం ఏర్పడుతుంది, వ్యాపార విస్తరణ, రోటేషన్ బాగుంటుంది, లాభాలు మాత్రం సాధారణంగా ఉంటాయి. లగ్నంలో రాహువు సప్తమంలో కేతువు. మూడింట శని, అయిదవ స్థానంలో గురువు, జన్మరాశిలో ఏర్పడే గ్రహణాలు ముఖ్యమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఆగష్టులో గురుగ్రహం రాశి మారితే ముఖ్యవిషయాలపై-విశేషంగా ఆర్థిక, గౌరవ ప్రతిష్ఠలపై ప్రభావం చూపిస్తుంది. సన్నిహిత వర్గం బలపడతారు. సేవకాజనం వల్ల ఇబ్బందులు కలిగినా ఎక్కువ మంది మీద పెత్తనం చేసే అవకాశం లభిస్తుంది. వృత్తి ఉద్యోగాల పరంగా మనసు రాయి చేసుకొని కొత్త కార్యక్రమాలు చేస్తారు. మంచి ప్రజాదరణ పొందుతారు. విద్యా, సాంస్కృతిక, సాంకేతిక రంగాలలో మంచి అభివృద్ధి సాధిస్తారు. ఉన్నత స్థాయి వ్యక్తుల అండదండలు లభిస్తాయి. కాంట్రాక్టు పనులలో పోటీ అధికం కావడం వల్ల లాభాలు తగ్గుతాయి. చేయని శ్రమకు ఇతరులు మీ కంటే అధికంగా లబ్ధిపొందడం వంటి సంఘటనలు వైరాగ్యానికి దారి తీస్తాయి. మహత్తర పనులు గొప్పవాళ్ళ వల్లనే కాదు సామాన్యుల వల్ల కూడా అవుతాయి అని నిరూపిస్తారు. విదేశీ వ్యవహారాలు, దూర ప్రాంత విషయాలు, సంతానం, విద్య సంబంధిత విషయాలు చాలా వరకు అనుకూలంగా ఉన్నాయి. ఇతరులతో పోల్చుకుంటేనే తప్ప తక్కువ అయినదేమిటో తెలియదు. కొన్ని మార్గాలు, పద్ధతులు అనుసరించడం ఇష్టం లేక కొన్ని ప్రయోజనాలు వదులుకుంటారు. జన్మరాశిలో గ్రహణాలు ఏర్పడడం వల్ల నిందలు, ఆరోపణలు రావచ్చు. గ్రహణ జాగ్రత్తలు పాటిస్తే చాలావరకు మంచి జరుగుతుంది. భాగస్వాములు, నమ్మిన వ్యక్తులు అయినకాటికి డబ్బులు దుర్వినియోగం చేయడం దిగమింగడం జరుగుతుంది. దొంగలని తెలిసి కూడా చర్య తీసుకోలేని పరిస్థితి ఏర్పడవచ్చు. పత్రికల వల్ల ప్రచార సాధనాల వల్ల వైరి వర్గం ప్రయోజనం పొందకుండా జాగ్రత్తపడతారు. సంతాన పురోగతి సంతృప్తికరంగా ఉంటుంది. పేరు, ప్రఖ్యాతి, లభిస్తాయి. సిద్ధాంత పరంగా విభేదించిన వ్యక్తులతో తాత్కాలిక ప్రాదిపదికన కలసి పని చేయాల్సి వస్తుంది. వర్గ వైషమ్యాల ప్రభావం కుటుంబంపై, ఆస్థులపై ప్రభావం చూపకుండా జాగ్రత్త వహిస్తారు. శుభకార్యాలకు సంబంధించి

సంప్రదాయ విషయాలను అతిక్రమించి పూర్తి చేస్తారు. కుటుంబ చరిత్ర గొప్పదైనంత మాత్రన ఆ కుటుంబానికి సంబంధించిన వ్యక్తులందరు గొప్ప వాళ్ళు కాకపోవచ్చు. ఈ సూత్రం మీరు ఆచరించి అమలుచేస్తారు. అనవసరమైన వ్యక్తులకు గౌరవం ఇవ్వరు. ఇది మీకు గౌరవాన్ని తెచ్చిపెడుతుంది. అసాంఘిక కార్యక్రమాలలో ఇబ్బందులు ఎదుర్కొన్న మీ వాళ్లను మీరు రక్షించలేదని ఓ వర్గం మీపై అలుక వహిస్తుంది. సున్నిత మనస్కులను పట్టించుకోకుండా వాళ్ల బాధలను అర్థం చేసుకోక వ్యవహరించడం వల్ల నష్టం కలుగుతుంది. మంచి విధానాలు ప్రయోజనం కల్పించే విధంగా ఉండాలి. అవి మంచి వాళ్లకు బాధ కలిగించకూడదని గ్రహించి మసలుకుంటారు. ప్రింటింగ్, సమాచారం, రవాణా ఖర్చులు చాలా అధికం అవుతాయి. పొదుపు యత్నాలకు అవకాశం మీ చేతుల్లో ఉండకపోవచ్చు. ధనం ఏదో రూపంలో అందుతుంది. ఋణం సాధించారని మీ విజయంగా భావిస్తారు. బంధువర్గం సమస్యలు, బాధ్యతలు కూడా అధికంగానే కనిపిస్తున్నాయి. ఆగస్టు నుండి వృత్తి ఉద్యోగాల్లో స్థానచలనానికి అవకాశాలున్నాయి. సాంకేతిక కారణాలే మీ బదిలీకి అడ్డుగా నిలుస్తాయి. మీరు ఊహించని విధంగా మీపై నేరాలు చెప్పడం మీకు ఆశ్చర్యం కలిగిస్తుంది. చెప్పిన వాళ్ళమీద కన్నా విన్నవాళ్ళ మీదనే ఎక్కువ ఆగ్రహం పెంచుకుంటారు. మీరు సంజాయిషీ ఇచ్చుకుంటారని ఆశించిన వ్యక్తులకు, అధికారులకు మీ మౌనం, నిజాయితీయే సమాధానం అవుతుంది. అధిక ప్రచారం చేసే ప్రత్యర్థులను అధిక బలవంతులను మీరు నమ్మరు - నమ్మినట్లు నటిస్తారు. అందరు చెప్పింది వినమ్రంగా విని సొంత వ్యూహాన్ని అమలుచేస్తారు. సన్నిహితుల, మిత్రుల ప్రమేయం తోనే మంచి ఫలితాలు సాధిస్తారు. ప్రయోజనాలు అందరికీ పంచుతారు. వ్యాపార రంగంలో నూతనమార్పులు అనివార్యం కావచ్చు. పాత వ్యాపారాలు బాగుండవని దీని అర్థం కాదు. వ్యాపార విస్తరణలో నూతన అంశాలకు ప్రాముఖ్యతనిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సంతృప్తినిస్తాయి. నకిలీ వస్తువులు, మోసపూరిత డాక్యుమెంట్స్ వల్ల నష్టం కలుగవచ్చు. లేక మీ మీద అపోహలు రావచ్చు. సంతకాలు చేసే ప్రతి కాగితం చూసి ఒకటికి రెండు సార్లు యోచన చేసి సంతకాలు చేయండి. ఇతరులు ఇచ్చిన తప్పడు అభిప్రాయాల వల్ల సంస్థాపరంగా కొన్ని నిర్ణయాలు చేసి ఇబ్బందుల పాలయినవాళ్ళు-ఎవరో ఇచ్చిన తప్పడు అభిప్రాయాలు మీవేనని నిందారోపణ చేస్తారు. తాత్కాలికంగా కొంత ఉద్వేగానికిలోను అయినా తదుపరి మీ పాత్ర లేదని ఋజువవుతుంది. సలహాదారుల వంటి పదవులు లభిస్తాయి. ప్రాధాన్యత లేని వ్యక్తులకు గతంలో మీరు ప్రాధాన్యత కల్పించడం వల్ల ప్రస్తుతం మీకు సంకటంగా మారుతుంది. దైవానుగ్రహం అన్నింటికన్నా మిన్న. ఆ దైవానుగ్రహం మీకు ఉంది. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నాగ సింధూరం ధరించండి. విద్యార్థినీ విద్యార్థులు ఈ సంవత్సరం అన్ని రకాల పరీక్షలలో రాణిస్తారు. సరస్వతి తిలకం ధరించి మరింత శుభయోగం పొందండి.

ఈ రాశి వారికి రాజకీయంగా ఈ సంవత్సరం అనుకూల ఫలితాలు సంప్రాప్తం.

## స్త్రీలకు ప్రత్యేకం

ఆర్థికంగా మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగపరంగా స్థాన చలనమునకు మీరు చేసే యత్నములు ఫలిస్తాయి. అశ్రిత ప్రతిపక్షం వల్ల మీకు నిందలు తప్పవు. సంతానం వల్ల మీ పేరు, ప్రఖ్యాతులు పెరుగుతాయి. దూరపు బంధువుల వల్ల మీకు సహాయ సహకారాలు లభిస్తాయి. విదేశీ విద్య వ్యవహారంలో మీరు చేసే ప్రయత్నాలు మంచి ఫలితాన్ని ఇస్తాయి. క్రీడలు, సాహిత్య రంగములో అభివృద్ధి సాధిస్తారు. పోటీ పరీక్షలకు సంబంధించి మీరు మంచి విజయం సాధిస్తారు. ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగుపడుతుంది. వివాహం కాని వారికి వివాహ నిశ్చయానికి కొంత ఎక్కువ సమయం పడుతుంది. సంతానము లేని వారికి సంతానప్రాప్తి కుటుంబ పరిస్థితులు మెరుగుపడి, కుటుంబ అధికార పరిధి పెరుగుతుంది. విదేశీ వ్యవహారాలు కొంత మేలును కల్గిస్తాయి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. సూర్య, చంద్రగ్రహణాల ప్రభావం ఉంటుంది. గ్రహణాలకు శాంతి జరిపించండి. ప్రతి రాశివారు ఈ సంవత్సరం శక్తి కంకణం ధరించడం మంచిది.



# వృషభరాశి ఫలితములు

| ఆదాయం-11 | వ్యయం-5 | గౌరవం-1 | అగౌరవం-3 |
|---|---|---|---|

కృత్తిక 2,3,4 పాదములు, రోహిణి 4 పాదములు, మృగశిర 1,2 పాదములందు పుట్టినవారు మరియు "ఈ, ఉ, ఏ, ఓ, వా, వీ, వు, వె, వో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు వృషభరాశికి చెందినవారు.

## ఈ రాశిలో జన్మించినవారి సాధారణ లక్షణాలు-ఫలితాలు

ఈ రాశిలో జన్మించిన వారికి మధ్య వయస్సు నుండి జీవితం అత్యంత యోగవంతముగా వుంటుంది. శ్రమించవలసిన సమయంలో బద్ధకించడం వల్ల ఇబ్బందులు కోరి తెచ్చుకుంటారు. ఇతరుల మాటలు వినని వ్యక్తులుగా ముద్రపడతారు. అందరి అభిప్రాయాలు తెలుసుకుని మీ మనసుకు తోచింది చేస్తారు. ప్రతిభావంతులు, మానసికంగా స్థిరమైన భావాలు కలిగిన వాళ్ళు అనుచరవర్గంలో, భాగస్వాములలో ఉండరు. వంశపారంపర్య ఆస్థలను వృద్ధి చేయడానికి ప్రారంభంలో ఇబ్బందులు ఎదురవుతాయి. వీలునామాలు లాభిస్తాయి. పెద్దలు ఇచ్చిన ఆస్థికన్నా అధికంగా ప్రచారం జరుగుతుంది. తండ్రి లేక తాత అత్యంత ప్రతిభావంతులై ఉంటారు. వంశ ప్రతిష్ట ప్రఖ్యాతి చెంది యుంటుంది. కుటుంబ, వంశ ప్రతిష్టను నిలబెట్టవలసిన బాధ్యత అధికంగా ఉంటుంది. వ్యాపార విస్తరణలో భార్య వైపు సహాయ సహకారాలు లభిస్తాయి. చాలా విషయాల్లో నిక్కచ్చిగా వ్యవహరిస్తారు. లెక్కలు, పద్దులు క్రమశిక్షణలో ఎక్కడా రాజీ ధోరణి ఉండదు. కాని కూతురు విషయంలో విశేషమైన అభిమానం మినహాయింపులు ఉంటాయి. కళా సంబంధమైన వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. కష్టాలు భయపెడతాయి గాని పడదోయవు. చాలా విషయాల్లో అదృష్టానికి దగ్గరగా పిల్లల జాతకం నడుస్తుంది. సహచర వర్గం ఉన్నత స్థానాల్లో ఉంటారు. సహాయ సహకారాలు అందించడానికి వాళ్ళకు స్వాతంత్ర్యం ఉండదు. మీరు అభిమానించే ఆత్మీయ వర్గాన్ని అందులో అతి ముఖ్యమైన వారిని మీ వైరి వర్గం విమర్శిస్తుంటారు. మీ ప్రతి విజయానికి మరొకరిని కారణంగా చూపిస్తారు. విలాస వంతమైన జీవితం చాలా కాలం గడుపుతారు. సామాన్య ప్రజలకు అవగాహన లేని చాలా విషయాల్లో పరిజ్ఞానం నిపుణత ఉంటాయి. సలహాలు చెప్పే మేధావులుగా రాణిస్తారు. ముఖ్య స్థానాలలోని వారికి సర్వస్వం మీరే అవుతారు. ప్రారంభ జీవితాన్ని పోల్చుకుంటే సాధించిన స్థాయి అధికంగా ఉంటుంది. వివాహం చాలామందికి మంచి మలుపుగా మారుతుంది. (ఏవో కొన్ని తక్కువ సందర్భాలలో, చాలా తక్కువ మందికి మినహా) ఆత్మీయవర్గంతో, సహోద్యోగుల చెప్పచేతల్లో మీరు నడిచే అవకాశం లేదు. మానసికంగా ప్రభావం చూపగలిగేది ఒక్క స్త్రీ సంతానం మాత్రమే. అందులోను జ్యేష్ట కుమార్తె ప్రభావం మాత్రం ఎక్కువగా ఉంటుంది. జీవితంలో ఆధ్యాత్మిక విషయాలు, సేవా కార్యక్రమాలు ప్రధాన పాత్ర వహిస్తాయి. మాట సహాయం చేయడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. లేని విషయాలు, నిందలు ప్రచారంలోకి వస్తాయి. స్వంత విషయాలు, రహస్యాలు స్వంత మనుషులు బైట పెట్టనంత వరకు చెప్పకోదగిన ఇబ్బందులు రావు. శని మహర్దశ యోగిస్తుంది. అనేక విజయాలు, పురోగతి సాధిస్తారు. పెంపుడు జంతువుల పట్ల మమకారం ఉంటుంది. గార్డెనింగ్, ప్రకృతికి దగ్గరగా ఉండే వాతావరణాన్ని ఇష్టపడతారు. విదేశీ వ్యవహారాలు, షేర్ల బిజినెస్‌ల విషయంలో అధిక శ్రద్ధ అవసరము. ఎంతో శ్రమించి మీరు ఒక బాట ఏర్పరుస్తారు.

భారతదేశం గొప్ప నాయకులని కోల్పోయి విషాదంలో చిక్కుకుంటుంది

హత్యలేక, ఆత్మహత్య సంచలనమవుతుంది (2004 - ఇంగ్లండ్)

ఆ దారిలో అందరూ లాభపడతారు. మీరు ఆశించిన కృతజ్ఞత చాలా మందిలో కనిపించక పోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అంతేకాదు మేధస్సు, ఆలోచనా విధానం తిరస్కరణకు గురి అయ్యే అవకాశం ఉంది. ఇలాంటివి మీ ప్రయోజనాలను దెబ్బ తీస్తాయి. ఉన్నతాధికారులవద్ద మంచి అభిప్రాయం, అభిమానం సంపాదించు కుంటారు. ఏదో విధంగా మిమ్ములను కూలదోయాలని కుట్రలు పన్నే వర్గం విజయం సాధిస్తారేమోనన్న దిగులు ఉంటుంది. కారణాలు ఎలాంటివైనా బాల్య మిత్రులు, బంధువర్గంలోని వాళ్ళతో ఏర్పడిన విభేదాలు వృత్తి ఉద్యోగులపై ప్రభావం చూపిస్తాయి. మీ ప్రతిష్టను గౌరవాన్ని రక్త సంబంధీకులు ముఖ్యంగా సంతానం ఉద్దీప్తం చేస్తారు. సరియైన సమయంలో చక్కని సలహాలు చెప్పే వాళ్ళు లభించడం దైవానుగ్రహం. చాలా సందర్భాలలో దైవం అనుగ్రహించినట్లు పరిస్థితులు స్పష్టంగా తెలియజేస్తాయి. స్త్రీ దేవతా మూర్తుల ఆరాధన వల్ల విశేషమైన మేలు జరుగుతుంది.

## 2004-2005 సంవత్సర ఫలితములు

ఈ రాశివారికి ఈ సంవత్సరం సౌఖ్యం, ఆర్థిక స్థితి బాగున్నాయి. విద్యా, భూమి సంబంధిత విషయాలు అనుకూలిస్తాయి. వైరివర్గం వ్యతిరేక ప్రచారంవల్ల ప్రయోజనాలకు, ప్రతిష్ఠకు ఇబ్బంది కలుగుతుంది. కాకతాళీయంగా మీరన్న మాటలకు ఎక్కువ స్థాయిలో మీరే బాధ్యత వహించాల్సిన స్థితి కలుగుతుంది. మీ సలహాల వల్ల, సహకారం వల్ల దూర ప్రాంతాలలోని మీ వాళ్ళు లాభపడతారు, స్థిరత్వం సాధిస్తారు. చిన్న చిన్న కారణాలు, సంఘటనల వల్ల ముఖ్యమైన విషయాల్లో విధాన మార్పులు సంభవిస్తాయి. స్వజనులతో, ఆత్మీయవర్గంతో అవసరాలు అధికమవుతాయి. వాళ్ళను పూర్తిగా నమ్మలేని పరిస్థితి ఏర్పడుతుంది. అపనమ్మకంతోనే ముఖ్యమైన కార్యక్రమాలు అప్పగించాల్సిన పరిస్థితి తప్పకపోవచ్చు. ఆర్థిక పరిస్థితి మరింత మెరుగుపడితే గాని వ్యవహారాలు చివరికి వచ్చే అవకాశం లేదని గ్రహిస్తారు. కుటుంబ పరిస్థితి పురోగమనంలో ఉంటుంది. సంతానం విద్యా, సాంస్కృతిక రంగాల్లో రాణిస్తారు. అయితే కీలక సమయంలో అనుకున్న ఫలితాలు రాకపోవడం నిరాశకు గురిచేస్తుంది. భేదాభిప్రాయాలు రావడానికి, కుటుంబ అశాంతికి కారణమైన వ్యక్తులను గుర్తించి కూడా ఎలాంటి చర్య తీసుకోలేని స్థితిలో ఉంటారు. వీసా ప్రయత్నాలు ఫలిస్తాయి. రాజకీయ పురోభివృద్ధికి కావల్సిన చర్చలు ఫలిస్తాయి. వైరివర్గం సలహాదార్లు మీకు చేరువ అవుతారు. ఇతరులపై అధికంగా ఆధారపడినట్లు పైకి అనిపిస్తారు. మార్పు రాని వ్యక్తులలో మార్పు కోసం ప్రయత్నాలు, కృతజ్ఞత లేని వాళ్ళకు ఇంకా అవకాశాలు ఇవ్వడం మీకు ప్రయోజనం చేకూర్చే అంశం కాదు. ఆత్మ సంతృప్తి-సామూహిక నష్టానికి దారి తీయకూడదని గ్రహించండి. చేసిన పొరపాట్లే మళ్ళీ చేయాలనిపిస్తుంది. అది పొరపాటు కాదని అభిప్రాయడతారు. వాస్తవ రూపంలో ఆలోచన చేసి నిర్ణయాలు తీసుకోండి. ఎప్పుడూ రాని అవకాశాలు మీ ముందుకు చేరుతాయి. ప్రజాభిమానం, ప్రజాకర్షణ బాగుంటుంది. అధికారవర్గం అండదండలు-పదోన్నతి లభిస్తాయి. ప్రాధాన్యత లేని చోట మీ స్థానం కొద్దికాలమేనని గ్రహించండి. మధ్యస్తుల్ని మీరు నియమించడం వల్ల కీర్తి ప్రతిష్ఠలతో పాటు నూతన శత్రువర్గం పెరుగుతుంది. కొత్త ఒప్పందాలు, నూతన వ్యాపారాలు లాభిస్తాయి. ఇన్సూరెన్స్ తాలుకు లావాదేవీల వంటి విషయాల్లో అధిక జాగ్రత్త అవసరము. వ్యాపారంలో రోటేషన్ గొప్పగా లేకపోయినా లాభాలు బాగానే ఉంటాయి. కొందరు ప్రభుత్వ అధికారులు మీతో విభేదిస్తారు. మీరు పెంచి పోషించిన వ్యక్తుల సేవలను మీరే కొనుగోలుచేయవలసి

వస్తుంది. నిజం కన్నా అబద్ధం ఆకర్షణీయంగా కనిపిస్తుందన్న నిజాన్ని గ్రహిస్తారు. ఆడంబరాలకు, పైపైన ఆర్భాటాలకు మోసపోయే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. సూర్యగ్రహణం, చంద్రగ్రహణం రెండూ ఇబ్బందులకు గురిచేస్తాయి. ఆర్థిక ఒత్తిడి, వృత్తిలో-ఉద్యోగంలో చికాకులు ఆ సమయంలోనే ఏర్పడతాయి. గ్రహశాంతి చేయించండి. స్వల్పకాలిక టెండర్లు, కాంట్రాక్టులు లాభిస్తాయి. అవినీతి సముద్రంలో ఈదలేమని గ్రహిస్తారు. నూతన విధానాలు, వ్యవహారాలు అనుసరిస్తారు. మీరు పోటీ అని భావించిన వ్యక్తులుగాక ఇతరులు తెరపైకి వస్తారు. అత్యున్నత స్థాయి వ్యక్తుల జోక్యంతో మీకు న్యాయం జరుగుతుంది. మాట తప్పే వ్యక్తుల వల్ల జరిగే అపకారం అమలు కాకుండా చివరి నిముషంలో జాగ్రత్త వహిస్తారు. కుటుంబంలో అన్యోన్యత లోపించడం వల్ల మానసిక ప్రశాంతత రెండు నెలలు కరువవుతుంది. సర్దుకుపోయే తత్వాన్ని మీరు ఏర్పర్చుకోవడం వల్ల మీరు ఆశించిన మార్పులు ఇతరులలోను, స్వంత వాళ్ళలోను వస్తాయి. శుభకార్యాల విషయంలో అనిశ్చిత స్థితి తొలగిపోతుంది. మీకు సంక్రమించవలసిన స్థానాన్ని మరొకరికి కట్టబెట్టాలనే యత్నాలు జరుగుతాయి. ఈ విషయంలో ముందు జాగ్రత్తలు గ్రహశాంతులు అవసరం. అయోమయపు ప్రకటన వల్ల, పోటీ వల్ల కొన్ని తొందరపాటు నిర్ణయాలు చేస్తారు. పుకార్లను ఊహలను నమ్మి మీరు తీసుకునే నిర్ణయాలు మంచి ఫలితాలనివ్వవు. దైవానుగ్రహం పుష్కలంగా ఉంది. మీ ప్రతిష్ఠ, స్థానం కుదుపులకు లోనైనా నిలబడుతుంది. జూన్‌లోపు ధన సంబంధిత అంశాలపై, వస్తు భద్రతపై అధిక శ్రద్ధ వహించడం మేలు. నమ్మకం ఉంచడం అవసరమే - అతి నమ్మకం, అతి విశ్వాసం నష్టం కలిగిస్తుందని గ్రహించి జాగ్రత్త వహించండి. విద్యాసంబంధిత విషయాలలో అధిక ఖర్చుకు సిద్ధపడతారు. అయినను అంచనాలను దాటి ఖర్చు ఉంటుంది. ఆదాయ మార్గాలు అంతగా ప్రయోజనం చేకూర్చకపోయి ననూ. పరపతి, యుక్తి మీ అవసరాలను తీరుస్తుంది. కీలక సమయంలో ధనం ఖర్చు చేయడానికి వెనుకాడవద్దు -మీరు ఆశించిన ఫలితం సాధిస్తారు. ప్రత్యర్థి ఎంత బలవంతుడైనా కొన్ని బలహీనతలు మీకు దొరుకుతాయి-మీరు ఉపయోగించుకోగలుగు తారు. మీ మాటను ఇతరులు మన్నించలేదని, పనికాలేదని విచారించవద్దు. రెండు మూడు సార్లు ప్రయత్నం చేయండి, ఫలితం దక్కుతుంది. కొన్ని సందర్భాలలో ఇతరుల సహకారం మీకు లభించకపోయినా. ప్రత్యర్థులకు వారి అండ లభించకుండా జాగ్రత్త పడగలరు. వైరి వర్గం బలపడకుండా చేయడం మీకు ఉపయోగపడే అంశమే, ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేయకండి. ఈ సంవత్సరం ప్రారంభం నుండే మంచి ఫలితాలు ఉంటాయి గనుక ఎదురయ్యే ఇబ్బందుల్ని తేలికగానే అధిగమించగలుగుతారు. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన, నాగసింధూరం ధరించుట శుభప్రదం. విద్యార్థినీ విద్యార్థులకు సరస్వతీ తిలకం ధరించుట చెప్పదగినది.

## స్త్రీలకు ప్రత్యేకం

అధికార పరిధి సౌకర్యాలు మెరుగునిస్తాయి. కొంతమంది వ్యక్తులు మీకు అండగా నిలుస్తారు. ఆదాయం విషయంలో మీకు సరళమైన మార్గం దొరుకు తుంది. ఉద్యోగం కోసం ఇంటర్వ్యూలకు వెళ్ళే వారి ఇంటర్వ్యూలు ఫలించి ఉద్యోగం వచ్చే అవకాశం కన్పిస్తుంది. ఆరోగ్యం కొరకు కొంత ధనం వెచ్చిస్తారు. వాహనాలు, విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సంతానం వల్ల మీ ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగుపడుతుంది. కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలంగా ఉంటాయి. మీ పేరు మీద వున్న అగ్రిమెంట్స్ మీ చేతికి వస్తాయి. అవివాహితులకు వివాహ నిశ్చయం జరుగుతుంది. విద్యా రంగంలో మీరు ముందంజలో ఉంటారు. సంతానములేని వారికి సంతానప్రాప్తి. కుటుంబ పరిస్థితి కొంత మెరుగుపడుతుంది. శుక్రమౌఢ్యమి సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. నిత్యం సిద్ధ గంధం ధరించండి, లక్ష్మీ తామర వత్తులతో లక్ష్మీదేవికి దీపారాధన చేయడం వల్ల మేలు కలుగుతుంది. ప్రతి రాశివారు ఈ సంవత్సరం శక్తి కంకణం ధరించడం మంచిది.



# మిధునరాశి ఫలితములు

| ఆదాయం-14 | వ్యయం-2 | గౌరవం-4 | అగౌరవం-3 |
|---|---|---|---|

మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 4 పాదములు, పునర్వసు 1,2,3 పాదములందు పుట్టినవారు "కా,కి,కూ,ఖం,ఙ్ఞ,ఛ్ఛా, కే,కో,హా" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మిధునరాశికి చెందినవారు.

## ఈ రాశిలో జన్మించినవారి సాధారణ లక్షణాలు-ఫలితాలు

ఈ రాశివారు హాస్య ప్రియులు. వ్యవహార సంబంధమైన విషయాలను కూడా తమదైన పద్ధతిలో తెలియజేసి, ఇతరుల్లో మార్పు తేవాలని, తాము అనుకున్నది సామరస్యంగా సాధించుకోవాలని చూస్తారు. సందర్భాన్ని బట్టి మాట్లాడడంలో నేర్పు ఉంటుంది. భవిష్యత్ ప్రణాళిక చక్కగా నిర్మించుకుంటారు. ఉన్నత స్థానాలలోనివారు, బంధువర్గం, స్వకులస్థులు ముఖ్యమైన ప్రతి సందర్భంలోనూ ద్రోహం చేస్తారు. చిన్నతనం నుండే కష్ట సుఖాలు, ఎత్తు పల్లాలు చూస్తారు. జీవితంలో ఎంతో అనుభవం ఎన్నో రంగాల పట్ల స్పష్టమైన అవగాహన చిన్న వయసులోనే ఏర్పడుతుంది. వివాహం, సంతాన ప్రాప్తి ఊహించిన ఇబ్బందులు ఎదురు కాకుండా నడిచిపోతాయి. మాట తప్పే మనుషులు, ఉపయోగించుకొని ప్రత్యుపకారం చేయని వాళ్ళు జీవితంలో అధికంగా కష్టం కలిగిస్తారు. అనువంశికంగా సంప్రాప్తించాల్సిన ఆస్థి అనుకున్నంత చేతికి రాదు. ఇతరుల ధనం మీద, స్వజనుల ఆస్థి మీద పెద్దగా ఆశ, ఆసక్తి ఉండదు. స్వార్జితంపైనే ఎక్కువ దృష్టి ఉంటుంది. పథకం రచించడంలో, అమలు చేయడంలో మంచి నేర్పరితనం ఉంటుంది. ఎవ్వరైనా తోడు లేకపోతే కార్యక్రమాలు చేపట్టడానికి వెనుకాడతారు. ఇది చెప్పకోదగిన నష్టం కలిగిస్తుంది. సామాజిక భావాలు ఆదర్శంగా ఉంటాయి. ఎక్కువ మందికి నచ్చవు. అవకాశాల్ని సద్వినియోగం చేసుకునే సామర్థ్యం కలిగి ఉంటారు. రాజకీయరంగం పట్ల అమితమైన ఆసక్తి ఉంటుంది. శుక్రదశ, శనిదశ యోగవంతమైన కాలము. మంచి ఫలితాలు సాధిస్తారు. జీవితంలో జరిగిన అవమానాలు, నిరాదరణ భవిష్యత్తుకు పునాది అవుతాయి. తాను పడిన కష్టాలు ఇతరులు పడకూడదని భావిస్తారు. శత్రువుల్ని దెబ్బతీయడానికి ఎంతగానో యోచిస్తారు. సమయం చిక్కినప్పుడు ప్రతీకారం తీర్చుకోరు. సంతాన సంబంధిత విషయంలో అనుబంధం ఎక్కువగా ఉంటుంది. కాని ఆలోచనలను సంతానం మీద బలవంతంగా రుద్దే ప్రయత్నం చేయరు. సూచనలు చేస్తారు, అంతవరకే అవి అమలు పరిస్తే సంతోషిస్తారు. లేకపోతే పెద్దగా ప్రతిఘటించరు. వీరి ఆలోచనలను, సామర్థ్యాన్ని, నైపుణ్యాన్ని ఇతరులు తిరస్కరించే అవకాశం ఉంది. సమస్యలు సృష్టించి పరిష్కరించే వ్యక్తులు ఆంతరంగికులు కావడం జరుగుతుంది. ప్రభుత్వపరంగా, చట్టపరంగా ఉన్న లోటుపాట్లను, లోపాలను అందరికంటే సులువుగా గ్రహిస్తారు. కొంత ధనం చేతికి అందితే దాని ద్వారా మంచి అభివృద్ధి, అందుకు సంబంధించిన మార్గాలను చక్కగా అన్వేషించి వినియోగం చేసుకోగలరు. లెక్కలు అన్నీ కాగితం మీద లేకపోయినా అన్నీ గుర్తుంటాయి. వివాదాస్పద విషయాలకు దూరంగా ఉంటారు. సమస్య వస్తే పారిపోయే తత్వం ఉండదు. ప్రతిఘటన అధికంగా ఉంటుంది. వృత్తి వ్యాపార రహస్యాలు కాపాడుకోవడంలో ప్రత్యక శ్రద్ధ ఉంటుంది. స్త్రీలవల్ల అపకారం జరుగుతుంది. (స్త్రీలకు-పురుషులకు) అందరినీ ఐకమత్యంగా ఉంచడానికి గ్రూపు రాజకీయాలు రూపుమాపడానికి అధికంగా కృషి చేస్తారు. వ్యక్తిగత కుటుంబ విషయాల్లో ఇతరుల మితిమీరిన జోక్యం కాలక్రమేణా ఇబ్బంది కలిగిస్తుంది. జీవితంలో రెండు రకాల వృత్తి ఉద్యోగాల్లో ప్రవీణ్యత ఉంటుంది. ప్రధానంగా ఆశ పెట్టుకున్న విద్య కన్నా మధ్యలో నేర్చుకున్నదే జీవితానికి ఉపయోగ పడతాయి. అయినవాళ్ళు, సన్నిహితుల వలననే ఇబ్బందులు కలుగుతాయి. మనసుకు పట్టనట్లుగా వ్యవహరించి గతాన్ని మర్చిపోతే జీవితంలో ఉన్నత స్థానాలు అందుకుంటారు. శివార్చన,

శివభక్తి, రుద్రకవచ పారాయణం వల్ల మేలు జరుగుతుంది.

## 2004-2005 సంవత్సర ఫలితములు

ఈ రాశి స్త్రీ పురుషులకు ఈ సంవత్సరం యోగవంతమైన కాలము. స్వయం శక్తితో మేధస్సుతో ధనం సంపాదిస్తారు. మీకు జరుగుతున్న అన్యాయాన్ని పరోక్షంగా ఎదుర్కొంటారు. మాటలు తక్కువ. చేతలు ఎక్కువగా ఉంటాయి. విభేదాలను మనసులోనే దాచుకొని మీ ఇబ్బందులకు కారణమైన వాళ్ళను సరియైన విధంగా ఎదుర్కొంటారు. మీ పద్ధతుల్లో, మనస్తత్వంలో మార్పులు రావడానికి పక్కవాళ్ళ ప్రవర్తనే కారణం. ఇతరులు అనుసరిస్తున్న పద్ధతులు సరియైనవి కావని మీరు నమ్మినా అవి సక్రమమైన ఆర్థిక ఫలితాలు ఇవ్వడం వల్ల మీకు అంతర్గతంగా కోపం, నిరాశ కలిగిస్తాయి. నిజాయితీకి పరమార్థం ఫలితం ప్రశ్నార్థకం అవుతుంది. నలుగురు నడిచిందే బాట. ఇష్టంలేకపోయినా మీరూ అదే బాటలో పయనిస్తారు. చట్టబద్ధంగా అందరికంటే అధికంగా లబ్ధిపొందుతారు. వాహన సౌఖ్యం, గృహ సౌఖ్యం, వస్తువులు, ఆభరణాలు ఏర్పడతాయి మార్పులు చేస్తారు. ముఖ్యమైన పోటీలో అతి కష్టం మీద నెగ్గుతారు. విజయం సాంకేతిక పరమైనదిగా అనిపిస్తుంది. ప్రత్యర్థి వర్గం లోపాలు మీకు బాగా లాభిస్తాయి. ఆర్థికంగా ఉన్నభారం చాలా మేరకు తగ్గించుకుంటారు. నూతన ఋణాలు చేస్తారు. అభివృద్ధికి మాత్రమే ఈ ఋణాలు పరిమితమవుతాయి. శారీరకంగా మానసికంగా అధిక శ్రమకు గురి చేసే కార్యకలాపాలు అధికంగా ఉంటాయి. ఉన్నత స్థానాలలోని వారు, అధికారులు రాజకీయ అధికారం గలిగిన వాళ్ళు మీరు సన్నిహితం అవుతారు. పరిచయాలను ఉపయోగించుకోవడంలో ఈ సంవత్సరం విజయం సాధిస్తారు. సంవత్సర ప్రారంభంలో ధనవ్యయం అధికంగా ఉంటుంది. ఇతరుల ఆర్థిక సహాయసహకారాలు లభిస్తాయి. కఠినమైన నిర్ణయాలు అమలు చేస్తారు. వృత్తి, వ్యాపారాలలో నూతనమైన విధానాలు అమలు చేసి ప్రయోజనం పొందుతారు. ధైర్యం చేయలేని భాగస్వాముల వల్ల, సన్నిహిత సహచర వర్గం-మేతక వైఖరి వల్ల కొన్ని ప్రయోజనాలకు నష్టం కలుగుతుంది. ప్రజా సంబంధాలపై ఆధారపడిన వృత్తి ఉద్యోగుల వారికి అనుకూల పరిణామాలు కలుగుతాయి. మీ సృజనాత్మక శక్తికి (క్రియేటివ్) మంచి గుర్తింపు లభిస్తుంది. మీకు సన్నిహితులైన వ్యక్తులు రాజకీయంగా ఉన్నత స్థానాలకు ఎదుగుతారు. కొనుగోలు చేసిన భూములకు మంచి విలువ వస్తుంది. విదేశీయాన ప్రయత్నాలు ఫలించడానికి అనువైన గ్రహస్థితి ఉంది. చిన్న చిన్న అవకాశాలను జాగ్రత్తగా వినియోగించు కుంటారు. దూరదృష్టితో కొనుగోళ్ళు, అమ్మకాలు సాగిస్తారు. ఒకే సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సి రావడం వల్ల ఆర్థికపరమైన ఒత్తిడి పెరుగుతుంది. కుటుంబపరమైన ఇబ్బందులు, అనైక్యత సమసిపోతాయి. ఉత్సాహ పూరిత వాతావరణం ఏర్పడుతుంది. టెండర్లు, సబ్ కాంట్రాక్టులు అనుకూలం అవుతాయి. నిర్ణయాలు తీసుకొనడంలో ఆలస్యం చేయవద్దు. లగ్నంలో శని సంచార కాలం గనుక పోటీ ఎదురయ్యే ప్రతి విషయాన్ని ఎక్కువ శ్రద్ధ వహించి ఎదుర్కోవాలి. నూతన బాధ్యతలు, సౌకర్యాలు, అధికారాలు లభిస్తాయి. చేసిన పొరపాట్లను మాత్రం మళ్ళీ చేయద్దు. మంచిపని అయినా ఎక్కువ మందికి ఇష్టంలేనిది అయినప్పుడు ఆ పనులు చేసి మీరు విరోధం కొని తెచ్చుకోవద్దు. ఇతరుల నుండి అధిక స్థాయిలో ప్రయోజనాలు కృతజ్ఞతల వంటివి ఆశించవద్దు. ఆచార వ్యవహారాలు, మమతాను రాగాలు అన్నీ వ్యాపారమయం అని ఆలస్యంగా గ్రహిస్తారు. మిమ్ములను అనుసరించి, మీ సలహాలు విని ఎంతో మంది బాగుపడతారు. జీవనోపాధి ఏర్పరుచుకుంటారు. మీకు అనుకూలమైన వర్గాన్ని ఏర్పరుచుకొనడంలో శ్రద్ధ వహిస్తారు. మీరు ఊహించుకొంటున్న విధంగా చాలా మంది మీ మీద వ్యతిరేకతతోనుండరు. తక్కువ భావం అసలే ఉండదు. మీకు లభించిన ఆదరణ విలువ గ్రహించాక అర్థమవుతుంది. మీ కున్న విలువ ఏమిటో, మీరు చేసిన త్యాగాలకు మీ పరిజ్ఞానానికి గల గౌరవం ఏమిటన్నది తెలుసుకుంటారు. చాలా విషయాల్లో మీ ఊహలకనుగుణంగా వ్యక్తులకు దూరంగా ఉండడం సరియైనది కాదని

తెలుసుకుంటారు. గతంలో భయపెట్టిన కష్టాలు మబ్బుల్లాగా విడిపోతాయి. విచారణలో ఉన్న అంశాలు మీపై అపోహలు, బూటకం అని తేలిపోతాయి. పెద్దవాళ్ళ ఆరోగ్యం గురించి మీరు తీసుకునే జాగ్రత్తలు సత్‌ఫలితాలనిస్తాయి. పుస్తక ప్రచురణ, ప్రింటింగ్, సాహిత్య, సాంస్కృతిక, కళాసంబంధిత అంశాలు మంచి ఫలితాలనిస్తాయి. పేటెంట్ హక్కుల వంటివి లిఖిత పూర్వకంగా వస్తాయి. సెంటిమెంట్స్‌కు కట్టుబడి శత్రువర్గాన్ని దెబ్బతీయకూడదన్న నియమాలు పక్కనబెడతారు. నిర్మాణాలు, పునః నిర్మాణాలు ఆలస్యం కావచ్చు అయినా అవి మంచికే పరిణమిస్తాయి. దూర ప్రాంతాలలో విదేశాలలో అనుసరించాల్సిన మీ వ్యాపార విజ్ఞాన సంబంధిత అంశాలు ఈ సంవత్సరం అమలుకునోచుకుంటాయి. ప్రతి పని సరియైన సమయానికి పూర్తి చేసే మీ వైఖరిలో మార్పు వచ్చి కొంత ముందుగానే మీ పనులు పూర్తి చేస్తారు. పని ఒత్తిడిని ఈ విధంగా అధిగమిస్తారు. నమ్మకస్థులైన వాళ్ళు, శక్తి సామర్థ్యాలు కలిగిన వాళ్ళు అనుచర, మిత్ర వర్గంగా ఉండడం లాభించే అంశమే అయినా వాళ్ళ పట్ల ఎంతలో ఉండాలో అంతలో ఉండటమే మంచిదని ముందుగానే గ్రహించండి. అనవసరమైన వాగ్వివాదాల వల్ల ప్రయోజనం ఉండదు. కొందరిని మార్చడం సాధ్యం కాదు. చేతనైతే మీరు చేసే బాగు ఏదో ఇతరులకు చేయండి. సామూహిక నష్టం కలిగించే వాళ్ళలో మార్పు మీ చేతల వల్ల రాదు. ఆదాయ మార్గాలు మరో విధంగా పెంచడమే దీనికి పరిష్కారం. ప్రత్యర్థి వర్గంలో విభేదాలు మీ పురోగతికి ఉపయోగపడతాయి. నిత్య జీవితంలో మీ అభిప్రాయాలను వ్యక్తం చేయకపోవడమే మేలు. నిజానిజాలకంటే అబద్ధాలను ఆదరించే వారు అధికమని గ్రహిస్తారు. కొన్ని సందర్భాలలో మనస్సాక్షికి వ్యతిరేకంగా నడుచుకోవలసి వస్తుంది. శక్తివంతమైన వ్యక్తులు మీ వ్యక్తిగత అభిప్రాయాలను గౌరవించకపోవడం అంతర్ మదనానికి దారి తీస్తుంది. ప్రయోజనాలు వదులుకొని ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుంటారు. (కొన్ని సార్లు) మీ మేదస్సుతో, ఇతరుల పలుకుబడితో, స్త్రీల పేరు మీద చేసే వ్యాపారాలు కలిసి వస్తాయి. నకిలీ వస్తువుల కొనుగోలు వల్ల ఆర్థికంగా నష్టపోతారు. స్థిరాస్థుల విలువ పెరుగుతుంది. ఇది అదనపు ఆకర్షణగా చెప్పదగిన స్థాయిలో ఉంటుంది. స్థలాల కొనుగోలు వల్ల లాభపడతారు. న్యాయపరమైన అంశాలు పరిశీలించడంలో జాగ్రత్త వహించండి. విదేశాలలో మీరు సాధించాలనుకున్న పురోగతి మీరు ఆశించిన వాళ్ళవల్ల నెరవేరదు. మీ స్వంత పథకాల వల్లనే అది సాధ్యపడుతుంది. రాజకీయ నిర్ణయాలలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి. మీరు ఎంతగానో అభిమానించిన వాళ్ళను విమర్శించవలసి వస్తుంది. అందువల్ల మానసికంగా విరక్తి కలుగుతుంది. కృత్రిమమైన పోటీ స్త్రీల వల్ల ఏర్పడుతుంది. విద్యా సంబంధమైన విషయాల్లో స్వంతవాళ్ళకు అన్యాయం జరుగుతుంది. వాళ్ళ కొరకు మీరు పోరాటం చేయకతప్పని స్థితి రావచ్చు. ప్రసార మాధ్యమాలు, పత్రికలు, మీడియా మొదలైన వాటి వల్ల ప్రయోజనం పొందుతారు. వీటిని సక్రమంగా మీకు అనుకూలంగా ఉపయోగించుకోగలరు. మీ లిఖిత పూర్వకమైన వ్యాఖ్యాలు, వ్యాసాంగాలు వివాదస్పదమవుతాయి. ఇతరుల విషయాలకు సాధారణ ప్రాధాన్యతనిచ్చి వైరివర్గం గూర్చి అధికంగా యోచన చేయక మీ కార్యక్రమాలపై సక్రమంగా దృష్టి సారించి కృషి చేస్తే అన్ని విధాలుగా మంచి ఫలితాలు ఉంటాయి. అష్టమూలికా తైలంతో దీపారాధన, నాగసింధూరం ధరించుట మంచిది. విద్యార్థినీ విద్యార్థులకు సరస్వతీ తిలకం ధరించుట మంచిది.

### స్త్రీలకు ప్రత్యేకం

నూతన అవకాశాలు, అధికార స్థానములకు మీరు దఖలు పర్చబడతారు. ఆదాయ వ్యవహారాల విషయంలో మీకు కొంత జాగ్రత్త

వహించుట మంచిది. బంధువుల, ప్రముఖుల ఆశీర్వాదం వల్ల కొన్ని కొత్త కార్యక్రమాలు మీ ఆధ్వర్యంలో నడుస్తాయి. విదేశీ వ్యవహారాలు, విదేశీ విద్యలు, మీకు అనుకూలంగా ఉండి కొంత ఊరట కల్గిస్తాయి. విద్యారంగములో కొంత అభివృద్ధి కనబరుచుతారు. భూమి, వాహనాలు, ఇళ్ళు, కొనుగోలు చేస్తారు. ఆభరణాల మీద ఆసక్తి తగ్గుతుంది. క్రీడలు, సాహిత్యరంగం, కళారంగంలో ప్రతిభ కనబరచి ముందడుగులో ఉంటారు. వివాదాలకు దూరంగా చేతనైనంత వరకు కుటుంబాన్ని నడిపిస్తారు. అవివాహితులకు వివాహ కాలంగా చెప్పవచ్చు. జ్యేష్ట సంతానం వల్ల కొన్ని చిక్కులు, ఇబ్బందులు తప్పవు. సంతానము లేని వారికి పుత్ర సంతాన ప్రాప్తి. గ్రహణ దోషాల వల్ల కొన్ని అనుకోని చిక్కులు, చిన్న విషయాలకు ఎక్కువ ఇబ్బంది కలుగుతుంది. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. జిల్లేడు వత్తులతో గణపతిని పూజించడం వల్ల గృహంలో శాంతి ఏర్పడుతుంది. శక్తి కంకణం ధరించడం ఉత్తమము.

**పవిత్రమైన అష్టమూలికా తైలము, నాగసింధూరము, సరస్వతీ తిలకం, అష్టమూలికా గుగ్గిలం, సిద్ధగంధము - స్వాతీ హెర్బల్స్ శ్రీశైలం వారు నా పర్యవేక్షణలో నా ఫార్ములాను అనుసరించి చేయుచున్నారు. వీటినే కొందరు రకరకాల పేర్లతో తయారు చేసి విక్రయించుచున్నారు. అట్టివాటికి నాకు సంబంధం లేదని. అది నేను సూచించినవి కావని తెలియచేస్తున్నాను. స్వాతీ హెర్బల్స్ - శ్రీశైలం లేబుల్‌ను పరిశీలించండి మీ సందేహాలకు స్వాతీ హెర్బల్స్ డిస్ట్రిబ్యూటర్‌ను సంప్రదించండి.**
**ఫోన్ : 040-24758435, సెల్ : 98492-38958**
**పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు, సిద్ధాంతి**

# కర్కాటకరాశి ఫలితములు

| ఆదాయం-8 | వ్యయం-2 | గౌరవం-7 | అగౌరవం-3 |
|---|---|---|---|

పునర్వసు 4వ పాదము, పుష్యమి 1,2,3,4 పాదములు, ఆశ్లేష 1,2,3,4 పాదముల యందు పుట్టినవారు "హీ,హూ,హే,హో,డా,డీ,డూ,డే,డో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కర్కాటకరాశికి చెందినవారు.

## ఈ రాశిలో జన్మించినవారి సాధారణ లక్షణాలు-ఫలితాలు

ఈ రాశిలో జన్మించిన వారికి మనోధైర్యం అధికంగా ఉంటుంది. జల సంబంధమైన విషయాలు ఇబ్బంది కలిగిస్తాయి. అవే జీవితంలో పురోభివృద్ధికి కూడా కారణం అవుతాయి. ప్రతి విషయంలో పోరాటం ఎక్కువగా ఉంటుంది. ప్రతి చిన్న పనికీ ఒకటికి నాలుగు సార్లు కష్టపడాల్సి వస్తుంది. సన్నిహిత వర్గంలో నిజాయితీపరులు ఉన్నంత కాలం వృత్తి ఉద్యోగ, వ్యాపారులకు ఇబ్బంది ఉండదు. రాజకీయ రంగంలో రాణిస్తారు. మహాలక్ష్మీదేవి పూజవల్ల చాలా ఆటంకాలను అధిగమించగలరు. లలిత కళలపై మంచి అవగాహన, ప్రవేశం ఉంటుంది. కళా సంబంధిత వ్యాపారాలలో కూడా రాణిస్తారు. సంతాన పురోగతి బాగుంటుంది. ప్రారంభంలో కొన్ని సమస్యలు అధిగమిస్తారు. రాణించలేమని భావించిన రంగాల్లో రాణిస్తారు. హాస్యంపట్ల ప్రత్యేకమైన అవగాహన ఉంటుంది. కార్య నిర్వహణకు చక్కని ఉపాయాలు పథకాలు ఏర్పరుచుకుంటారు. తొందపాటు వల్ల నష్టపోయే అవకాశం ఉంది. నిష్కారణ శత్రువర్గం ఎప్పుడూ పొంచి యుంటుంది. ఊపిరితిత్తుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. బినామీ పేర్ల మీద చేసే వ్యాపారాల్లో ద్రోహం ఎదురవుతుంది. టెండర్లు ప్రింటెడ్ పనులు, చేతి వృత్తులకు సంబంధించిన కాంట్రాక్టులు అధికంగా లాభిస్తాయి. ధనం స్థిరం చేసుకోవడం సమస్య అవుతుంది. ఆస్థుల సంరక్షణకు సంపాదించడానికి

పడినంత శ్రమపడాల్సి వస్తుంది. ప్రజాకర్షణ బాగుంటుంది. నిందలు, పుకార్లు ప్రజల్లో వుంటాయి. కానీ ప్రభావం చూపలేవు.

క్రీడా సంఘముల విషయ వ్యవహారాలు లాభిస్తాయి. పరిశుభ్రతకు ప్రాధాన్యత నిస్తారు. చిన్న చిన్న సంఘటనలు, సరదాగా మాట్లాడిన మాటల వల్ల అధికంగా నష్టపోతారు. సన్నిహిత వర్గాన్ని మితిమీరి ప్రోత్సహించడం వల్ల చివరకు వాళ్ళ వల్లనే అధికపోటీ ఏర్పడుతుంది. వివాదాలు ముదరకుండా ఆదిలోనే పరిష్కరించుకోవడం శ్రేయస్కరం. పంతాలు, పట్టింపులు దీర్ఘ కాలంలో లాభించవు. పట్టువిడుపు లౌకిక ప్రవర్తన వల్ల చెప్పకోదగిన ప్రయోజనం కలుగుతుంది. బంధువులతో విభేదాలు చాలా కాలం కొనసాగుతాయి. అనుకున్న వివాహం ఒకటి చేసుకునేది మరొకటి అవుతుంది. శని గ్రహ అనకూల స్థితి ఉన్న వార్కి అనుకున్న వివాహం అవుతుంది. వివాహ జీవితంలో ఒడిదుడుకులు తప్పకపోవచ్చు. సంబంధ బాంధవ్యాలు లేని వారు చేరదీసి ఆశ్రయం ఇస్తారు. ప్రోత్సాహాన్నిస్తారు. జీవితంలో ఇది మలుపుగా మారుతుంది. విదేశీయానం, విదేశీ విద్య, ఉద్యోగం, సాంకేతిక విద్య మొదలైనవి లాభిస్తాయి. భాగస్వామ్య వ్యాపార వ్యవహారాలు వ్యక్తిగతంగా అసంతృప్తికి దారితీస్తాయి. అనువంశిక ఆస్థి మిగలడం అనుమానం. స్వార్జితం నిలబడుతుంది. ఎన్ని ఆటంకాలు ఎదురయినా బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తారు. చట్టపరమైన సమస్యలు ఏ మాత్రం సంబంధంలేని విషయాల్లో ఇబ్బంది కలుగజేస్తాయి. దైవానుగ్రహం, మేదస్సు అప్రతిష్ట రాకుండా కాపాడుతుంది. ఉన్నత స్థానాన్ని నిలబెట్టుకోవడానికి చాలా కష్టపడతారు. భోగభాగ్యాలు ఉన్నప్పటికీ ఉనికిని గత జీవితాన్ని మరచిపోరు. అహంభావం లేని వ్యక్తులుగా పేరు తెచ్చుకుంటారు. రవి చంద్ర గ్రహణాల ప్రభావం ఈ రాశివారిపై ఉంటుంది.

## 2004-2005 సంవత్సర ఫలితములు

ఈ సంవత్సరం కర్కాటక రాశి వారికి ఆర్థిక విషయాలు ఓ కొలిక్కి వస్తాయి. కుటుంబంలో సంతోషం, అభివృద్ధి, గౌరవ వృద్ధి, క్రమశిక్షణ కనిపిస్తాయి. కొన్ని బాధ్యతల నుండి తప్పకోవలసి రావడం మీ మంచికే పరిణమిస్తుంది. నష్టాల దిశగా వెళ్ళవలసిన వ్యవహారాలు, మీ కృషివల్ల ఆ ప్రమాదం నుండి తప్పకుంటారు. ఋణాల ఒత్తిడి రాకుండా జాగ్రత్త వహిస్తారు. మీ కృషి ఆర్థిక విషయాల సర్దుబాటుల్లో మంచి ఫలితాలనిస్తుంది. అందరి విషయంలో ఒకే విధానాన్ని అనుసరించి విమర్శలు రాకుండా జాగ్రత్త వహించండి. పొరపాటు చేసిన వాళ్ళకు, కృతజ్ఞత చూపని వాళ్ళకు మరో అవకాశం ఇవ్వద్దు. నష్టపోయే అవకాశం ఉంది. మీరు నిర్వహించిన కార్యక్రమాలకు, ఇతరులు వాళ్ళ పేరు పెట్టుకొని ప్రచారం చేసుకుంటారు. సన్నిహిత వర్గాన్ని కాపాడుకుంటూ ఇతరత్రా వర్గబలం కూడగట్టడానికి అధిక శ్రమ చేస్తారు. భేదాభిప్రాయం వల్ల లాభం పొందుతారు. సువర్ణ, వస్తు, ఆభరణాల విషయమై ప్రత్యేక జాగ్రత్తలు అవసరపడతాయి. మనో ధైర్యాన్ని మించి మాటల్లో అధిక దర్పాన్ని ప్రదర్శిస్తారు. ఇది కొంత వరకు మంచి ఫలితాలనే సాధించి పెడుతుంది. సహోదర వర్గం, సన్నిహిత వర్గం చేసిన పనులకు మూల్యం చెల్లించవలసిన పరిస్థితి మీకు రావచ్చు. చట్టపరమైన యిబ్బందులలో మిమ్ములను ఇరికించే ప్రయత్నాలు విఫలం అవుతాయి. ముఖ్య వ్యక్తులు మిమ్ములను విడిచి వెళ్ళిన సమయంలో మీ మనోధైర్యమే మీకు ప్రతిష్ఠ తెచ్చి పెడుతుంది. విద్యా, సాహిత్య, క్రీడారంగాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా లాభిస్తాయి.

సమాజంలో పెరిగిపోయిన అవినీతి వల్ల వ్యక్తిగతంగా ఇబ్బంది కలుగుతుంది. గత అనుభవాల నుండి నేర్చుకున్న పాఠాలు ఎంతగానో ఉపయోగపడతాయి. స్వల్ప కాలిక వ్యాపారాలు లాభిస్తాయి. బాధ్యతలు, బరువు

చాలావరకు తీరతాయి. విశ్రాంతి లేని విధంగా కృషి చేస్తారు. పరిస్థితులు అలాగే ఉంటాయి. కుటుంబంలో సఖ్యత లోపించుట, విభేదాలు రావడం సంభవం. మిత్ర వర్గం వల్ల లాభం పొందుతారు. జ్యేష్ట సంతానం వల్ల, తోడబుట్టిన వాళ్ళలో మీ కంటే పెద్ద వాళ్ళ వలన సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఇతరులు గుర్తించని శక్తివంతమైన చిన్నవాళ్ళను చేరదీస్తారు. అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఋణాలు తీరటం వల్ల కొత్త ఋణాలు చేయడానికి సావకాశం కలుగుతుంది. రాత్రివేళ, తెల్లవారుఝామున చేసే ఆలోచనలు వ్యూహాలు మంచి ఫలితాలనిస్తాయి. అపనిందలు, ఆరోపణలు అధికంగా ఎదుర్కోవాల్సి వస్తుంది. విమర్శలు ఎదుర్కొని విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. మీ విజయానికి కారకులైన వాళ్ళ పేర్లు రహస్యంగా ఉంచాల్సి వస్తుంది. మిమ్మలను పోటీలోనే లేకుండా చేసే ప్రయత్నాలు విజయవంత మవుతాయన్న మీ ప్రత్యర్ధి వర్గం ఆశలు అడియాశలు అవుతాయి. బైటగెలుస్తారు. స్వంతవాళ్ళలో ఆదరణ, గుర్తింపు తగ్గుతుంది. స్వజనుల నిరాదరణకు కారణాలు కనపించక ఆవేదనకు గురి అవుతారు.

పాస్‌పోర్ట్, వీసా, విదేశీ కరెన్సీ, సెల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువుల విషయంలో జాగ్రత్తలు అవసరం. నిర్లక్ష్యం, అజాగ్రత్త వల్ల చిక్కులపాలయ్యే అవకాశం ఉంది. స్థిరాస్థుల వృద్ధి, వాహనాల కొనుగోలు, గృహనిర్మాణం లేక కొనుగోలు వంటివి లాభిస్తాయి. మీ పేరు మీద స్థిరాస్థులు కొనడం కన్నా జీవిత భాగస్వామి లేక సంతానం పేరు మీదే రిజిస్ట్రేషన్ ఉండటం మంచిది. రీ పాకింగ్ బిజినెస్ బాగుంటుంది. స్థానికంగా ఆదరణకు నోచుకోని మీ ఆలోచనా విధానాలు దూర ప్రాంతాలలో మంచి ఆదరణకు నోచుకుంటాయి. కమీషన్లు తీసుకొని పనులు చేసే వాళ్ళవల్ల చికాకులు ఎదుర్కొన్నా గుర్తింపు లభిస్తుంది. వ్యక్తుల ప్రవర్తన నచ్చలేదని వ్యవహారాలను దూరంగా పెట్టకండి. ప్రస్తుతానికి సర్దుకుపోవడమే మంచిది. మిమ్మలను అధిక ధనవంతులుగా భావించడం డబ్బుకు నిలయమైన వ్యక్తిగా ఇతరులు అనుకోవడం మీ తప్పకాదు. వాస్తవాలు చెప్పినా నమ్మరు కనుక ఏమీ మాట్లాడకపోవడమే కొంతవరకు ప్రయోజనం. నకిలీ పత్రాల బెడ[illegible]

[illegible]

మంచి సలహాలు ఇచ్చి నష్టపోకుండా కాపాడిన మీరు ఓ అనామకుడి వల్ల మోసపోయే అవకాశం ఉంది. కనుక అప్రమత్తంగా ఉండండి. మీ సహజ సిద్ధమైన విధానాలలో మార్పు లేకపోతే మీకు ఇబ్బంది ఉండదు. కొత్త కొత్త పద్ధతులు అలవాట్లు, పరిచయాలు ఎంత మేరకు ప్రయోజనమో మీరే తెలివిగా యోచన చేసి నిర్ణయం చేయండి.

కుటుంబ, వ్యక్తిగత, విద్యా సంబంధిత విషయాల్లో ఇతరుల అధిక జోక్యం నివారించండి. మేలు జరుగుతుంది. చేయబోయే కార్యక్రమాలకు, చేస్తున్న పనులకు అనవసర ప్రచారం వద్దు - అన్నీ పూర్తయిన తర్వాతే వెల్లడించడం మంచిది. అడగని సలహాలు చెప్పి విరోధం అవుతారు. ఇది బంధువుల్లో కూడా చర్చనీయాంశమవుతుంది. వ్యక్తిగతంగా జాగ్రత్తలు వహిస్తే చాలు. గ్రహస్థితి బాగానే ఉంది. గ్రహణాల వల్ల ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్త వహించండి. గ్రహణాల వివరాలు ఇందులో ఇవ్వడం జరిగింది. నిత్య అష్టమూలికా తైలంతో దీపారాధన - నాగసింధూరం ధరించుట మంచిది. విద్యార్థినీ, విద్యార్థులకు సరస్వతీ తిలకం ధరించుట చెప్పదగిన సూచన. జ్ఞాన సరస్వతీ పూజ వలన మంచి ఫలితం కలుగుతుంది.

## స్త్రీలకు ప్రత్యేకం

మీకు అదృష్టం కలిసివచ్చి ధనానికి ఇబ్బంది పడరు. మీరు శక్తికి మించిన కార్యక్రమాలు కొన్ని నిర్వహించవలసి ఉంటుంది. ఋణాలకు సంబంధించిన విషయాలు పరిష్కరిస్తారు. బంధువుల వల్ల స్నేహితుల వల్ల కొన్ని సహాయ సహకారాలు లభిస్తాయి. సాంకేతిక విద్య రంగంలో, సాహిత్య రంగంలో రాణిస్తారు. క్రీడలలో అద్భుత ప్రతిభ కనబరచి పోటీలలో విజయం సాధిస్తారు. విద్య రంగంలో మీ అంచనాలు ఫలిస్తాయి. మీ కృషి, శ్రమ ఫలితాల రూపంలో కన్పిస్తుంది. ఆరోగ్యం విషయంలో నూతన వైద్య విధానాలు అనుసరిస్తారు. అవివాహితులకు వ్యక్తిగత ప్రతిభవల్ల వివాహ నిశ్చయం. కుటుంబ పరిస్థితి మెరుగుపడుతుంది. చేతనైనంత వరకు వివాదాలకు దూరంగా ఉండుట మంచిది. సంతానము లేనివారు, సంతాన క్షేమము కొరకు అరటి నార వత్తులతో దీపారాధన చేయండి. నిత్యం నాగసింధూరం ధరించడం వల్ల మేలు జరుగుతుంది. ప్రతి రాశివారు ఈ సంవత్సరం శక్తి కంకణం ధరించడం ఉత్తమము.

పవిత్రమైన అష్టమూలికా తైలము, నాగసింధూరము, సరస్వతీ తిలకం, అష్టమూలికా గుగ్గిలం, సిద్ధగంధము - స్వాతీ హెర్బల్స్ శ్రీశైలం వారు నా పర్యవేక్షణలో నా ఫార్ములాను అనుసరించి చేయుచున్నారు. వీటినే కొందరు రకరకాల పేర్లతో తయారు చేసి విక్రయించుచున్నారు. అట్టివాటికి నాకు సంబంధం లేదని. అది నేను సూచించినవి కావని తెలియచేస్తున్నాను. స్వాతీ హెర్బల్స్ - శ్రీశైలం లేబుల్‌ను పరిశీలించండి మీ సందేహాలకు స్వాతీ హెర్బల్స్ డిస్ట్రిబ్యూటర్‌ను సంప్రదించండి.
ఫోన్ : 040-24758435, సెల్ : 98492-38958
పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు, సిద్ధాంతి

# సింహరాశి ఫలితములు

| ఆదాయం-11 | వ్యయం-11 | గౌరవం-3 | అగౌరవం-6 |
|---|---|---|---|

మఘ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు, ఉత్తర 1వ పాదముల యందు పుట్టినవారు "మా, మీ, మూ, మే, మో, టా,టీ, టూ, టే" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు సింహరాశికి చెందినవారు.

## ఈ రాశిలో జన్మించినవారి సాధారణ లక్షణాలు-ఫలితాలు

ఈ రాశివారు క్రమశిక్షణకు, ఆరోగ్యానికి, టైమ్ పంక్చువాలిటీకి ఎక్కువగా ప్రాధాన్యతనిస్తారు. ఉన్నతస్థితి సాధించినా మరింత పురోగతి సాధించాలని సుఖం లేకుండా శ్రమజీవితాన్ని గడుపుతారు. వ్యక్తిగత ప్రతిష్టకు ప్రాధాన్యతనిస్తారు. కులగౌరవం, వంశగౌరవం పట్ల ఎక్కువ శ్రద్ధ కలిగి యుంటారు. ఇతర కుల, మత, వర్గాలను ద్వేషించే స్వభావం ఉండదు. ఆర్థిక విషయాల్లో గట్టి మనుషులుగా ప్రఖ్యాతి వహిస్తారు. చేసిన సహధర్మాలకు మంచి పనులకు పెద్దగా ప్రచారంరాదు. చాలా కఠినంగా వ్యవహరించే వ్యక్తులుగా పేరు వస్తుంది. సన్నిహిత వర్గం కూడా వారి అభిప్రాయాలను మార్చలేరు. కేవలం సూచనలు మాత్రమే చేయగలుగుతారు. వీరిది భయపెట్టే విధానమే కాని నోటి ముందు కూడు లాగే స్వభావం కాదు. మిత్రవర్గం సన్నిహిత, సేవకావర్గం ఏ పని అయినా కొంత ఆలస్యంగానయినా చేయించుకో గలుగుతారు. వీళ్లను భయపెట్టి లొంగ దీసుకునే యత్నాలు దాదాపుగా ఫలించవు. తాను నమ్మిన విషయాన్ని ఇతరులు నమ్మకపోయినా లెక్కచేయరు.

నూటికి తొంభై సార్లు వీరి అంచనా చాలా విషయాల్లో నిజం అవుతుంది. పదిశాతం వైఫల్యం చెప్పకోదగిన నష్టం కలిగిస్తుంది. బంధువుల వల్ల, సన్నిహిత రక్త సంబంధీకుల వల్ల, పర స్త్రీల వల్ల నష్టం జరుగుతుంది. వృత్తి ఉద్యోగుల పరంగా కొంతకాలం అజ్ఞాత వాసం, అల్లులను ఆశ్రయించుట తప్పకపోవచ్చు. వైద్య, సాంకేతిక వ్యాపార రంగాల్లో రాణిస్తారు. రాజకీయ రంగంలో ప్రారంభం నుండే అధిక స్థితి ఉంటుంది. ఉన్నత స్థానాలలో ఉండి సామాన్యులను దూరం చేసుకుంటారు. సామాన్య స్థితిలో ఉన్నప్పుడు ఉన్నత స్థానాలలోని వారికి దూరం అవుతారు. శిరోవేదన, పార్శ్వపు నొప్పి, కీళ్లనొప్పులు ఇబ్బంది కలిగిస్తాయి. సంస్థల స్థాపన, విస్తరణ ధ్యేయంగా కృషి చేస్తారు. లేక అనేక ఉద్యోగుల పట్ల, వారి వారి విధుల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉంటారు. ఇది నిత్య జీవితంలో ఉపయోగపడే అంశము. స్థాయి లేని వ్యక్తుల్ని మీకు పోటీగా నిలిపి వాళ్లను బలవంతులను చేసి మీకు పోటిగా నిలపాలనే యత్నాలు అత్యున్నత స్థానాలలోని వ్యక్తులు చేస్తారు. ఇందుకు మీ సొంత ధనం ప్రోత్సాహం కూడా తోడు అవుతుంది. కొనుగోలు చేసిన ఆస్తులు వివాదాస్పదం కావచ్చు. స్వజనులు బాధ్యతలు వదిలేసి వెళ్లిన తరుణంలో అన్నీ మీరొక్కరే అయి సరిదిద్దాల్సిన కాలం వస్తుంది. కఠినమైన కాలాన్ని అధిగమించిన తదుపరి స్వంతవాళ్లే సమస్య అవుతారు. తృప్తి లేని మనుషులు అధికంగా విసిగిస్తారు. రవి, కుజ, రాహు, గురు మహర్దశలు బాగా రాణిస్తాయి. శనిదశ కూడా మంచిగానే ఉంటుంది. స్నేహితులు చేసే సహాయ సహకారాలు జీవితంలో మరిచిపోలేనివిగా ఉంటాయి. వ్యతిరేక ధోరణిలో ఆలోచన చేయనంతకాలం మేలు గుర్తుంటుంది. మహోన్నతమైన ఆశయ సాధన ఉంటుంది. దానికి తగిన కృషి కూడా ఉంటుంది. విదేశీ వ్యవహారాలు లాభించడం జీవితంలో చెప్పకోదగిన అంశం. సిద్ధ గంధముతో శివార్చన, ఆంజనేయ స్వామి ఆరాధన వల్ల మరింత వృద్ధి సాధించ గలుగుతారు. మే నెల సాధారణంగా బాగుంటుంది. మీ ఉద్దేశ్యాలు మంచివే అయినా ఆచరణలో కొన్ని కష్టం అని గ్రహించండి. ప్రయోజనం లేని శ్రమకు దూరంగా ఉంటే జీవితంలో మరింత అభివృద్ధి సాధిస్తారు. సంతానం వల్ల మంచి ప్రఖ్యాతి వస్తుంది.

## 2004-2005 సంవత్సర ఫలితములు

ఈ రాశి వార్కి ఈ సంవత్సరం వ్యక్తిగత ప్రాధాన్యత పెరుగుతుంది. ముఖ్యమైన బాధ్యతలు, సమస్యలు సమర్ధవంతంగా పరిష్కరిస్తారు. ఆర్థికపరమైన, భూమి సంబంధమైన విషయాల్లో మధ్యవర్తిత్వం తప్పక పోవచ్చు. మీ అభీష్టానికి వ్యతిరేకంగా కొన్ని పనులు చేయవలసి వస్తుంది. ఇతరులకు సంబంధించిన కొన్ని డాక్యుమెంట్స్ మీరు భద్రత పరచవలసి ఉంటుంది. లాభించే అంశాలు కూడా వాటితోపాటే కలసివస్తాయి. నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించడానికి పాత సమస్యల్ని పరిష్కరించాల్సిన అనవసర శ్రమ మీపై పడుతుంది. వ్యాపారంలో లాభాలు పెరుగుతాయి. సామాజికంగా, సామూహికంగా జరిగే కొన్ని మార్పులు మీపై పరోక్ష ప్రభావాన్ని చూపిస్తాయి. ఇతరుల తప్పిదాలకు మీరు జవాబుదారీ కావాల్సి వస్తుంది. సమస్యల్ని పరిష్కరించడంలో నేర్పు కలిగి ఉంటారు. నూతన వ్యక్తుల సహాయ సహకారాలతో అనేక సమస్యల్ని అధిగమించి లాభాలు గడిస్తారు. కాంట్రాక్టులు లాభిస్తాయి శారీరక శ్రమ ఎక్కువగా ఉంటుంది. ప్రజా సంబంధాలు మెరుగుపడతాయి. కీర్తి ప్రతిష్ఠలు పెంచుకోడానికి కొన్ని త్యాగాలు చేస్తారు. మీడియా ప్రచార సాధనాల వల్ల ఇబ్బందులు రావచ్చు. మీ

ధైర్యము కొండంత అండ అని ఋజువవుతుంది. కోర్టు పరమైన చిక్కులు విడిపోతాయి. వ్యవహార జ్ఞానం లేని వాళ్ళతో ఇబ్బందులు వస్తాయి. మీ మాటలు, ప్రకటనలకు వక్ర భాష్యం చెప్పి అధికంగా లబ్ది పొందడానికి వైరివర్గం కుట్ర చేస్తుంది. మీపై అబద్ధాలు, ఆరోపణలు కొంతకాలం నడుస్తాయి. ఇవి చెప్పకోదగిన నష్టం చేయకముందే జాగ్రత్త పడతారు. మధ్యవర్తిత్వం లాభిస్తుంది. మిత్ర భేదం వల్ల ప్రయోజనం పొందుతారు. ఈ సంవత్సరం ఏర్పడే రెండు సూర్యగ్రహణాలు, రెండు చంద్రగ్రహణాలు కొంత ప్రతికూల ఫలితాలకు దారి తీయవచ్చు లేదా లాభానికి, యోగానికి అడ్డుకావచ్చు. గ్రహణశాంతి చేయించి అనుకూలత పొందండి. ఇతరులు నిర్ణయాలు ప్రకటించకముందే మీరే ఓ నిర్ణయానికి రండి మేలు జరుగుతుంది. సమాచార వ్యవస్థ ఎంత పటిష్టంగా ఉంటే మీరు అంత గొప్ప ఫలితాల్ని పొందుతారు. రహస్య సమాచారం ఇచ్చే వర్గం వల్ల భవిష్యత్ కార్యాచరణలో మేలు కలుగుతుంది. ఇతరులపై అతిగా ఆధారపడుతున్నారన్న భావన వాళ్ళకి రానీయవద్దు. ఉద్యోగ, విద్యా సంబంధమైన, విదేశీ సంబంధమైన అవకాశాలు జులై నుండి అనుకూలంగా ఉన్నాయి. ఈ లోపు కూడా బాగానే ఉంది ప్రతికూల ఫలితాలు లేవు. ఋణాలు వాయిదా వేయాల్సిన స్థితి తప్పకపోవచ్చు. స్త్రీలతో ఇబ్బందులు పరోక్షంగా సంభవించవచ్చు. శతృత్వం పెంచుకొనే విధంగా ప్రవర్తించవద్దు. మీ అవసరానికి అగ్ని పరీక్షలు ఎదురవుతాయి. ఓర్పు వహించి ప్రయోజనాలు కాపాడుకోండి. ఉన్నత కుటుంబంలోని వారంతా ఉన్నతంగానే ప్రవర్తించాలని భావించడం మీ తప్పకాదు. అలా జరగనప్పుడు సెంటిమెంట్‌గా బాధపడవద్దు. మంచివాళ్ళ కడుపున చెడ్డవాళ్ళు కూడా జన్మించవచ్చని సరిబుచ్చుకోండి. ప్రింటింగ్, స్వల్పకాలిక టెండర్లు, సబ్ లీజ్ వ్యవహారాలు, కొనుగోలు, అమ్మకం మొదలైనవి లాభదాయకంగా ఉంటాయి.


అగ్రిమెంట్స్ విషయంలో ఎక్కువ జాగ్రత్తలు అవసరం. కాకతాళీయంగా ముఖ్య విషయాలు మీ దృష్టికి వస్తాయి. ఆంతరంగిక వర్గాన్ని నమ్మరు. కొందరిని తప్పించవలసి వస్తుంది. వస్తు నాణ్యత విషయమై అధిక శ్రద్ధ వహిస్తారు. మేష స్థానంలో ఉన్న రాహువు వల్ల ఆకస్మిక నిర్ణయాలు లాభిస్తాయి. స్వంత వర్గంలోని బలహీన వ్యక్తులు మీతో పోటీపడతారు. మీ వర్గంలో శక్తికి మించినవి ఆశించే వాళ్ళ వలన ప్రత్యర్థులకు ప్రయోజనం జరుగవచ్చు. ఈ రకమైన ఇబ్బందుల్ని అధిగమించడానికి శక్తి కంకణం మెడలో ధరించండి. సంతాన పురోగతి బాగుంటుంది. కుటుంబ ప్రతిష్ఠను పెంచుతారు. వివిధ పోటీ పరీక్షల్లో విజయం సాధించి మీకు మానసిక ధైర్యాన్నిస్తారు. మీ పట్ల అనుకూల వైఖరి గలిగిన ఉన్నతాధికారుల వల్ల మేలు జరుగుతుంది. అందరినీ కాదని మీకు మేలు చేయరు. నష్టం జరక్కుండా చూస్తారు. ఇదే గొప్ప మేలుగా మీరు భావిస్తారు. మీ పరపతి కున్న ప్రచారం అధికం అవుతుంది. ఇది ఇబ్బంది కలగించినా కొంతమేర వైరివర్గాన్ని సందిగ్దంలో పడేస్తుంది. తొందరగా మీతో వైరం పెట్టుకోవడానికి జంకుతారు. సమాచార సాధనాల ఖర్చు విపరీతం అవుతుంది. ఈ సమయంలో కఠిన నిర్ణయాలు, విరోధాలు తప్పకపోవచ్చు. ఆర్థికంగా బలం కలిగి, ఇతరత్రా బలహీనతలున్న వ్యక్తుల్ని పోటీ రంగంలో ఎదుర్కోవలసి ఉంటుంది. ఈ పోరాటం ప్రారంభంలో తడబడినా అంతిమ విజయం మీదే అవుతుంది. వాహనాలు తాత్కాలికంగా ఇతరులకు ఇవ్వడం వల్ల సాంకేతిక పరమైన చిక్కులు రావచ్చు. ఏ కార్య స్థానంలో నున్నా శనిగ్రహం అనుకూలత వల్ల శాశ్వత ప్రయోజనాలు సాధించే ముఖ్య విషయాలు

విజయవంతం అవుతాయి. ప్రజాకర్షణ ఏర్పడుతుంది. వ్యాపారంలో, వృత్తిలో నూతన ప్రయోగాలు సఫలీకృతం అవుతాయి. అందరి దృష్టి మీ మీదనే ఉందని గ్రహించండి. జాగ్రత్తగా నిర్ణయాలు చేయడం వల్ల మంచి జరుగుతుంది. విమర్శలకు అతిగా ప్రతిస్పందించవద్దు. సమస్యలనుంచి దృష్టి మరల్చే చర్యలు మీకు లాభిస్తాయి. విదేశాలలో, దూర ప్రాంతాలలోనున్న స్నేహవర్గం, బంధువర్గం వల్ల మేలు జరుగుతుంది. సేవకా జనాన్ని నియమించుకోవడం, వ్యక్తుల స్థాయిని బట్టి పనులు అప్పగించడం వంటి విషయాల్లో ప్రత్యేక జాగ్రత్తలు అవసరము. అన్ని బంధాలకు అతీతంగా నిర్ణయాలు చేయండి. ఒత్తిడులకు, మమకారాలకు తల ఒగ్గితే నష్టపోయే అవకాశం ఉంది. మీరు హక్కు వదులుకున్న లేక అమ్మివేసిన ఆస్థులకు సంబంధించి తిరిగి మీకు హక్కులు, అధికారాలు వచ్చే విధంగా పరిస్థితులు మారవచ్చు. వ్యాపారంలో రొటేషన్ కొరకు కొన్ని మార్పులు అనివార్యమవుతాయి. వృత్తిపరంగా నిర్వహించిన పనులు వివాదాస్పదం అయ్యే అవకాశం ఉంది. కొన్ని ధృవీకరణ పత్రాలు సమర్పించిన తదుపరి గాని అనుకున్న ధనం చేతికి రాదు. రొటేషన్ ప్రొసీజర్ కన్నా ఇది భిన్నమైనది. పన్నులు వసూలు చేయు అధికారులు, నిఘా విభాగానికి చెందిన అధికారుల వల్ల అనవసరమైన ఇబ్బందులు రావచ్చు. చాలా జాగ్రత్త వహించండి. ఇతరులు ఉద్దేశ్య పూర్వకంగా ఓ నిర్ణయానికి వచ్చి వాళ్ళ అపోహలను మీ మీద వేసే ప్రయత్నాలు జరుగుతాయి. విజయవంతంగా తిప్పికొట్టండి. ఇందుకు అవసరమైన గ్రహబలం అనుకూలంగా ఉంది. యూనియన్, క్లబ్బులు, సేవాసంఘాలు మొదలైన వాటిల్లో మీ ప్రాధాన్యం మీకుండి తీరుతుంది. మంచి ఫలితాలు అస్పష్టంగా ఉన్నా మీ ప్రగతి మాత్రం స్పష్టంగానే ఉంటుంది. మీ పరపతితో ప్రజా సంబంధాలను మీవైపు మళ్ళించడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇది అవసరం కూడ. మీరు నకిలీ వస్తువులు కొని మోసపోతారు. భిన్న విషయాలలో ఇది తప్పకపోవచ్చు. పెద్దస్థాయి కొనుగోళ్ళ విషయంలో న్యాయనిపుణులను సంప్రదించండి. మధ్యవర్తిత్వం కొరకై అనుమానం రాని వ్యక్తుల ద్వారా మీపై వత్తిడి వస్తుంది. వాటిని తిరస్కరించి క్షేమంగా ఉండండి.

విదేశాలలో నున్న ఆత్మీయ వర్గం తిరుగు ప్రయాణం సంభవం (ఆగష్టు తదుపరి) రాజకీయ వ్యవహారాలు ప్రత్యక్షంగా లేక పరోక్షంగా లాభిస్తాయి. చాలా విషయాల్లో మూడొంతులకు పైగా అనుకూల ఫలితాలు సాధిస్తారు. దేశ కాలమాన పరిస్థితులను పరిశీలిస్తే భగవంతుడు దయ చూపించినట్లుగనే స్పష్టమవుతుంది. నిత్యం నాగసింధూరం ధరించండి. విద్యార్థినీ, విద్యార్థులు సరస్వతీ తిలకం ధరించుట మంచిది. తెల్ల జిల్లేడు వత్తులు, లక్ష్మీ తామర వత్తులతో దీపారాధన చేయండి. అష్టమూలికా తైలంతో దీపారాధన మంచిది.

## స్త్రీలకు ప్రత్యేకం

ఈ రాశివారు ఆర్థికంగా కొంత సాహసవంతమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. విదేశాలకు సంబంధించిన విషయాలు మీకు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగులకు, ప్రమోషన్లు, బదిలీలు సంభవిస్తాయి. నిరుద్యోగులు ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యారంగములో రాణింపుకు మీకు ఎటువంటి ఇబ్బంది కలగదు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. కళారంగం లోనూ, క్రీడారంగంలో అభివృద్ధి సాధిస్తారు.జులై తదుపరి మానసిక స్థితి, ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడు తుంది. కుటుంబ పరిస్థితులలో ఆకస్మికంగా మార్పులు ఏర్పడి మీకు అనుకూలంగా వుంటాయి. అవివాహితులకు వివాహ నిశ్చయం అవుతుంది. సంతానం లేని వారికి పుత్ర సంతాన ప్రాప్తి. వాహనాలు, కొన్ని విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సూర్య, చంద్ర గ్రహణాల ప్రభావం ఉంటుంది. గ్రహణాలకు శాంతి జరిపించండి. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ఇంట్లో ధూపం వేయడం చాలా మంచిది. విద్యార్థినీ, విద్యార్థులు సరస్వతీ తిలకం ధరించడం మంచిది. ప్రతి రాశివారు శక్తికంకణం ధరించడం ఉత్తమం!



# కన్యరాశి ఫలితములు

| ఆదాయం-14 | వ్యయం-2 | గౌరవం-6 | అగౌరవం-6 |
|---|---|---|---|

ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు, చిత్త 1,2 పాదముల యందు పుట్టినవారు "టో, పా, పి, పూ, షం, ణా, ఠా, పే, పో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కన్యరాశికి చెందినవారు.

## ఈ రాశిలో జన్మించినవారి సాధారణ లక్షణాలు -ఫలితాలు

ఈ రాశిలో జన్మించిన వారు స్వయం ప్రతిభ కలిగి ఉంటారు. ఇతరుల ప్రతిభా సామర్థ్యాలను చక్కగా గుర్తించగలరు. ఏ పనికి ఎవరు సరియైన వారో తెలివిగా నిర్ణయం చేయగలరు. గణితంలో మంచి పరిజ్ఞానం, జ్ఞాపకశక్తి, బంధు ప్రీతి అధికంగా ఉంటాయి. సమస్యలు సృష్టించి పరిష్కరించినట్లుగా నటించే స్నేహిత వర్గం వీరికి ఉంటుంది. ఇతరుల నేర ప్రవృత్తిని గుర్తించగలరు. కాని ఋజువు చేయలేరు. పత్రికా రంగంలో రాణిస్తారు. రైటింగ్ వర్క్‌లో నేర్పరులు, ప్రభుత్వ, ప్రయివేటు రంగాలకు సంబంధించిన స్కీములను సద్వినియోగం చేసుకోగల నేర్పు ఉంటుంది. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉన్న లోపాలు ఇబ్బంది కలిగిస్తాయి. మనీ రొటేషన్ చేయడంలో మంచి నేర్పరితనం ఉంటుంది. త్వరితగతిన ఇతరులపై నమ్మకం ఏర్పరుచుకోరు. అయినా నమ్మి మోసపోతారు. మధ్యవర్తిత్వ సంతకాలు, ఇతరుల విషయంలో హామీ ఉండుట మొదలైనవి కలిసిరావు. వీలునామాలు లిటిగేషన్ వ్యవహారాలు లాభిస్తాయి. మేధావులతో, ఆధ్యాత్మిక గురువులతో సన్నిహిత సంబంధాలు లాభిస్తాయి. అంతర్గత రాజకీయాలు ప్రతి చోటా ఇబ్బంది కలుగచేస్తాయి. కొంత పురోగతి సాధించిన తరువాత మిమ్ములను బైటకు పంపే ప్రయత్నాలు జరుగుతాయి. వివాహ జీవితంలో చెప్పకోదగిన ఒడిదుడుకులు ఉండవు. స్వయంకృతాపరాధాలు ఉంటాయి. శుక్ర దశ యోగ వంతమైనది. మధ్యస్త జీవితం నుండి విలాస వంతమైన జీవితం గడుపుతారు. ఇబ్బందుల్లో ఉన్న స్త్రీలను ఆదుకొని కష్టాలు కొని తెచ్చుకుంటారు. సంతాన పురోగతి ప్రారంభంలో ఇబ్బందులకు గురి చేస్తుంది. ప్రింటింగ్, టెండర్లు, కాంట్రాక్టులు, న్యాయ సంబంధమైన వృత్తి వ్యాపకాలు రాణింపులో ఉంటాయి. బుధ గ్రహం అనుకూలత వల్ల అధికార ప్రాప్తి, ప్రజల్లో మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. అదే విధంగా సినీ, టీవి, కళారంగాల్లో కూడా అద్భుతంగా రాణిస్తారు. చెస్, క్రికెట్ మొదలైన క్రీడా రంగాల్లో కూడా మంచిగా రాణిస్తారు. బలమైన వర్గాన్ని ఏర్పరుచుకుంటారు. మీరు అనుకున్న కార్యక్రమాలకు, ఆశయాలకు లోబడి పని చేసే అభిమాన వర్గం ఉంటుంది. హాస్య సంబంధమైన, అంచనాలకు సంబంధించిన రచనలు వెలుగులోకి వస్తాయి. వ్యాపార దక్షత కలిగి ఉంటారు. వ్యాపార విస్తరణ సంతృప్తికరంగా ఉంటుంది. బాగాలేని సంస్థ రూపు రేఖల్ని మార్చి మంచి దారిలో పెట్టగలరు. ప్రతి విషయంలోనూ చివరి వరకూ అధికంగా కొనసాగేలా చూసుకోండి. కొద్దిపాటి నిర్లక్ష్యం కూడా పనికిరాదు. భూములు, పెద్దలిచ్చిన ఆస్తుల వంటివి అన్యాక్రాంతం అయ్యే అవకాశం ఉంది. కొన్ని వివాదాలు స్థిరాస్థుల పరంగా తప్పకపోవచ్చు. మీ మనసుకు నచ్చిన విధంగా గృహం ఏర్పరుచుకుంటారు. ప్రయివేటు వ్యక్తులు నడిపే చిట్‌ఫండ్స్ వ్యవహారాల పట్ల జాగ్రత్త వహించాలి. రవాణా వ్యాపారం కుజ దశలో యోగిస్తుంది. అందులో సంపాదించింది చాలా మందికి చేతికి రాదు. విష్ణు సహస్రనామ పారాయణ, సుదర్శన కవచ పారాయణ వల్ల మేలు కలుగుతుంది. గణపతి దేవుని అర్చన విశేష రక్షణ కవచం. ఉత్తరం, దక్షిణం రెండు దిక్కులూ లాభిస్తాయి. వంశోత్తరి దశలననుసరించి నిర్ణయాలు తీసుకుంటే చాలా మేలు కలుగుతుంది. వ్యక్తిగత జాతకం ప్రకారం నిర్ణయాలు చేయటం మంచిది.

2004-2005 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి ఈ సంవత్సరం ఖర్చులు అధికంగా ఉంటాయి. చాలా విషయాల్లో వ్యవహారాల్లో పెట్టుబడి ఎక్కువగా మదుపు చేయాల్సి వస్తుంది. పెట్టుబడి మదుపు చేసిన విషయాల్లో వ్యాపారాల్లో తక్షణం లాభాలు వచ్చే అవకాశం లేదు. లాభాలు వివిధ రూపాల్లోను, పెట్టుబడి రూపంలోను ఉంటాయి. ఉద్యోగంలో ప్రాధాన్యత పెరుగుతుంది. శ్రమ అధికమవుతుంది. అధిక స్థాయిలో సౌకర్యాలు మాత్రం ఏర్పడకపోవచ్చు. వృత్తి ఉద్యోగాల్లో తీవ్రమైన పోటీ చికాకు కలిగిస్తుంది. ప్రతిభా సామర్థ్యాలను గుర్తించిన అధికారుల వల్ల చికాకులు ఏర్పడతాయి. అవినీతిపరులు చేసే కార్యక్రమాల ప్రభావం పరోక్షంగా మీపై ఉండే అవకాశం ఉంది. మీరు జాగ్రత్త వహించండి. కోర్టు వ్యవహారాలు, వివాదాస్పద అంశాలు మీకు అనుకూలంగా వస్తాయి. తీర్పులు అమలు జరగడంలో జాప్యం జరగవచ్చు. గృహ నిర్మాణాల విషయాలు అనుకూలిస్తాయి. సంతాన పురోగతి విద్యాపరంగా బాగుంటుంది. ఆరోగ్యపరమైన విషయాల్లో శ్రద్ధ వహించండి. సంతానం క్రమశిక్షణ విషయంలో ఎవ్వరి మాటలతో మీరు రాజీపడకండి. ఫలితాలు మంచిగా ఉండాలంటే మీరు అనుకున్న విధానాలే అమలు జరగాలి. శుభకార్యాల విషయంలో చర్చలకన్నా పరిశోధన ముఖ్యం, స్వయంగా మీరే విషయాలన్నీ నిర్ధారించుకున్నాక చర్చలు ఉత్తమం. వ్యవహారాల్లో లిఖితపూర్వక అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యం. అంతకన్నా మీకు చూపించబడిన పత్రాలు సరైనవా కావా! అని పరిశీలించుకోవడం మరింత ముఖ్యం. ఆత్మవిశ్వాసంతో ఉండడం మంచిదే. అతి నమ్మకం పనికిరాదు. విశేషించి ఈ సంవత్సరం జాగ్రత్తలు అవసరం గనుక ప్రత్యేకంగా సూచించడమైనది. సరియైన సమయంలో మీకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు, సర్టిఫికెట్స్, బయోడేటా మొదలైనవి అందజేయడంలో ఆలస్యం జరుగవచ్చు. ఇందువల్ల ముఖ్యమైన అవకాశాలు తప్పిపోయే ప్రమాదం ఉంది, జాగ్రత్త వహించండి. మీరు శ్రమించి పెద్దగా ఆశపెట్టుకొన్నటువంటి అధికార పదవికి ఎంపిక అవుతారు. పత్రికా రంగంలోని వార్కి కత్తిమీద సాము వంటి సంఘటనలు ఎదురవుతాయి. వృత్తి పరంగా ఇలాంటివి సహజమని కొట్టివేయడానికి వీల్లేని విధంగా కొన్ని సమస్యలు ఎదురవుతాయి. సమర్థవంతంగా ఎదుర్కొని మంచి స్థానం-ఫలితం సాధిస్తారు. వ్యక్తిగతమైన పనులకు ఇవ్వాల్సిన ప్రాధాన్యం మరుగునపడుతుంది. అందరితోపాటు ఉద్యోగపరంగా, వృత్తిపరంగా అన్యాయం జరిగితే దానికి మీరు వేదనకు గురి అవుతారు. అలా అన్యాయం జరగడమే మీ పాలిట వరంగా మారుతుంది. ఇబ్బందికరమైన బహుమతుల పంపకం మాత్రం తప్పదు. ఈ సంవత్సరం నాలుగు గ్రహణాలున్నాయి. రెండు చంద్ర గ్రహణాలు, రెండు సూర్య గ్రహణాలు వాటిపరంగా జాగ్రత్తలు అవసరం. గతంలో విభేదించిన విషయాలను ఇప్పడు మీరు సమర్థించాల్సి రావడం కష్టతరంగా, ఇబ్బందికరంగా మారుతుంది. ఈ సంవత్సరం అధిగమిం చాల్సిన ప్రధాన విషయాలలో ఇది కూడా ఒకటి. వైరివర్గంలోని వాళ్లను తక్కువగా అంచనా వేయద్దు. స్వంతవాళ్ళు గదా అని పూర్తిగా నమ్మి ఆధారపడవద్దు. వ్యక్తిగత పరిశీలన అవసరం. అన్ని విషయాలపై స్పష్టమైన అవగాహన ఉంటేనే నమ్మి చర్యలు తీసుకోండి. స్థానిక రాజకీయాలు నష్టం కలిగిస్తాయి. ఏదో ఒక వర్గంగా ముద్రపడడం వల్ల కొన్ని నష్టాలు ఎదురుకావచ్చు. ఉన్నతస్థాయి రాజకీయాలు లాభిస్తాయి. ఇతర భాషల ప్రచురణ, ప్రయోజనం మొదలైనవి నామమాత్రంగా ఉంటాయి. స్త్రీల సహకారం, కుటుంబంలో అన్యోన్యత కొంతకాలం లోపించవచ్చు. ఇది తాత్కాలిక పరిణామమే. బహుమతులు, ఆస్థి సంబంధమైన విషయాల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించలేదని ఆత్మీయ వర్గంలో అసంతృప్తి వచ్చే అవకాశం ఉంది. అపార్థాలకు తావు లేకుండా ముందుగా చెప్పి అందరినీ సమన్వయపరచి నిర్ణయాలు ప్రకటించండి. సమాలోచనా విధానంతో రూపొందుకున్న ఓ ప్రణాళిక విశేష జనాదరణకు, అవార్డులకు నోచుకుంటుంది. ఆడిటింగ్స్ టాక్స్ చెల్లింపులు, వీసా, రెన్యువల్స్ మీకు లాభిస్తాయి ఇతరులకు స్వేచ్ఛనిచ్చి, నిర్ణయాధికారం కూడా ఇస్తారు.

విషయాలు నియంత్రించే సంపూర్ణ అధికారం వదులుకోరు, ఇది మేలు చేసే అంశము. వివాహాది శుభకార్య విషయాలు ఓ దారికి తెచ్చే ప్రయత్నాలు సంవత్సర ప్రథమార్థంలో (6 నెలలలోపు) ఫలిస్తాయి. సంపూర్ణ ఆచరణ కొరకు కొంత సమయం వేచి ఉండవలసి రావచ్చును. ప్రతి పనిలో మీ తప్ప లేకుండా జాగ్రత్త వహిస్తారు. గతంలో నిర్వహించిన కార్యక్రమాలు వాటి విభేదాలు చర్చనీయాంశ మవుతాయి. మీ పాత్ర కాకతాళీయం అని ఋజువు కావడంతో నిందల బారినపడకుండా క్షేమంగా ఉంటారు. బాధ్యతలు నెరవేర్చడం, కృషి, ధనంతోపాటు అదృష్టం, దైవానుగ్రహం ఉండాలన్న సంగతి స్పష్టంగా ఋజువవుతుంది. అతి జోక్యం లేకపోవడం మేలయిందని చాలా సందర్భాలలో గ్రహిస్తారు. విద్యా సంబంధమైన విషయాల్లో మీ వాళ్లను విజయులుగా చూస్తారు. పంతం నెగ్గించుకొని ప్రతిష్ఠ నిలబెట్టుకుంటారు. జీవిత భాగస్వామి లేక మంచి కుటుంబ మిత్రునికి ఈ విషయంలో ప్రఖ్యాతి వస్తుంది. ఏమైనా సొంత వాళ్ళు కష్టానికి తగిన ఫలితం పొందడం ఉత్సాహం కలిగిస్తుంది. మీరు ఆశించిన ధనం చేతికి వస్తుంది. మిత్రులు రాజకీయంగా ఉన్నత స్థానాలను అలంకరిస్తారు.

కొన్ని పనులకు ఎంత దూరంగా ఉండాలని భావించినా ఆచరణలో అది కుదరదు. మనస్సాక్షికి వ్యతిరేకంగా కొన్ని కార్యక్రమాలు చేయాల్సి రావచ్చు. స్వజనులతో కలినంగా పోరాడవలసి రావడం మనస్సుకి బాధ కలిగిస్తుంది. జీవితాశయానికి సంబంధించి ముఖ్యమైన ఓ పని నెరవేరుతుంది. నాగసింధూరం ధరించండి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. శుభప్రదం విద్యార్థినీ విద్యార్థులకు సరస్వతీ తిలకం ధరించుట చెప్పదగిన సూచన.

## స్త్రీలకు ప్రత్యేకం

ఈ రాశివారి పేరున పెట్టబడే వ్యాపార సంస్థలు జూన్ నుండి పుంజుకుంటాయి. ఆర్థిక పరిస్థితి కూడా మీకు అనుకూలంగా వుంటుంది. మీకు తెలియకుండా మొదటి సారిగా శత్రువర్గం ఏర్పడుతుంది. బంధువర్గాలతో కొన్ని విభేదాలు ఏర్పడుతాయి. మీ ధనం ఆశించిన వాళ్ళు మీ వాళ్ళ నుండి దూరం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. మీది ధర్మానికి, న్యాయానికి కట్టుబడే మనస్తత్వం విద్యారంగంలో మీకు మంచి పేరుకు, రాణింపుకు ఎటువంటి ఇబ్బంది వుండదు. మీ కృషి, శ్రమవల్ల కుటుంబ ప్రతిష్ఠ పెరుగుతాయి. వాహనాల కొనుగోలు విదేశీ వ్యవహారాలు కొంత ఉపయోగ కరంగా వుండి మీకు సంతృప్తిని ఇస్తాయి. కొన్ని సంబంధాలు తిరస్కరించి వ్యక్తిగత ప్రతిభవల్ల ఆకస్మికంగా వివాహం నిశ్చయమవ్వడం జరుగుతుంది. కాలభైరవ తంత్రం పాటించుట మంచిది. గురు శుక్ర మౌఢ్యముల సమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకో వడం మంచిది. నిత్యం నాగసింధూరం ధరించడం మంచిది. పసుపు-ఎరుపు వత్తులతో దీపారాధన చేయండి. ప్రతి రాశివారు శక్తికంకణం ధరించడం మంచిది.

**పవిత్రమైన అష్టమూలికా తైలము, నాగసింధూరము, సరస్వతీ తిలకం, అష్టమూలికా గుగ్గిలం, సిద్ధగంధము - స్వాతీ హెర్బల్స్ శ్రీశైలం వారు నా పర్యవేక్షణలో నా ఫార్ములాను అనుసరించి చేయుచున్నారు. వీటినే కొందరు రకరకాల పేర్లతో తయారు చేసి విక్రయించుచున్నారు. అట్టివాటికి నాకు సంబంధం లేదని. అది నేను సూచించినవి కావని తెలియచేస్తున్నాను. స్వాతీ హెర్బల్స్ - శ్రీశైలం లేబుల్‌ను పరిశీలించండి మీ సందేహాలకు స్వాతీ హెర్బల్స్ డిస్ట్రిబ్యూటర్‌ను సంప్రదించండి.**
**ఫోన్ : 040-24758435, సెల్ : 98492-38958**
**పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు, సిద్ధాంతి**

# తులారాశి ఫలితములు

| ఆదాయం-11 | వ్యయం-5 | గౌరవం-2 | అగౌరవం-2 |
|---|---|---|---|

చిత్త 3,4 పాదములు, స్వాతి 1,2,3,4 పాదములు, విశాఖ 1,2,3 పాదముల యందు పుట్టినవారు “రా, రి, రూ, రే, రో, త, తీ, తూ, తే” అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు తులారాశికి చెందినవారు.

## ఈ రాశిలో జన్మించినవారి సాధారణ లక్షణాలు -ఫలితాలు

ఈ రాశివారు జీవితాన్ని పోటీగా తీసుకుంటారు. జీవిత ప్రారంభంలో ఎదురయిన ఘట్టాలకు కుంగిపోకుండా ఉపాయంతో మంచి లక్ష్యాలను సాధించాలన్న పట్టుదలతో ముందుకు సాగుతారు. తమ ఆలోచనా విధానాన్ని చెప్పరు. ఇతరుల కుయుక్తులు వీరిపై ప్రభావం చూపవు. ఎత్తులకు పై ఎత్తులు వేయడంలో అందెవేసిన చేయి, మేధావులుగా గుర్తింపు పొందుతారు. అత్యున్నత స్థానాలను అధిరోహిస్తారు. ప్రజాకర్షణ ఎక్కువగా ఉంటుంది. ప్రజల అభిమానంతో ముడిపడిన వృత్తి ఉద్యోగ వ్యాపార, వ్యాపకాల్లో బాగా రాణిస్తారు. ఆర్థిక క్రమశిక్షణ బాగా పాటిస్తారు. స్థిరాస్తుల వృద్ధి జరుగుతుంది. అనువంశికంగా వచ్చిన వ్యాపారాలను మార్పుచేసి అభివృద్ధి చేస్తారు. అలంకార ప్రియులు, ఎక్కువ మంది అభిరుచి ఎలా ఉంటుందో తెలిగ్గా తెలుసుకోగలరు. కళా సాహిత్య, రాజకీయ రంగాల్లో రాణిస్తారు. యౌవ్వన ప్రాయంలో అదృష్టం కలిసి వస్తుంది. జీవితంలో అనేక సుఖాలు అనుభవిస్తారు. తర తరాలకు ఆదర్శంగా నిలుస్తారు. బంధువర్గంతో విభేదాలు ఉంటాయి. ఈ విభేదాలు దీర్ఘకాలం కొనసాగుతాయి. ఏ విషయంలోనూ రాజీ లేకుండా శ్రమించే మనస్తత్వం ఉంటుంది. అన్ని విషయాల్లో కూతురికి మాత్రం మినహాయింపు ఉంటుంది.

వ్యక్తిగత సామర్థ్యాన్ని ఎప్పటికప్పడు అభివృద్ధి చేసుకునే ప్రయత్నాలు చేస్తారు. ఓ స్థాయికి వచ్చినా పాత అలవాట్లు, క్రమశిక్షణ పోవు. ఆత్మీయులతో విభేదాలు వస్తాయి. గతం మరచిపోయి ప్రవర్తిస్తున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటారు. డిశంబరు మాసంలో నిర్ణయాలు కాస్త జాగ్రత్తగా చేయాల్సి ఉంటుంది. విదేశీయాన ప్రయత్నాలు లాభిస్తాయి. సాంకేతిక విద్యా రంగంలో రాణిస్తారు. మంచి మార్గదర్శక, దర్శకత్వ ప్రతిభ కలిగి ఉంటారు. నూనె, అపరాలు, విత్తనాలు, యంత్ర, వాహన సంబంధమైన వ్యాపారాల్లో రాణిస్తారు. ముఖ్యంగా శని మహర్దశ రాజయోగాన్నిస్తుంది. ఈ రాజయగం వాళ్లకే పరిమితం కాదు ఆ దశలో కలిగిన సంతానానికి కూడా వర్తిస్తుంది. జీవితంలో ప్రధానంగా నిందారోపణలు బాధకలిగిస్తాయి. వైరివర్గం సిద్ధాంతాలను, భేదాభిప్రాయాలను పక్కనుంచి వీరి విషయం వచ్చేటప్పటికి ఏకం అవుతారు. వైరివర్గంలో ఐకమత్యత లేనంత కాలం ఇబ్బంది లేదు. స్వంత వర్గం బెదిరిపోకుండా జాగ్రత్త వహిస్తారు. అంతర్యాన్ని గ్రహించే ప్రయత్నాలు చేయరు. స్వజనుల అసమ్మతికి తగిన కారణం కనుగొనడంలో విఫలం చెందుతారు. ఉన్నత స్థానంలోని వారివల్ల అన్యాయపు తీర్పులు అమలులోకి వస్తాయి. ముఖ్యంగా బాల్యంలో ఉన్నత స్థానాలలోని వారి వల్ల కుటుంబానికి అపకారం జరుగుతుంది. న్యాయపరమైన అంశాలు జీవితంలో ప్రాధాన్యత సంతరించుకోకుండా జాగ్రత్త వహించాలి. సాహసోపేతమైన నిర్ణయాలు కలిసివస్తాయి. ఆత్మీయ వర్గంతో సన్నిహిత వర్గంతో విభేదాలు ఇబ్బంది కలిగిస్తాయి. విలాసవంతమైన జీవితానికి లేక వస్తు సామాగ్రికి ఎక్కువగా ఖర్చు చేసే మనస్తత్వం కలిగి ఉంటారు. పడమటి, దక్షిణ దిక్కులు లాభిస్తాయి. శుక్ర మౌఢ్యమి కాలం జాగ్రత్త వహించాలి. దీపావళి అమావాస్య నాడు లక్ష్మీదేవి పూజ కలిసి వస్తుంది. ప్రజాబలం, సంఘంలో మంచిపేరు, సన్నిహిత సహచర వర్గం అండదండలు అనుసరించి నడిచే వర్గము ఉంటారు. అత్యున్నత స్థానంలోని వారితో పోరాటం చాలా సందర్భాలలో తప్పకపోవచ్చు. మేధస్సు, స్వీయవిద్య, సాంకేతిక పరిజ్ఞానం, అక్కరకు వస్తాయి. బాల్యంలో మిశ్రమ ఫలితాలు ఉన్నా స్వయం శక్తితో మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థానం చేరుకుంటారు. శని, శుక్ర గురు గ్రహముల సంచారాన్ని అనుకరించి

నిర్ణయాలు తీసుకుంటే మేలు జరుగుతుంది.

### 2004-2005 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి గురు, శని గ్రహముల అనుకూల ఫలితాలు ఈ సంవత్సరం అధికంగా ఉన్నాయి. ఆర్థిక స్థితి మెరుగు పడుతుంది. వివాదాస్పద అంశాలు అనుకూలంగా మలుపు తిరుగుతాయి. వివాహాది, శుభకార్యాల విషయంలో మీ మాట నెగ్గుతుంది. స్వజనులలో ఐకమత్యత లోపించడం ఇబ్బందులకు దారి తీస్తుంది. వృత్తి, ఉద్యోగాల్లో ప్రత్యర్థుల కుతంత్రాలు ఫలించవు. ఇబ్బందులు పరిష్కారం అయ్యే దిశగా అనుకూల గ్రహస్థితి సూచిస్తుంది. కారణాలు ఏమైనా ఆత్మీయ వర్గం, బంధువర్గం దూరం కావచ్చు. స్థిరాస్థులకు సంబంధించిన వివాదాల పరిష్కారం కొరకు కొంత తిరిగి శ్రమించవలసి వస్తుంది. మీ పరోక్షంలో నిర్ణయాలు చేసే అధికారం తాత్కాలికంగా ఇతరులకు బదలాయిస్తారు. న్యాయపరమైన, ప్రజా సంబంధమైన వ్యవహారాల్లో, విషయాల్లో విమర్శలు, ఇబ్బందులు ఎదురుకాకుండా అధిక జాగ్రత్త వహిస్తారు. క్రమశిక్షణ లోపించిన సిబ్బందివల్ల నష్టం కలుగవచ్చు. ఇతరుల మీద ద్వేషం, మీ మీద అభిమానంగా మారి కొందరు మీ దరి చేరుతారు. ఇది మీకు లాభించే అంశము. ప్రత్యర్థి వర్గాన్ని ఒక్కొక్క కారణం చూపి ఇబ్బందులు పాలుచేస్తారు. మీరు అనుకున్న గమ్యాన్ని చేరుకుంటారు. వ్యక్తిగత ఆరోపణలపై వివరణ ఇవ్వకుండా దృష్టి మరల్చే ప్రయత్నాలను చేసి విజయం సాధిస్తారు. మీ బంధు వర్గాన్ని కాక అంతకంటే సన్నిహితులైన వారిని అడ్డం పెట్టి మిమ్ములను అపఖ్యాతి పాలుచేయడానికి నిందారోపణలు చేస్తారు మీ వైరివర్గం. ఇవి ప్రచారంలో చూపించిన ప్రభావం వాస్తవ విషయాలపై ఉండదు. టీ కప్పులో తుఫాను వంటి సంఘటనలు సర్వ సాధారణ మవుతాయి. విద్యారంగంలో అభివృద్ధి, అనుకూల ఫలితాలు ప్రోత్సాహానిస్తాయి. భాగస్వాముల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం లేకుండా విషయాలు స్పష్టంగానే తెలుస్తాయి. అన్నింటికి తెగదెంపులు పరిష్కారం కాదు. వైరి వ్యాపారస్థుల వల్ల నష్టం సంభవించవచ్చు. న్యాయపరమైన జాగ్రత్తల వల్ల నామమాత్రపు ప్రయోజనాలు దక్కవచ్చు. సంతాన పురోగతి సంతృప్తి కలిగిస్తుంది. ఆధ్యాత్మిక విషయాల్లో వ్యాపార ధోరణులు ఆందోళన కలిగిస్తాయి. మీరు ఇష్టపడ్డా, లేకపోయినా ఏదో వర్గానికి అనుకూలంగా వ్యవహరించాల్సి వస్తుంది. ఇలాంటి నిర్ణయం తీసుకోక తటస్థంగా ఉన్నప్పటికీ ప్రయోజనం కలుగదు గనుక ఏదో వర్గాన్ని బలపరుస్తారు. ఇది బహిరంగంగా ఉంటుందని భావించనక్కరలేదు. అంతర్గతంగా, కాని అంతర్లీనంగానయినా ఈ స్థితి ఏర్పడవచ్చు. అన్యాయం జరిగిందని దుర్మార్గుల దగ్గర చెప్పకోవలసిన స్థితి ఇబ్బందికరంగా మారుతుంది. భేదించలేదని భావించిన దుర్భేద్యమైన కోటను ఛేదింపగలుగుతారు. జీవితంలో ఓ సువర్ణాధ్యాయానికి తిరిగి శ్రీకారం చుడతారు. మీరు విజయం సాధించిన తదుపరి అందరూ మిత్రులే చూద్దామంటే శత్రువర్గం కనిపించదు. జనుల నైజం మరోసారి ఆశ్చర్యపరుస్తుంది. జీవితంలో కొన్ని ముఖ్య నిర్ణయాలకు ఈ అనుభవాలు ఉపయోగపడతాయి. దూర ప్రాంత, విదేశీ వ్యవహారాలు నిదానంగా లాభిస్తాయి. సాంకేతిక పరమైన చిక్కులకు అధికంగా అవకాశం ఉంది. రాహు గ్రహశాంతి చేయుట వల్ల ఈ అవరోధాల్ని అధిగమించవచ్చు. నిర్మాణ సంబంధమైన పనులలోను నిబద్ధతను మరోసారి ఋజువు చేసుకోవాల్సిన స్థితి ఏర్పడుతుంది. దొడ్డిదారి మార్గాలను మీరు ఎన్నుకొనకపోవడం వల్ల చాలా విషయాల్లో కాలయాపన జరుగుతుంది. అయితే మనోధైర్యం అధికం అవుతుంది.

జింక కన్నీరు పెడితే వేటగానికి జాలి ఉండదు. ధర్మబద్ధమైన ప్రతిపాదనలకు అవినీతి తాలింపు లేని కారణంగా న్యాయం జరుగకపోవచ్చు. చేయవలసిన అపకారం అంతా చేసిన వాళ్లను తిరిగి మీ వైపుకు మార్చుకున్నందువల్ల వచ్చేది నామమాత్రపు ఫలితాలే అని గ్రహించండి. మే నుండి మీ ప్రాధాన్యత అధికమవుతుంది. ప్రముఖుల ప్రజల సహాయ సహకారాలు లభిస్తాయి. నూతన విజయాలలో మీరే కేంద్ర బిందువు అవుతారు. ఇతరుల మీద అపనమ్మకం కన్నా మీ మీద నమ్మకమే మంచిఫలితాలకు దారితీస్తుంది. అయితే ఇందుకు విరుద్ధంగా ప్రచారం

జరుగుతుంది. రెండు సూర్య గ్రహణాలు, రెండు చంద్ర గ్రహణాలు ఈ సంవత్సరం ఉన్నాయి చంద్రగ్రహణాల ప్రభావం అధికంగా ఉంటుంది. అత్యుత్తమ జాగ్రత్తలు గ్రహణదోష పరిహారశాంతి చేయుట మంచిది. శక్తి కంకణం ధరించడం వల్ల మేలు జరుగుతుంది. సామాజిక సమస్యలపై మీకున్న అవగాహన, స్థానిక పరిస్థితులవల్ల ఏర్పడే సమస్యల్ని ముందే ఊహించడం మీకు మేలు చేస్తుంది. ఎందరితో ఉపయోగపడే అంశాలు ప్రత్యర్థి వర్గాన్ని జయించడానికి మీ స్థాయి పెంచుకొనడానికి మీ పరిజ్ఞానం, ఇందుకు సంబంధించిన సంఘటనలు, ఉపయోగపడతాయి. జూన్, జులై నెలలు ప్రత్యేకంగా గృహసంబంధమైన విషయాల్లో మీ దృష్టిని కేంద్రీకరించాల్సి ఉంటుంది. కుటుంబంలో అనైక్యత చికాకు కలిగిస్తుంది. ఎంతకూ తీరని ఖర్చులు బరువుగా మారతాయి. ఆర్థికంగా వెసులుబాటు కలిగించే ప్రధాన అంశాలు సామాజికంగా కొన్ని ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవలసి రావచ్చు. ప్రత్యామ్నాయ ఆర్థిక, ఆదాయ వ్యవహారాలు ముఖ్య చర్చనీయాంశమవుతాయి. గతంలో తప్పిపోయినటువంటి డీలర్‌షిప్స్ మంచికేననితోస్తుంది. నిరర్థకమైన డిపాజిట్లు చేయడం వంటి ఆర్థిక గండాలు దాటుకుంటారు. స్వల్ప విషయాలను పట్టించుకోని జాగ్రత్తలు తీసుకోవడం వల్లనే అధికంగా పురోగతి సాధిస్తారు. శుభకార్యాల విషయంలో తగాదాలు గాని, ఇతరులను ఒప్పించే యత్నాలు గాని అధికంగా చేయవద్దు. అనవసరమైన విషయాలను నైతిక బాధ్యతలుగా భావించవద్దు. స్థిరాస్థుల విలువ పెరుగుతుంది. కుటుంబానికి, సమాజానికి స్నేహితులకు సంస్థకు, వృత్తి ఉద్యోగాలకు న్యాయం చేయగలిగామన్న సంతృప్తి స్పష్టంగానే కలుగుతుంది. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన, నాగ సింధూరం ధరించుట మంచిది. విద్యార్థినీ, విద్యార్థులకు సరస్వతీ తిలకం ధరించుట చెప్పదగినది.

## స్త్రీలకు ప్రత్యేకం

జీవితంలో మీకు కావలసిన అవసరాలు సమకూర్చుకుంటారు. మీ కుటుంబానికి గౌరవం, ప్రతిష్ట పెరగడం మీకు సంతోషాన్ని కలుగజేస్తాయి. ఉద్యోగ రంగంలో మీరు ఉన్నంతగా రాణిస్తారు. మీ పలుకుబడిని అత్యవసర పరిస్థితిలో ఇతరులు ఉపయోగించవల్సి వస్తుంది. విద్యారంగంలో బాగా ఉన్నతి సాధిస్తారు. క్రీడారంగంలో, సాహిత్య రంగంలో కళారంగంలో ఉన్నతి సాధిస్తారు. మీరు చేసే పొదుపు ప్రయత్నాలు ఫలితం కల్గిస్తాయి. విదేశీ వ్యవహారాలలో కొన్ని అటంకాలు కలుగుతాయి. జీవిత భాగస్వామి అన్యోన్యత వలన మీ కుటుంబ పరిస్థితి అనుకూలంగా వుండి అధికార పరిధి కలుగుతుంది. అవివాహితులకు మనోవాంఛ, ఫలసిద్ధి. ఆరోగ్యం విషయంలో కొంత జాగ్రత్త అవసరం. సంతానం లేని వారికి ఆధ్యాత్మిక, నూతన వైద్య విధానాల వలన సంతానప్రాప్తి. (ఫలితం నేను చెప్పదగినది కాదు.) సూర్య చంద్రగ్రహణాల ప్రభావం ఉంటుంది. గ్రహణా లకు శాంతి జరిపించండి. రాహుకాల దీపం వెలిగించడం మంచిది. అష్ట మూలికా తైలంతో దీపారాధన చేయండి. శక్తికంకణం ధరించడం మంచిది.

**పవిత్రమైన అష్టమూలికా తైలము, నాగసింధూరము, సరస్వతీ తిలకం, అష్టమూలికా గుగ్గిలం, సిద్ధగంధము - స్వాతీ హెర్బల్స్ శ్రీశైలం వారు నా పర్యవేక్షణలో నా ఫార్ములాను అనుసరించి చేయుచున్నారు. వీటినే కొందరు రకరకాల పేర్లతో తయారు చేసి విక్రయించుచున్నారు. అట్టివాటికి నాకు సంబంధం లేదని. అది నేను సూచించినవి కావని తెలియచేస్తున్నాను. స్వాతీ హెర్బల్స్ - శ్రీశైలం లేబుల్‌ను పరిశీలించండి మీ సందేహాలకు స్వాతీ హెర్బల్స్ డిస్ట్రిబ్యూటర్‌ను సంప్రదించండి.**
**ఫోన్ : 040-24758435, సెల్ : 98492-38958**
**పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు, సిద్ధాంతి**



# వృశ్చికరాశి ఫలితములు

| ఆదాయం-2 | వ్యయం-14 | గౌరవం-5 | అగౌరవం-2 |
|---|---|---|---|

విశాఖ 4వ పాదము, అనూరాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదముల యందు పుట్టినవారు "తో, నా, నీ, నూ, నే, నో, య, యా, యూ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు వృశ్చికరాశికి చెందినవారు.

## ఈ రాశిలో జన్మించినవారి సాధారణ లక్షణాలు-ఫలితాలు

ఈ రాశివారు రహస్య స్వభావులు. మనసులోని విషయాలు బైటికి చెప్పరు. ఇతరుల రహస్యాలు కూడా గోప్యంగానే ఉంచుతారు. గూఢచర్యానికి, సమాచారం సేకరించడానికి విలక్షణమైన పద్ధతులు అవలంభిస్తారు. వీరి వద్ద అబద్ధాలు చెప్పడం చాలా కష్టం. ఇతరులు చెప్పే విషయాల్లో నిజానిజాలు తేలికగా గ్రహిస్తారు. భూమి, వాహన సంబంధిత, యంత్ర సామాగ్రి సంబంధిత విషయాలు కలిసి వస్తాయి. వృత్తి ఉద్యోగాలపరంగా నిజాయితీగా నడుచుకునే తత్వమే అధికంగా ఉంటుంది. చాడీలు చెప్పేవాళ్ల వలన జీవితంలో ఎక్కువగా నష్టపోతారు. సిద్ధాంతాలు రోజుకోసారి మార్చుకునే మనస్తత్వం ఉండదు. జీవితంలో ఓ మంచిస్థితికి రావడానికి ఇదే కారణం. అంతకుమించి ఎదగలేక పోవడానికీ ఇదే కారణం. మంచితనం, పట్టుదల అధికంగా ఉన్న వ్యక్తులుగా ముద్రపడతారు. వైవాహిక జీవితానికి ముందు జరిగిన కొన్ని సంఘటనలు జీవితంలో మంచికి దారి తీస్తాయి. సహోదర, సహోదరీ వర్గం ఎదుగుదలలో ముఖ్య పాత్ర వహిస్తారు. కొందరిపట్ల బాధ్యతాయుతంగా మీరు చూపించే అభిమానం ఇతరులకు ఆటంకంగా మారుతుంది. చాలామందికి మీరే ప్రథమ శత్రువు అవుతారు. బాల్యంలో జీవితశైలికి, యుక్తవయస్సులో జీవితశైలికి చాలా తేడా ఉంటుంది. ధైర్యం, సాహసంతో కూడిన నిర్ణయాలు లాభిస్తాయి. జీవితంలో మంచి మలుపుకు కారణమవుతాయి. జరిగిన సంఘటనలను మరిచిపోరు. సమయం సందర్భం వచ్చినప్పుడు తగిన విధంగా ప్రతిస్పందిస్తారు. చాలా కాలం స్నేహం చేసిన మిత్రులతో భేదాభిప్రాయాలు వస్తాయి. దూర ప్రాంత వ్యవహారాలపై వ్యాపారంపై ఆసక్తి ఉంటుంది. కష్టపడి అనుకున్నది సాధిస్తారు. భూముల విలువ పెరగడం జీవితంలో మంచి మలుపుకు దారి తీస్తుంది. సంఘంలో మంచి పేరులేని వాళ్లతో సాన్నిహిత్యం ఏర్పడుతుంది. ఇది ఇబ్బందులకు దారి తీస్తుంది. ఎవరినో ఒకరిని రక్షించడానికి, కాపాడటానికి అధిక శ్రమ చేస్తారు. జీవితంలో చాలా కాలం ఈ స్థితి తప్పకపోవచ్చు. స్వజనులతో విరోధం మీ సిద్ధాంతాల కారణంగా ఏర్పడుతుంది. ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి, జీవితాశయసాధనకు ఎవ్వరి అండా లేకుండా కృషి చేస్తారు. అనుకూల ఫలితాలు సాధిస్తారు. ముఖ్యమైన సమయాలలో బంధువర్గం వల్ల లేక నమ్ముకున్న స్నేహితుల వలన ఆశించిన సహాయం అందదు. ఇందువల్ల జీవితంలో కొంత వెనుకబడటం జరుగుతుంది. సామాజిక సేవా కార్యక్రమాలలో మంచిపేరు సంతృప్తి సంభవం. ప్రజా సంబంధాలు వృత్తి ఉద్యోగాల పరంగా ఉపయోగపడతాయి. పోలీస్ అధికారులుగా, న్యాయమూర్తులుగా, భూమి సంబంధమైన వ్యాపారాల్లోను, కట్టడాలకు సంబంధించిన విషయ వ్యాపారాల్లోనూ బాగా రాణిస్తారు. స్త్రీలతో వైరం, బంధువులతో వైరం, పరోక్ష శత్రుత్వం ఇబ్బంది కలిగిస్తుంది. గురు మౌఢ్యమి, శుక్రమౌఢ్యమి, గ్రహణాల సమయంలో జాగ్రత్తలు అవసరం. దౌర్జన్యం, లెక్క జేయకుండా మీ అభిప్రాయాలు అమలు చేయడం ఏక పక్ష నిర్ణయాలు లాభించవు. సంఘ వ్యతిరేక శక్తులతో మైత్రివల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. ఈ విషయం ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచి జరుగుతుంది. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబ సభ్యులతోనే అన్ని సుఖాలు పంచుకుంటే జీవితం ఒడిదుడుకులు లేకుండా సాగిపోతుంది.

## 2004-2005 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి అష్టమంలో శని, షష్టమంలో రాహువు, వ్యయంలో కేతువు, దశమ, ఏకాదశ స్థానాల్లో గురుగ్రహ సంచారం ప్రధానమైన ఫలితాలను నిర్ధేశిస్తున్నాయి. అష్టమంలో శని ప్రభావం దుష్ఫలితాలనివ్వదు. (మిత్రక్షేత్రం గనుక) సుదీర్ఘ కాలం ప్రభావితం చేసే విషయాలు ఈ సంవత్సరం అనుకూలపడ్తాయి. వ్యవహారాలు అనుకూలంగా మలుపు తిరుగుతాయి. అనుకూలమైన సమయాన్ని, అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవడానికి అవసరమైన ధనం అందుబాటులో ఉండటం అనుమానమే. అందివచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవడంలో మూడొంతులు విజయం సాధిస్తారు. మిగిలినవి మీ పరిధికి మించినవి. ఉద్యోగపరంగా అధికారగణం అభినందనలు అనుగ్రహం పొందుతారు. వ్యక్తిగత స్థాయి, అధికార పరిధి మెరుగుపడుతుంది. సమ ఉజ్జీలతో పోటీ ఏర్పడదు. అతి తక్కువ వాళ్లతో అతి గొప్పవాళ్లతోనే పోటీ ఉంటుంది. కుల, మత, వర్గ, ప్రాంత పరమైన విషయాలకు మీరు దూరంగా ఉన్నా, మీ నైజానికి భిన్నంగా ఏదో ఒక అంశం మీ మీద ప్రభావం చూపుతుంది. ఇందువల్ల అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడతాయి. ముఖ్యమైన కొనుగోళ్ళు సాంకేతిక కారణాల వలన ముడిపడకపోవచ్చు. చాలా విషయాల్లో మీరు అనుకున్న స్థాయిలో అనుకూలత, భయపడ్డ స్థాయిలో ప్రతికూలత ఉండదు. నేరాలు, పితూరీలు చెప్పే వ్యక్తుల వల్ల ఏర్పడినటువంటి చికాకు నుండి బైటపడతారు. కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు చేతికి అందకపోవడానికి కారణం వ్యతిరేక ప్రచారకులే. చెప్పిన వాళ్ల తప్పలను ఎంచడం మాని విన్న వాళ్లదే తప్ప అని మీరు గ్రహించుట మేలు. ప్రతి పనిలోను మీకు ప్రాధాన్యత ఉంటుంది. అయితే మీ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను హరించే సంఘటనలు అధికంగా సంభవిస్తాయి. సంక్లిష్టమైన ఈ పరిస్థితిని మీరు సమర్థవంతంగానే ఎదుర్కొంటారు. భూమి సంబంధిత, యంత్ర సంబంధిత విషయాలు తరచూ వాయిదాలు పడతాయి. ఇందుకు సంబంధించిన నిర్ణయాలు మీ స్వంత మనుషులకు అప్పజెప్పడం మేలు. కోర్టు వివాదాలు అనుకూలిస్తాయి. అందుకు సంబంధించిన ఫలితాలు ఆచరణకు నోచుకోవు. దీనికై తిరిగి శ్రమించాల్సిన స్థితి సంభవం. అభిమానం పెంచుకున్న వ్యక్తులతో బంధుత్వం ఏర్పడుతుంది. సబ్ కాంట్రాక్టులు, బహిరంగ వేలం, లాటరీ పద్ధతి ద్వారా ఎలాట్‌మెంట్స్, అమ్మకాలు, మొదలైనవి లాభిస్తాయి. విద్యారంగంలో నూతన అంశాలు లాభిస్తాయి. గతంలో పొందుపరిచిన సర్టిఫికెట్స్ వల్ల ప్రస్తుత అవకాశాలను ఉపయోగించుకోలేరు. ఎదుటి వర్గం గురించి యోచన చేసే సమయంలో ఉన్నత వర్గాన్ని బలపరుచుకోవలసి వస్తుంది. ప్రత్యర్థి బలం తెలియకుండా బరిలోకి దిగాల్సిన స్థితి ఏర్పడుతుంది. ఆకస్మికంగా ఆశించిన ప్రయోజనాలు కలుగవు. ఇబ్బందులు లేకుండా జాగ్రత్త పడడంతోనే పుణ్యకాలం చాలా వరకు ఖర్చవుతుంది. (విలువైన కాలం). బంధువర్గంలో, సన్నిహితవర్గంలో మీ రహస్యాలు ఇతరులకు చేరవేసే వ్యక్తుల్ని గ్రహిస్తారు. దురభ్యాసాలు కలిగిన వారికి ముఖ్యమైన విషయాలు చెప్పడం మీదే తప్పు. వ్యక్తిగత అవసరాల కొరకు ధనాన్ని, కుటుంబ అవసరాలకు పరిమితమైన ధనాన్ని ఫణంగా బెట్టి ప్రత్యర్థులను ఎదుర్కొంటారు. మంచి ఫలితాలు దైవానుగ్రహం వల్ల సాధిస్తారు. విజయానికి అందరూ మిత్రులేనని గ్రహించండి. ద్రోహం చేయడానికి గల కారణాలు సిద్ధాంత పరమైనవి కావచ్చు. హేళన చేయడానికి కారణాలు సిద్ధాంత పరమైనవి కానేకాదు. మొదటి వర్గాన్ని మన్నించి మీతో కలుపుకుపోతారు. రెండో వర్గాన్ని దూరంగా ఉంచుతారు. కుటుంబ వృద్ధికి సంతాన పురోగతికి దైవానుగ్రహం వల్ల మంచి అవకాశాలు కలిసివస్తాయి. మీ ప్రమేయం, పర్యవేక్షణ నామమాత్రంగా నున్న సందర్భాలలో సైతం మీ వాళ్ళు మంచి పురోగతి సాధిస్తారు. ఇది ఎంతో ఊరట కలిగించే పరిణామమే గాక ఊహించనిది కూడా అవుతుంది. ఆధ్యాత్మిక విషయాలు, సామాజిక సంస్థలు క్లబ్బులు, సాంస్కృతిక, సాహిత్య, కళారంగాలకు సంబంధించిన విషయాలు అనుకూలంగా ఉంటాయి. మీడియా, ప్రచార సాధనాల వల్ల మధ్యస్తమైన ఫలితాలు ఉంటాయి. విలువ ఉన్న సరుకునకు తగినటువంటి లాభం వస్తుంది.

అమ్మకాలు వాయిదా వేయుట వల్ల భేదాభిప్రాయాలు కలుగుతాయి. మీ చేతిలో లేని పని చేయమని ఒత్తిడి అధికమవుతుంది. శతృత్వం పెరగడానికి ఇదొక కారణం అవుతుంది. దూరమవుతున్న వర్గాన్ని దరి చేర్చుకొనడంలో చాలా వరకు విజయం సాధిస్తారు. వైరివర్గం బలహీనతలను సమయం మించి పోకుండా మీకు అనుకూలంగా మలుచుకోగలుగుతారు. సంవత్సర ప్రథమార్ధం కంటే ద్వితీయార్ధం బాగుంది. ప్రింటింగ్, ప్రచార విషయాలు, ప్రకటనలు మొదలైనవి లాభిస్తాయి. ఋణాలు ఇవ్వడంలో అతి జాగ్రత్త అవసరము. కొన్ని సందర్భాలలో లాభం -ఋణ రూపంలో, రావలసిన ధనం రూపంలో మిగిలిపోతుంది. మధ్యవర్తిత్వం వల్ల ఉపయోగం ఉంది. వ్యవహారాల్లో లిఖితపూర్వక ప్రమేయం వల్ల ఇబ్బందులు రావచ్చు. చేసిన పొరపాటే మళ్ళీ చేయవద్దు. నమ్మకం అనేది చేస్తున్న పనుల ద్వారా ఏర్పరచుకోండి. ఇతరులు చెప్పడం వల్ల ఏర్పరచుకోవద్దు. న్యాయబద్ధమైన విషయాలు అన్యాయమైనవిగా మీ సిబ్బంది మిమ్మల్ని నమ్మిస్తారు. తప్పదోవపట్టించే వారి పట్ల అతి జాగ్రత్త అవసరము. మొట్ట మొదట విన్నదే నిజం. మొదట చెప్పిన వాళ్ళదే సరియైన వాదన అను ప్రమాణికలు ప్రక్కనుంచి వాస్తవాలు తెలుసుకుంటారు. మీ వల్ల జరిగిన పొరపాట్లను సరిదిద్దుకొని ఇతరులకు న్యాయం చేస్తారు. దూర ప్రాంత విషయాలు, విదేశీ ప్రయాణాలు, విద్య, ఉద్యోగ అవకాశాల కొరకు ప్రయత్నించే వారికి కొన్ని సానుకూల ఫలితాలు, సంకేతాలు వస్తాయి. విద్యార్థినీ, విద్యార్థులకు నూతన అవకాశాలు పురోగతి, పోటీ పరీక్షలలో విజయం. నిరుద్యోగులకు ప్రయత్న సాఫల్యం. రాజకీయ రంగంలోని వారికి అధికారప్రాప్తి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నాగసింధూరం ధరించండి. విద్యార్థినీ, విద్యార్థులకు సరస్వతీ తిలకం ధరించుట వల్ల మేలు కలుగుతుంది. అమావాస్య, పౌర్ణమి రోజులలో అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి చాలా మంచిది. ఈ సంవత్సరం నాలుగు గ్రహణాలు ఉన్నాయి. సూర్య గ్రహణాల పట్ల విశేష జాగ్రత్త వహించి శాంతులు నిర్వహించండి. శుభప్రదం.

## స్త్రీలకు ప్రత్యేకం

ఈ రాశివారికి కొన్ని ముఖ్యమైన అంశాల కొరకు కొంతమంది ప్రముఖుల సహాయం కోరవల్సి వస్తుంది. వారసత్వ హక్కుల కొరకు ఆస్తి గౌరవ మర్యాదలకు ఇబ్బంది కలుగుతుంది. ఉద్యోగం కొరకు ప్రయత్నిస్తారు. విజయం సాధిస్తారు. వ్యాపారం, ఆర్థిక సంస్థలతో లావాదేవీలతో అభివృద్ధి చేస్తారు. విదేశాలకు వెళ్లు వారికి వీసా లభిస్తుంది. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. విద్యారంగంలో బాగా రాణించి ర్యాంకులు సంపాదిస్తారు. సాహిత్య, సంగీత, కళారంగములలో మీరు అనుకున్న అంచనాలు నెరవేరుతాయి. ఆరోగ్య పరిస్థితి కొంత ఊరట కల్గిస్తాయి. అవివాహితులకు వివాహ సమయంగా చెప్పవచ్చు. సంతానం లేని వారికి సంతానప్రాప్తి. వాహన, భూమి కొనుగోలు చేస్తారు. కుటుంబ పరిస్థితి కొంత మెరుగుపడి. కుటుంబంలో అన్యోన్యత పెరుగుతుంది. గురు శుక్ర మౌఢ్యముల సమయంలో కొంత జాగ్రత్త అవసరం.

**పవిత్రమైన అష్టమూలికా తైలము, నాగసింధూరము, సరస్వతీ తిలకం, అష్టమూలికా గుగ్గిలం, సిద్ధగంధము - స్వాతీ హెర్బల్స్ శ్రీశైలం వారు నా పర్యవేక్షణలో నా ఫార్ములాను అనుసరించి చేయుచున్నారు. వీటినే కొందరు రకరకాల పేర్లతో తయారు చేసి విక్రయించుచున్నారు. అట్టివాటికి నాకు సంబంధం లేదని. అది నేను సూచించినవి కావని తెలియచేస్తున్నాను. స్వాతీ హెర్బల్స్ - శ్రీశైలం లేబుల్‌ను పరిశీలించండి మీ సందేహాలకు స్వాతీ హెర్బల్స్ డిస్ట్రిబ్యూటర్‌ను సంప్రదించండి.**
**ఫోన్ : 040-24758435, సెల్ : 98492-38958**
**పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు, సిద్ధాంతి**

# ధనుస్సురాశి ఫలితములు

| ఆదాయం-5 | వ్యయం-5 | గౌరవం-1 | అగౌరవం-5 |
|---|---|---|---|

మూల 1,2,3,4 పా॥లు, పూర్వాషాఢ 1,2,3,4 పా॥లు, ఉత్తరాషాఢ 1వ పాదముల యందు పుట్టినవారు “యే, యో, బా, బి, భూ, ధా, భా, డ, భే” అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు ధనుస్సురాశికి చెందినవారు.

## ఈ రాశిలో జన్మించినవారి సాధారణ లక్షణాలు-ఫలితాలు

ఈ రాశి వారికి స్వయం ప్రతిపత్తి, ఆత్మ గౌరవం. ఎక్కువ స్వంత విషయాలు ఇతరులకు అవసరమైన మేరకే తెలియజేస్తారు. ఇతరుల జోక్యం స్వంత విషయాల్లో అంతగా అనుమతించరు. క్రమశిక్షణ, విద్యారంగం పట్ల ఆసక్తి, ఆధునిక విద్య, వినూత్న వ్యాపారాల్లో శ్రద్ధ, రాణింపు ఉంటాయి. సంఘంలో మంచి పేరు ప్రతిష్టలు కలిగియుంటారు. ఉన్నత స్థానాలను మేధస్సుతో సాధిస్తారు. దైవ భక్తి, మంత్ర సంబంధమైన అనుష్టానాది క్రతువుల యందు శ్రద్ధ కలిగి యుంటారు. పెద్దల యందు వినయవిధేయతలు కలిగి ఉండడం బాధ్యతగా భావిస్తారు. అంతరాత్మ సాక్షికి విరుద్ధంగా ఏ పనీ చేయలేరు. న్యాయం, ధర్మం, సహధర్మం ఇవన్నీ పరిగణన లోకి తీసుకుంటారు. అవకాశం ఉండి కూడా స్వంత వాళ్లకు సహాయం చేయలేదనే నిందలు మోయాల్సి వస్తుంది. ఆత్మీయుల ప్రతిభాపాటవాలు సాధించాలని కోరుకుంటారు. వాళ్ళు ఆశించిన స్థాయిలో పరిజ్ఞానం సాధించరు. వాళ్లను ఏ విధంగా అందలం ఎక్కించాలో తెలియక ఇబ్బందిపడతారు. ఉన్నత స్థానంలో ఉండి కూడా అయిన వాళ్లకు ఏమి చేయలేకపోయామన్న భావన కలుగుతుంది. సమాజానికి, ధర్మానికి భయపడి అడ్డగోలుగా సహాయం చేయలేరు. స్వంత వర్గానికి చెందిన వ్యక్తులతోనే బద్ధవైరం ఏర్పడుతుంది. ఆర్థికంగా మిమ్మలను అధిగమించి ప్రత్యర్థి వర్గం కాలు దువ్వుతారు. ధనం ఒక్కటే గాదు జీవితం అంటే సాధించాల్సినవి చాలా ఉంటాయి అనే భావనతో మీరు ఉంటారు. డబ్బు సంపాదించడం చేతగాక ఇలా మాట్లాడుతున్నారని వైరివర్గం నిందలువేస్తారు. ఎవరికైనా, ఏ రంగంలోని వారికైనా మీరే ఆదర్శంగా ఉండాలని వాళ్ళే మిమ్మలను అనుసరించాలని మీరు కోరుకుంటారు. మీతో మంచిగా ఉండి కావల్సినవి సాధించుకున్నవారు. మీ వ్యక్తిత్వం గురించి వ్యతిరేకంగా మాట్లాడడం జరుగుతుంది. ఇది మీరు సహించలేని విషయం. దాన ధర్మాలు అధికంగానే జేస్తారు. మీకు అందే సహాయ సహకారాలు కూడా గొప్పగానే ఉంటాయి. పేరు ప్రతిష్టలకు వృత్తిలో రాణింపుకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. డబ్బు కోసం తాపత్రయపడరు. ధనమే మీ చుట్టూ తిరగాలని కోరుకుంటారు. స్త్రీ, పురుష విచక్షణ లేకుండా సంతానం ఆనందించబడేలా చూస్తారు. జ్యేష్ట సంతానం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు అవసరపడవచ్చు. కష్టాలలో ఉన్న సొంతవాళ్లను రక్షించే ప్రయత్నం చేయరు. ఇతరులకు మంచి సలహాలు నిజాయితీగా చెబుతారు. ఆ సలహాలు పాటించమని ఒత్తిడి చేయరు. వాళ్ల విచాక్షణకే వదిలేస్తారు. ఏ విషయంలోనూ అతి జోక్యం ఉండదు. మీ మాటను ధిక్కరించిన వారిని జీవితాంతం శత్రువులుగానే చూస్తారు. కుటుంబ సభ్యులు, ఆత్మీయ బంధువర్గం వలన పరువు ప్రతిష్టలకు ఇబ్బంది ఏర్పడుతుంది. స్వంత వాళ్ళు స్థాయి మరచి ప్రవర్తించడం ఇతరుల ముందు తగాదాలు, నోరుపారేసుకోవడం వంటి పనులు చేసి ఇబ్బంది కలిగించవచ్చు. స్వజనులు కొందరు చాలా కాలం సిద్ధాంతాల కారణంగా దూరంగా ఉండిపోతారు. మీ నైతిక బాధ్యతల్ని సక్రమంగా నెరవేరుస్తారు. సహోదర సహోదరీ వర్గానికి చేసే సహాయం విపరీతార్థాలకు దారితీస్తుంది. ఎవరు ఏమనుకున్నా ధనస్సురాశి వారి పద్ధతుల్లో మార్పురాదు. అనుకున్న సిద్ధాంతాల కోసమే బతుకుతారు. సమాజంలో ఎందరికో జీవనం కల్పిస్తారు. అధికార పదవులకు ఎంపికవుతారు.

అటవీ ప్రాంతాలలో అరణ్య రోదనలు.

వర్షం నుండి రక్షణ కల్పించలేని గొడుగులు. (ప్రతికూల వాతావరణము)

వీరి మేధస్సు, చేస్తున్న పనులు, ఉపన్యాసాలు పుస్తకాలు ఎందరికో ఆదర్శం అవుతాయి. తను ఆశించిన స్థాయిలో వారసుడిని తయారు చేయాలన్న కోరిక నెరవేరదు. దాదాపు అందరికీ మంచి అవుతారు. మంచి చేస్తారు. స్వంత వాళ్ళకే మంచి కారు. మంచి చేసే అవకాశం లభించదు. కుజ, రవి, రాహు, గురు దశలు యోగిస్తాయి. శుక్రదశ కాలంలో జీవిత భాగస్వామితో విభేదాలు కొందరికి సంప్రాప్తిస్తాయి. విష్ణు సహస్రనామపారాయణ మేలు చేస్తుంది.

## 2004-2005 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారలకు ఈ సంవత్సరం ఎక్కువగా అనుకూల ఫలితాలు సూచిస్తు న్నాయి. భాగ్య, దశమ స్థానాలలో గురుగ్రహ సంచారం-సప్తమంలో శని, పంచమ రాహువు, ఏకాదశ కేతువు సూర్య గ్రహణాలు రెండు, చంద్ర గ్రహణాలు రెండు ప్రధానంగా పరిశీలించదగినవి. ఉద్యోగపరంగా, వృత్తి, వ్యాపారాల పరంగా ఉన్నటువంటి స్థితిని కాపాడుకుంటూ, మరింత పురోగతి సాధిస్తారు. ప్రజాసంబంధాలు కాపాడుకోవడం, మెరుగు పరుచుకోవడం ముఖ్యమైన కార్యక్రమం అవుతుంది. పత్రికలు ఇతర ప్రచార సాధనాలు మీకు అనుకూలంగా ఉన్నా ఎంతో కొంత ఇబ్బంది వాటి వల్ల తప్పకపోవచ్చు. పరిపక్వత, మాట నిలకడ లేని వ్యక్తుల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. స్వజనులు, ఆత్మీయవర్గం కూడా కొన్ని సందర్భాలలో అపార్థం చేసుకోవడం-మీది అహంకార వైఖరి అని నిందించడం బాధ కలిగిస్తుంది. ఎంతో అణకువగా ఉన్నా ఇలాంటి అర్థం లేని మాటలు రావడం, అర్థం చేసుకొని సహకరించలేని జీవిత భాగస్వాములు, ఆత్మీయులు వారి మాటలు, మీలో వేదనకు కారణం అవుతాయి. శ్రమను లెక్కించే వాళ్ళు కనబడరు. ఫలితాన్ని బేరీజువేసే వాళ్ళే కనిపిస్తారు. అవసరం కొరకే బంధుత్వాలు-అనుబంధాలు-ఇంకేమీ లేవా అను ప్రశ్న మానసికంగా కొంత కాలం వేధిస్తుంది. ప్రతిభా పాటవాలు, అధికారం, ఉద్యోగం, ధనం ఉన్నప్పుడు ఇలాంటివి సహజమేనని సరి బుచ్చుకోకతప్పదు.

మీ వ్యక్తిగత స్థాయి, పరపతి పెంపునకు భాగస్వామ్య వర్గాలు, సహోదరీ వర్గాలు తోడ్పడతాయి. ఇతర భాషల యందు, వివిధ ప్రాంతాల వారి ఆచార వ్యవహారాలు, అలవాట్లు గురించి మీకున్న అవగాహన ఉపయోగపడుతుంది. వ్యక్తుల బలహీనతలు, వర్గ బలహీనతలను సముచితంగా ఉపయోగపరుచుకో గలరు. ప్రత్యర్థివర్గంలో బలహీనతలు లాభిస్తాయి. ప్రత్యర్థి బలవంతుడైనా అతని అనుచర వర్గాన్ని మీకు అనుకూలంగా ప్రభావితం చేసుకోగలరు. కొన్ని నిర్దిష్టమైన నైతిక సూత్రాలు, మంచినడవడిక, మాట తప్పని నైజం, ధనాపేక్ష లేని నిజాయితీ ఇలాంటివి ఏవో ఒకటి ప్రజలకు నచ్చుతాయి అవి అతిగా ప్రచారమై మీకు లాభిస్తాయి. వివాదాస్పద అంశాలు, కోర్టు వ్యవహారాలు ఓ దరికి చేరతాయి. సంపూర్ణంగా ఆమోద యోగ్యం కాకపోయినా సమస్యలు పరిష్కరించుకో గలుగుతారు. భూమి, ఎపార్ట్‌మెంట్స్ మొదలైన వ్యవహారాల్లో ఒప్పందాలు స్పష్టంగా ఉండేలా చూసుకోండి. అందరూ మనవాళ్ళే అనుకుంటే మాత్రం ఇబ్బంది పడతారు. దూర ప్రాంతం నుండి లిఖిత పూర్వకంగా అను కూలమైన, ఉత్సాహ భరితమైన, పత్రాలు అందుతాయి. మంచి పనులు చేయడానికి, స్వంత వాళ్ళకు సహాయ పడడానికి అవకాశం లభిస్తుంది. ఇతరులు సద్వినియోగం చేసుకోలేకపోతే మీరు బాధపడద్దు. ముఖ్యంగా ప్రజా సంబంధమైన విషయాల్లో మధ్యవర్తులను తొలగించి మీరు జోక్యం చేసుకోవడం జరుగుతుంది. ఈ ప్రక్రియ కొంత ఆలస్యంగా జరుగుతుంది. కొన్ని సంఘటనలవల్ల ఎదురైన అనుభవాలు పై నిర్ణయానికి కారణం అవుతాయి. కాంట్రాక్టులు, ప్రింటింగ్ విషయాలు, ప్రకటనలు వాహన సంబంధమైన విషయాలు, వ్యాపారంలో రొటేషన్ సంతృప్తి కరంగా ఉంటాయి. ఖర్చులు అదుపుచేసి, ధనం పొదుపు చేయడం ఆచరణలో సాధ్యం కాదు.


అనుకున్న కార్యక్రమాలు పూర్తయి మంచిస్థితి సాధించినా సుఖపడడానికి కొంత సమయం పడుతుందని గ్రహిస్తారు. భాగస్వాముల మధ్య విభేదాలు ఇతరులకు ఉపయోగపడే విధంగా మారడం బాధ

కలిగిస్తుంది. ప్రయోజనం లేకుండా సరైన కారణం లేకుండా పరువు తీసుకొని బజారుకెక్కే ఆత్మీయ వర్గం మనోవేదనగా మారతారు. మీరు పెంచి పోషించి బలవంతులుగా చేసినవాళ్ళు మీకు సహాయపడక పోగా డబ్బు కోసం మీ శత్రు వర్గానికి సహాయపడటం ఎంతో బాధ కలిగిస్తుంది. దాన్ని మించి సొంతవాళ్ల అవివేక ప్రవర్తన కష్టం కలిగిస్తుంది. మోసే వాళ్లకే బరువు అనే సామెత నిజం అవుతున్నట్లు తోస్తుంది. నవ్విన వాళ్ల ముందు ఓడిపోకూడదని చాలా విషయాల్లో సర్దుబాటు ధోరణి అవలం బిస్తారు. మీ ఓర్పు, సహనం తెచ్చిపెట్టుకున్నట్లుగానే అందరికీ అర్థమవుతుంది. కార్యదీక్షలో మహర్షి వలె అభివృద్ధే ధ్యేయంగా దివా రాత్రులు శ్రమిస్తారు. బాధ్యతలు, బరువులు తీర్చుకోవడానికి శ్రమ, ధనం వెచ్చిస్తారు. అయిన వాళ్లకు దారి చూపిస్తారు. కుటుంబ ఖ్యాతి పెరిగేవిధంగా కొన్ని సంఘటనలు జరుగుతాయి. విద్యారంగాల్లో మీ అంచనాలు నిజమవుతాయి. ప్రత్యక్ష ప్రజా సంబంధ వృత్తి ఉద్యోగుల వార్కి అవార్డులు, రివార్డులు, ప్రశంశా పత్రాలు లభిస్తాయి. గతంలో మీరు అమలు చేసిన మార్గదర్శక సూత్రాలు అందరికీ ప్రామాణిక ఆచరణ సూత్రాలు అవుతాయి. కనిపించని కృతజ్ఞత కొరకు ఎదురు చూసి నిరాశ పడద్దు. కృతజ్ఞత, సంస్కారం ఒకే నాణానికి ఇరువైపుల వంటివని గ్రహిస్తారు. దొంగ స్వామిజీల వల్ల నష్టపోతారు. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయుట, నాగసింధూరం ధరించుట శుభప్రదము. విద్యార్థినీ, విద్యార్థులకు సరస్వతీ తిలకం ధరించుట చెప్పదగిన సూచన. వ్యక్తిగత జాతకాన్ని అనుసరించి ఫలితాలు మరింత స్పష్టంగా తెలుసుకొనుట వలన మేలు జరుగవచ్చు.

## స్త్రీలకు ప్రత్యేకం

ఆర్థిక పరిస్థితులను ఏదో ఒకరకంగా అధిగమిస్తారు. ప్రతి పనిలో ఆటంకాలు ఎదురవుతాయి. మీకు ఆత్మ విశ్వాసం తగ్గినట్లు అనిపిస్తుంది. దూరపు బంధువుల, స్నేహితుల కొంతమేరకు సహాయ సహకారాలు లభిస్తాయి. పెద్ద పెద్ద వారితో కొన్ని విభేదాలు ఏర్పడతాయి. ఆరోగ్యం విషయంలో ఒడిదుడుకులు తప్పవు. ఉద్యోగులకు కొన్ని విషయాలలో ఎదురుదెబ్బలు తగులుతాయి. విద్యా రంగములో, క్రీడారంగములో ప్రతిభ కనబర్చి ప్రతిష్టాత్మక విజయాలు సాధిస్తారు. సంతాన విషయంలో పురోగతి బాగుంటుంది. వివాదాలకు దూరంగా కుటుంబాన్ని నడిపిస్తారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి కొంత ఆశాజనకంగా ఉంటుంది. విదేశీ వ్యవహారాలు, కోర్టు వ్యవహారాలు కొంత మేరకు అనుకూలంగా ఉంటాయి. కొన్ని రహస్య పత్రాలు మీ చేతికి వస్తాయి. కాలభైరవ తంత్రం పాటించుట మంచిది. సూర్య, చంద్రగ్రహణాల ప్రభావం ఉంటుంది. గ్రహణాలకు శాంతి జరిపించండి. సంతానము లేనివారు సంతానం కొరకు సంతాన క్షేమమునకు అరటినార వత్తులతో దీపారాధన చేయండి. ప్రతి రాశివారు శక్తి కంకణం ధరించడం ఉత్తమము.

**పవిత్రమైన అష్టమూలికా తైలము, నాగసింధూరము, సరస్వతీ తిలకం, అష్టమూలికా గుగ్గిలం, సిద్ధగంధము - స్వాతీ హెర్బల్స్ శ్రీశైలం వారు నా పర్యవేక్షణలో నా ఫార్ములాను అనుసరించి చేయుచున్నారు. వీటినే కొందరు రకరకాల పేర్లతో తయారు చేసి విక్రయించుచున్నారు. అట్టివాటికి నాకు సంబంధం లేదని. అది నేను సూచించినవి కావని తెలియచేస్తున్నాను. స్వాతీ హెర్బల్స్ - శ్రీశైలం లేబుల్‌ను పరిశీలించండి మీ సందేహాలకు స్వాతీ హెర్బల్స్ డిస్ట్రిబ్యూటర్‌ను సంప్రదించండి.**
**ఫోన్ : 040-24758435, సెల్ : 98492-38958**
**పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు, సిద్ధాంతి**



# మకరరాశి ఫలితములు

| ఆదాయం-8 | వ్యయం-14 | గౌరవం-4 | అగౌరవం-5 |
|---|---|---|---|

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు, ధనిష్ట 1,2 పాదముల యందు పుట్టినవారు "బో, జా, జీ, జూ, జే, ఖా, గా, గీ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మకరరాశికి చెందినవారు.

## ఈ రాశిలో జన్మించినవారి సాధారణ లక్షణాలు-ఫలితాలు

ఈ రాశి కాల పురుషుడి కర్మ స్థానం చాలా ముఖ్యమైనది. రాశిలో సూర్య భగవానుడు ప్రవేశించినప్పుడు ఉత్తరాయణ పుణ్యకాలం వస్తుంది. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణం మకరరాశిలోనిదే.

ఈ రాశివారు జీవితంలో ఎదురయ్యే సంఘటనల ఆధారంగా అపార అనుభవాన్ని మేధస్సును సొంతం చేసుకుంటారు. ఎక్కువగా వింటారు. అదే విధంగా మాట్లాడతారు. మంచి మాటకారితనం ఉంటుంది. ఎదుటి వాళ్ళు మోసం చేయనంత వరకూ ఇతరులను మోసం చేద్దామన్న ఆలోచనే రాదు. బంధుప్రీతి, స్నేహితుల ఎడల అవ్యాజమైన అనుబంధం వీరి లక్షణం, బలహీనత కూడా. పక్కవాళ్ళ మాటలు విని వాస్తవాలు తెలుసుకోకుండా నిర్ణయాలు తీసుకుంటారు. ఇది విమర్శలకు దారితీస్తుంది. తన లోపం ఏమిటో తెలుసుకున్నాక చేసిన పొరపాటును తిరిగిచేయరు. తన తప్పును అంగీకరించడానికి వెనుకాడరు. అందరిని సమభావంతో ప్రేమగానే చూస్తారు. తాను ద్వేషించే వ్యక్తులను అభిమానించే వారిని కూడా శత్రువులుగానే చూస్తారు. ఇందువల్ల వ్యక్తిగత ప్రయోజనాలు, సంబంధాలు దెబ్బ తింటాయి. అయినా పద్ధతి మార్చుకోరు. సాత్విక స్వభావం, మాట మీద నిలబడే తత్వం ఉంటుంది. స్త్రీ సంతానం పట్ల ప్రత్యేకమైన అభిమానం ఉంటుంది. సంతానం వాళ్ళ అభిష్టం మేరకు నడుచుకోనక కొన్ని సందర్భాలలో ఇబ్బందులకు గురి చేస్తారు. నైతిక బాధ్యతలకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. నమ్మినవాళ్ళ కోసం పరిశ్రమిస్తారు. చిన్నతనం నుండి ఎక్కువగా శ్రమపడి ఉన్నతమైన ఆశయాలు చిన్నతనంలోనే ఏర్పరుచుకొని అవి సాధించడానికి కృషి చేస్తారు.

అనుకున్న వాటిని ఏదో రకంగా సాధిస్తారు. పట్టుదల అంతర్గత ప్రతికార వాంఛ. పోటీతత్వం ఎక్కువగా ఉంటుంది. సాధారణమైన శరీర సౌష్టవం. అమితమైన జ్ఞాపక శక్తి ఉంటుంది. రచనా, వ్యాసములు, పుస్తక రచన, పరిశోధన, నటన, కళా సంబంధమైన వృత్తి, ఉద్యోగాలలో విశేషమైన నిపుణత ఉంటుంది. అంటే వీళ్ళు చేసే ఏ పనికీ ఇతరులు ప్రత్యామ్నాయం అని చెప్పలేని విధంగా ఉంటుంది. అయితే వీళ్ళ మేధస్సు, ఆలోచనలు శ్రమ ఎక్కువ కాలం దోచుకోబడతాయి. లేక వెలుగులోకి రాకపోవడం జరుగుతుంది. ధనం సాధనే ధ్యేయంగా జీవించరు. ధనం ఏదో రూపంలో సర్దుబాటు అయి అవసరాలు గడుస్తాయి. అభిమానించే ప్రజానీకం నమ్మిన అనుచర వర్గం ఉంటారు. కుల, మత, వర్గాలకు అతీతంగా వారి ప్రవర్తన ఉంటుంది. స్త్రీల వలన అదృష్టం కలిసి వస్తుంది. దాంపత్య జీవితంలో టీ కప్పులో తుఫాను వంటి సంఘటనలు ఏర్పడుతాయి. అంతకు మించి వీరికి ఇబ్బంది కలగదు. చాలా మందికి తండ్రి వల్ల మేలు జరుగదు. జీవితంలో ఉన్నత స్థితికి ప్రజాభిమానమే కారణం అవుతుంది. దైవానుగ్రహం కలిగిన వ్యక్తులుగా చెప్పవచ్చు. బంధువర్గం కన్నా బయటివారి సహాయ సహకారాలు బాగా అందివస్తాయి. ఊహలు నిజం అవుతాయి. అంచనాలు వేయడంలో పొరపాట్లు దాదాపుగా జరగవు. శని దశ, శుక్ర దశ, బుధ దశ యోగవంతమైనది ఆధ్యాత్మిక విషయాల్లో అంకిత భావం ఉంటుంది. సమాజ సేవ, సామాజిక న్యాయాన్ని దైవంతో సమానంగా భావిస్తారు. జీవిత మధ్య కాలంలో మోకాళ్ళనొప్పులు, కీళ్ళనొప్పులు వంటివి ఇబ్బంది పెడతాయి. ప్రధాన సంబంధాల ఆధారంగా వృద్ధి చెందే వృత్తి, వ్యాపార విషయాలు కలిసి వస్తాయి. ఆధ్యాత్మికంగా, రాజకీయంగా ఉన్నత స్థితి సాధించినవారు ఎందరో మకరరాశిలో జన్మించారు.

## 2004-2005 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి ఈ సంవత్సరం పోటీలలో విజయప్రాప్తి, ఆర్థిక భారం అధికమగుట స్థిరాస్థుల వల్ల లాభాలు, కుటుంబ వృద్ధి సూచిస్తున్నాయి. షష్టమంలో శని, నాలుగవ స్థానంలో రాహువు, దశమ కేతువు, అష్టమ గురువు ప్రధానంగా ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. స్వజనులు - వైరివర్గం కన్నా ఎక్కువగా చికాకులు కల్పిస్తారు. మీ స్థానం సుస్థిరం చేసుకోవడానికి అమితంగా శ్రమించవలసి ఉంటుంది. సంవత్సర ప్రథమార్ధం ఆర్థిక భారం, ఋణాలు సర్దుబాటు చేయుట, లేక ధనాన్ని కొన్ని కార్యక్రమాల నిమిత్తం పోగుచేయుట తప్పకపోవచ్చు. వృత్తి ఉద్యోగాల పరంగా స్థాన చలనం వంటివి ఆందోళన కలిగించినా అవి ఆచరణకు నోచుకోవు. సహోదర, సహోదరీ వర్గంతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహిస్తారు. కుటుంబ సభ్యులకు నూతన అవకాశాలు కలసి వస్తాయి. స్థిరాస్థులు, భూమి విషయాలు, ఎపార్ట్‌మెంట్స్ విషయాలు వివాదస్పదం కావచ్చు. ఈ వివాదం నష్టానికి దారితీయదు. తాత్కాలిక అసౌకర్యం వాహనాలు నడిపేటప్పుడు మరింత జాగ్రత్త అవసరము. పెట్టుబడికి ఇబ్బంది లేని విధంగా, కనీస లాభాలు వచ్చే విధంగా వ్యాపారాలు బాగుంటాయి. వివాహం, వంశవృద్ధి, సంతాన పురోగతి అనుకూలంగా ఉంటాయి. అన్ని వర్గాల వారితో మంచి సంబంధాలు ఏర్పడతాయి. మీరు ఏదో ఒక వర్గానికి కొమ్ము కాస్తున్నా ఆ విషయం ప్రాధాన్యత సంతరించుకోదు. రాజకీయ ఎత్తులు లాభిస్తాయి. వైరివర్గం ఎన్నుకున్న విమర్శల అస్త్రాలకు చివర నిమిషంలో సరియైన సమాధానాలు ఇస్తారు. కొత్తగా మిమ్ములను ఇబ్బంది పెట్టే సమయం వారికి దొరకదు. ఇది వ్యూహాత్మకంగా మీకు లాభించే అంశము. పన్నులు వసూలు చేయు అధికారుల వల్ల, స్థానిక రాజకీయ నాయకుల వల్ల ఇబ్బందులు కలుగుతాయి. పెండింగ్ బిల్స్ మంజూరు అవుతాయి.

విద్యా, వైద్య, అలంకార వినోద సంబంధమైన వృత్తి ఉద్యోగాల వారికి అనుకూల కాలం లోహ సంబంధమైన వ్యాపారులు అకౌంట్స్ విషయంలో మరింత శ్రద్ధ తీసుకోవాలి. నిష్కారణమైన వేధింపులు, విమర్శలు మీ మానసిక ప్రశాంతతకు భంగం కలిగిస్తాయి. మీ ప్రతిష్ఠను సామర్థ్యాన్ని దెబ్బతీసే స్థాయిలో మాత్రం ప్రభావం చూపలేవు. కీలక సమయంలో విదేశాలలోని స్వజనులు ఆదుకుంటారు. జలసంబంధిత విషయాలు లాభిస్తాయి. అయితే శ్రమించని వాళ్లకు కూడా లాభాలు ఇవ్వాల్సి వస్తుంది. వెన్ను నొప్పి, కీళ్ల సంబంధిత ఎముకలకు సంబంధించిన ఇబ్బందులు కొంత కాలం ఇబ్బంది కలిగిస్తాయి. ఉన్నత స్థానాలలో, గురుస్థానంలో, బోధనా స్థానంలో నున్నవారు మీ పట్ల న్యాయంగా ప్రవర్తించరు. ఇది మీరు ఊహించని పరిణామం అవుతుంది. ఓర్పుతో ఎన్నో విధాలుగా నచ్చజెప్పి శుభకార్యాలు పూర్తి చేస్తారు. విభేదాలు సమసిపోయేలా చేస్తారు. కొందరి మధ్య విభేదాలు సమసిపోయేలా ప్రయత్నించి విజయం సాధించడం మీ సంస్కారం నిపుణత, విభేదాలు మరిచి ఏకమయిన వాళ్ళు మీకు వ్యతిరేకంగా కుంపటి రాజేయడం జరుగుతుంది. కనుక ఎందుకైనా మంచిది కొన్ని విషయాలు, ఆధారాలు, అధికారాలు మీచేతుల్లోనే ఉంచుకోండి.

నమ్మకద్రోహం సామాజిక జీవితంలో సాధారణమేనని మీ భావన. అయితే ఈ సారి ద్రోహం జరిగితే తట్టుకొని నిలబడడం కష్టం, ముందు జాగ్రత్తలే మేలు. సాహిత్య కళారంగాలకు సంబంధించిన వ్యక్తుల పరిచయాలు ఉపయోగిస్తాయి. మీ రాణింపుకొరకు అభివృద్ధికి ప్రముఖ వ్యక్తుల అండదండలు లభిస్తాయి. ఓర్పు వహించి కీలకమైన వ్యూహాలు అమలు చేస్తారు. చివరి వరకు మీ ఆంతర్యం ఇతరులకు తెలియదు. దిగ్గజాల వంటి వ్యక్తులను దెబ్బతీస్తారు. ఉపయుక్తమైన సర్టిఫికేట్స్, డాక్యుమెంట్స్ యుక్తిగా చేజిక్కించుకుంటారు. కంప్యూటర్స్, జాబ్‌వర్క్, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. తాత్కాలికంగా ఆర్థిక ప్రయోజనాలు తగ్గించుకొని కొన్ని పనులు చేయాల్సి వస్తుంది. అదే పనిని ఇతరులు అధిక మొత్తం తీసుకొని చేయడం మీకు బాధ కలిగిస్తుంది. ఈ వ్యత్యాసం మీ సామర్థ్యానికి సంబంధించినది కూడా. సామాజిక వర్గంలో ఓ వర్గంగా ముద్ర పడిన మీకు

జరిగిన అధర్మం క్రింద పరిగణించాలి. స్థానచలనంతో వ్యధ తీరుతుంది. అవకాశాలు, సామర్థ్యం ప్రాతిపదికన రావని గుర్తిస్తారు. రివాల్యుయేషన్, రీకౌంటింగ్ పునః స్సమీక్ష మీకు మేలు కలిగించే అంశాలు. శక్తి కంకణం ధరించండి. శుభప్రదం. తల్లి వైపు, భార్యవైపు బంధువర్గం యొక్క పరిస్థితులు రెండు నెలలు నిరాశాజనకంగా ఉంటాయి. ప్రజా నాయకులు, పై అధికారుల మాటను వినినట్లుగా ప్రవర్తిస్తారు. ఆచరణలో వాళ్ళ ఆదేశాలు ఖాతరు చేయరు. ఎంత ప్రయత్నించినా వృత్తి ఉద్యోగాల పరంగా మీకు సంపూర్ణ న్యాయం చేయలేకపోయామన్న బాధ మొదలవుతుంది. ప్రతిభను గుర్తించలేని వాళ్ళలో మీరు కూడా ఒకళ్ళు కావడం అంతర్మదనకు దారితీస్తుంది. సామూహిక విషయాలలో మీ పాత్ర నామమాత్రం అని గ్రహించండి. నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి మీ సాటి వాళ్ళు అధికంగా, మీతో సమానంగా ప్రయోజనాలు పొందడం వైరాగ్యానికి దారితీస్తుంది. శత్రువర్గంపైకి శత్రువర్గాన్నే పురికొల్పి సమన్వయం, సమాధిక్యం సాధిస్తారు. ప్రతి విషయంలో అనుకూల ఫలితాలు. పోరాటం తర్వాతనే సంప్రాప్తిస్తున్నట్లుగా తోస్తుంది. ఎవరు చేయాల్సినవి వాళ్ళు చేయకపోవడం వల్లనే సమస్యలు ఏర్పడుతున్నట్లు భావిస్తారు. అంతరంగిక శత్రువర్గం కన్నా అసూయ వర్గం వల్ల జాగ్రత్తలు అవసరం. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటం చెప్పదగిన సూచన. జీవిత భాగస్వామి వలన ఒడిదుడుకులను ఎదుర్కొనడం, శత్రువర్గం వల్ల ఇబ్బందులు పడడం సంభవం. శక్తి కంకణం ధరించుట మంచిది. చంద్రగ్రహణ జాగ్రత్తలు అవసరం. విదేశీయులకు మే, జూన్ నెలలు అనుకూలం. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయుట మంచిది. నాగసింధూరం ధరించండి. చాలా మంచిది. విద్యార్థినీ, విద్యార్థులకు సరస్వతీ తిలకం ధరించుట, మూలా నక్షత్రం రోజున సరస్వతీ హోమం చేయుట, శుక్రవారం నాడు సరస్వతీ ప్రార్థన మేలు చేస్తుంది. బీదలకు వస్త్ర దానం, నల్ల శునకానికి అన్నం సమర్పించుట శుభప్రదం. చిన్న చిన్న పనులే అయినా ఆచరణలో మంచి ఫలితాలు ఉంటాయి. అలంపురం జోగులాంబను దర్శించండి మేలు జరుగుతుంది. వ్యక్తిగత జాతకం వల్ల స్పష్టమైన ఫలితాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. ముఖ్యమైన నిర్ణయాలు వ్యక్తిగత జాతకాన్ని అనుసరించి చేయండి.

## స్త్రీలకు ప్రత్యేకం

ఈ రాశివారికి సంవత్సర ప్రారంభం కన్నా సంవత్సర మధ్యకాలం నుండి బాగుంటుంది. వ్యాపార, ఆర్థిక విషయాలు కొంత మేరకు అభివృద్ధిలో వుంటాయి. మీకు ప్రమేయం లేకుండానే మీ మీద కొన్ని సమస్యలు ఏర్పడతాయి. మీరు నమ్మిన వారు మీకు నమ్మక ద్రోహం చేస్తారు. బంధువుల నుండి ఎటువంటి సహాయ సహకారాలు లభించవు. ఉద్యోగ పరంగా కొంత సంతృప్తి ఉంటుంది. విద్యాపరంగా గ్రహస్థితి కొంత అనుకూలం. ఆభరణాలు, కొన్ని విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. అవివాహితులకు వివాహ యోగం సంభవం. ఇంట్లో మీ మాట నెగ్గించుకుంటారు. ఇందువల్ల కుటుంబానికి కొంత మంచి ఫలితాలు కలుగుతాయి. విదేశాలకు వెళ్ళే ప్రయాణాలు ఆకస్మికంగా లభిస్తాయి. సంతానంలేని వారికి సంతాన ప్రాప్తి. సిద్ధ గంధం ధరించండి. మంచి జరుగు తుంది. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. ప్రతి రాశివారు శక్తి కంకణం ధరించడం మంచిది.

**పవిత్రమైన అష్టమూలికా తైలము, నాగసింధూరము, సరస్వతీ తిలకం, అష్టమూలికా గుగ్గిలం, సిద్ధగంధము - స్వాతీ హెర్బల్స్ శ్రీశైలం వారు నా పర్యవేక్షణలో నా ఫార్ములాను అనుసరించి చేయుచున్నారు. వీటినే కొందరు రకరకాల పేర్లతో తయారు చేసి విక్రయించుచున్నారు. అట్టివాటికి నాకు సంబంధం లేదని. అది నేను సూచించినవి కావని తెలియచేస్తున్నాను. స్వాతీ హెర్బల్స్ - శ్రీశైలం లేబుల్‌ను పరిశీలించండి మీ సందేహాలకు స్వాతీ హెర్బల్స్ డిస్ట్రిబ్యూటర్‌ను సంప్రదించండి.**
**ఫోన్ : 040-24758435, సెల్ : 98492-38958**
**పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు, సిద్ధాంతి**

# కుంభరాశి ఫలితములు

| ఆదాయం-8 | వ్యయం-14 | గౌరవం-7 | అగౌరవం-5 |
|---|---|---|---|

ధనిష్ట 3,4 పాదములు, శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదముల యందు పుట్టినవారు "గు, గే, గో, సా, సీ, సు, సే, సో, దా" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కుంభరాశికి చెందినవారు.

## ఈ రాశిలో జన్మించినవారి సాధారణ లక్షణాలు-ఫలితాలు

ఈ రాశిలో జన్మించినవారికి బంధాలు, అనుబంధాలు ఎక్కువగా ఉంటాయి. వ్యక్తులను వాళ్ళు చేసిన మేలును గుర్తుంచుకుంటారు. కొత్తగా ఎందరు పరిచయమయినా పాత వర్గాన్ని, బాల్య స్నేహాలను బంధుత్వాలను మరిచిపోరు. ఫైవ్‌స్టార్ హోటల్ భోజనం కన్నా ఇంట్లో భోజనమే మేలని భావిస్తారు. క్రమశిక్షణ, అలవాట్లలో మార్పు తెచ్చుకొని నూతన విజయాల కోసం ప్రయత్నిస్తారు. మార్పు తెచ్చుకున్నా అలవాట్లు, క్రమశిక్షణ ఎక్కువకాలం నిలబడని విధంగా పరిస్థితులు మారతాయి. ఇతరులు రెచ్చగొడితే రెచ్చిపోయే బలహీనత, ఆవేశం కొన్ని ఇబ్బందులకు దారి తీస్తుంది. బాధను దిగమింగుకునే వ్యక్తులుగానే ఉంటారు. తమ బాధలు, బాధ్యతలు ఎక్కువగా ఇతరులకు చెప్పి విసిగించరు. ఉన్న విషయం స్పష్టంగా చెప్పడం వల్ల విరోధాలు వస్తాయి. ఆ విధానాన్ని మార్చుకోవాలని ప్రయత్నిస్తారు గాని మార్చుకోలేరు. మధ్యవర్తిత్వానికి ముందు నిలుస్తారు. ఇతరులకు హామీదారులుగా ఉండి చిక్కులు తెచ్చుకుంటారు. సాంకేతిక విద్య, వైద్య విద్య, ప్రజా సంబంధాలు, చిత్రవిచిత్ర వ్యాపారాలలో అనుభవం, నేర్పు కలిగి ఉంటారు. కుటుంబ విషయాలు సఫలమై ఒడిదుడుకులకు లోనయినా అన్నీ సర్దుకుంటాయి. ప్రయత్నించినప్పుడు ధనం లభించడం అనుమానమే. సాధారణ ప్రయత్నంతో ధనం వస్తుంది. అవసరం లేనప్పుడు మరీ అధికంగా ధనం చేకూరుతుంది. స్వంతవాళ్ళు, ఆత్మీయవర్గం అవసరాలకు మాత్రం ఇబ్బందిపడకుండా ఏదో విధంగా ధనం సర్దుబాటు చేస్తారు. వాళ్ళ అభివృద్ధికి పునాదులు వేస్తారు. సంఘంలో ఉన్నత స్థానాలలోనున్న వారివల్ల, గౌరవ స్థానాలలో ఉన్నవారి వల్ల అన్యాయం జరుగుతుంది. ఇతరుల పక్షవాత నిర్ణయాలకు నష్టపోవాల్సిన స్థితి ఏర్పడుతుంది. రాజకీయంగా ఆకస్మిక రాణింపు ఉంటుంది. అధికారం, ముద్రాధికారం చేకూరుతుంది. ఫిబ్రవరి, జూన్, అక్టోబరు నెలలు సాధారణంగా బాగుంటాయి. శుక్రమహర్దశ, బుధ మహర్దశ, శని మహర్దశ బాగుంటాయి. పొరపాటు నిర్ణయాలు, ఏకపక్ష నిర్ణయాలు ఇబ్బందులకు దారితీస్తాయి. చర్చించి ముఖ్య నిర్ణయాలు చేయడం వల్ల మేలు జరుగుతుంది. సంఘంలో మంచి పేరు లేని వాళ్ళను పక్కనబెట్టుకొని వాళ్ళకు తగినంత గౌరవం ఇచ్చి సమాజంలో, బంధువర్గంలో విమర్శలపాలవుతారు.

సొంతవాళ్ళు, సంతానం, ఆత్మీయవర్గం చేసే తప్పలు తప్పలుగా కనిపించవు. ఇతరులను సమర్థించడానికి, రక్షించడానికి అధిక ధన వ్యయం, పలుకుబడి ఉపయోగిస్తారు. వ్యాపారంలో అంచనాలు నిజం అవుతాయి, మంచి లాభాలు, పేరు సంపాదిస్తారు. సక్రమంగా సాగిపోతున్న వ్యవహారాల్లో నూతన ప్రయోగాలు చేసి ఇబ్బందులు కొనితెచ్చుకుంటారు. భూమి సంబంధిత వ్యాపార వ్యవహారాలు కలసివస్తాయి. ఆస్థి విలువ పెరగడమే ధనవంతులు కావడానికి కారణం అవుతుంది. వ్యాపార కూడలి ప్రదేశాలు అద్దెకు ఇచ్చి అదృష్టాన్ని జారవిడుచుకుంటారు. సంతానం వల్ల కుటుంబ ప్రతిష్ట పెరుగుదల ఎలా ఉన్నా వాళ్ళ స్థితి మాత్రం బాగుంటుంది. వాళ్ళ మనస్తత్వం, పద్ధతులు ఏ విధంగా ఉన్నా అదృష్టం కలసి వస్తుంది. స్త్రీ సంతానం పట్ల విశేషమైన మమకారం ఉంటుంది. జీవిత ప్రారంభంలో తెలిసీ తెలియక చేసిన

నగ్నంగా నీళ్ళలోకి దిగరాదు.

తిరుగు ప్రయాణానికి తొమ్మిదవ రోజు పనికిరాదు.

నిర్ణయాలు, పనులు మంచిగా మలుపు తిరుగుతాయి. చిన్నపాటి వ్యక్తుల కూటమిని బలోపేతం చేస్తారు. జీవితంలో ఘన విజయాలు సాధిస్తారు. అసమర్థులను జాలిపడి అందలం ఎక్కిస్తారు. ఆ అసమర్థులే అఖండులై మీకు బలమైన ప్రత్యర్థులుగా తయారవుతారు. పోటీ లేనిచోట కూడా మీ మంచితనం వల్ల పోటీ దారుల్ని మీరే కొని తెచ్చుకుంటారు. ఇతరుల ఎత్తులను చాలా తేలికగా చిత్తు చేయబడిన శక్తి ఉంటుంది. స్వయం కృతాపరాధాలను మాత్రం సరిదిద్దుకోలేరు. సొమ్ము, పదవి, ప్రయోజనాలు కొన్ని సందర్భాలలో మీరు కోల్పోయినా ఇతరులు మీ వల్లనే వాటిని పొందారన్న పేరు సమాజంలో వినిపిస్తుంది. హస్తవాసి మంచిదని అందరూ మెచ్చుకుంటారు. ఫిబ్రవరి, అక్టోబరు నెలల్లో ప్రారంభించే వ్యాపార, వ్యవహారాలు బాగుంటాయి. భాగస్వామ్యంలో కొంతకాలం మాత్రమే లాభపడతారు. ప్రకృతి సంబంధమైన వైపరీత్యాల వల్ల కొంత కష్టకాలం ఎదుర్కొంటారు. సహోదర, సహోదరీ వర్గం బాధ్యతలు, బాధలు మోయాల్సివస్తుంది. ఇందువల్ల మరొక ఆత్మీయ వర్గం దూరమవుతారు. పై అధికారులవల్ల క్రిందిస్థాయి సిబ్బందివల్ల ఏక కాలంలో సమస్యలు వస్తాయి. ఋణాలకు సంబంధించిన విషయాల్లో అసత్య ప్రచారాలు చోటు చేసుకుంటాయి. కోర్టు వ్యవహారాలలో నెగ్గుతారు. ఆత్మీయవర్గం ద్రోహం చేస్తే తప్ప ఏ విషయంలోను ఓటమి ఉండదు.

వృత్తి ఉద్యోగాలపరంగా, ఆధ్యాత్మికంగా అనేక రంగాలలో అనుభవం సాధిస్తారు. మనుషుల మనస్తత్వం తెలుసుకొనడంలో విజయం సాధిస్తారు. ఎవరు ఏ సందర్భంలో ఏ విధంగా ప్రవర్తిస్తారో చక్కగా అంచనా వేయగలరు. మీ కంటే వెనుక వచ్చిన వాళ్ళు మిమ్ములను దాటి ముందుకుపోయినా వాళ్ళకన్నా ఆధిక్యాన్ని దీర్ఘకాలలో సాధించగలుగుతారు. పెద్దలు స్థిరాస్థులు కొన్ని పోగొట్టినా స్వయం శక్తితో తిరిగి సాధించుకోగలుగుతారు. జీవితంలో పరాయి వాళ్ళ వలన ఇబ్బందులు రాకుండా జాగ్రత్త పడగలరు. శత్రు వర్గంపై మీరే విజయం సాధిస్తారు. పగవాళ్ళ వలన ఎదురైన ఇబ్బందులను అధిగమిస్తారు. ఎటొచ్చీ స్వంత వాళ్ళవలన ఎదురయ్యే సమస్యల విషయంలోనే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పడమర, దక్షిణం, ఉత్తరం దిశలు అనుకూలము. కుంభరాశి వార్కి ఏ దిక్కు దోష ప్రదం కాదు. కుబేర కంకణ ధారణ వల్ల ఆర్థిక, వృత్తిపరమైన స్థిరత్వం కలుగుతుంది. ఇష్ట దేవతారాధనను మించినది లేదు. కాలభైరవ స్తోత్రము పఠించడం విజయానికి, అదృష్టానికి దగ్గరగా గ్రహస్థితి నడిచే అవకాశం చాలా వరకు ఉంటుంది.

## 2004-2005 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి ఈ సంవత్సరం గత రెండు సంవత్సరాల కన్నా బాగుంది. అనేక సమస్యలు తీరి అభివృద్ధికి బాటలు వేస్తారు. అధికార, రాజకీయ, సామాజిక శత్రువర్గం పై విజయం సాధిస్తారు. కుటుంబపరంగా అన్యోన్యత గతంలో వలెనే ఉంటుంది. కుటుంబ, బంధువర్గ ఐకమత్యత అంత బాగాలేదు. పంచమంలో శని, సప్తమంలో గురువు, మూడింట రాహువు, తొమ్మిదింట కేతువు. కృష్ణా పుష్కరాల నుండి అష్టమంలో గురువు, రెండు సూర్య గ్రహణాలు, రెండు చంద్ర గ్రహణాలు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఈ గ్రహణాల ఫలితంగా గొప్పమైన మీ ఆలోచనా విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తారు. అది వ్యక్తులకు నచ్చకపోవచ్చు కాని ప్రజలకు నచ్చుతుంది. అధికారులకు నచ్చకపోవచ్చు కానీ సంస్థలో సిబ్బందికి నచ్చుతుంది. మొండి ధైర్యంతో మీరు వ్యవహరిస్తారు. మీది ప్రారంభంలో ఒంటరి పోరాటమైనా మీ వెనుక ఏదో లాబీ ఉందని అందరూ భావిస్తారు. మీకు అడ్డు చెప్పరు. న్యాయంగా, ధర్మంగా రావలసిన వాటిని చేజిక్కించుకుంటారు. మీ వల్ల ఇతరులు కూడా అధికంగా లాభపడతారు. అన్యాయానికి మీ వల్ల తెరపడుతుంది. ధర్మ నిర్ణయాలు బలవంతంగా విధిలేని పరిస్థితిలో అందరికీ

మీ కృషి కారణంగా లభిస్తాయి. కోర్టు వ్యవహారాలు చిరాకు కలిగిస్తున్నాయన్న తరుణంలో తీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. నోటి దురుసు వల్ల, ధన అహంకారం వల్ల మీ శత్రువర్గం, వాళ్ళ సమస్యల్ని వాళ్ళే కొని తెచ్చుకుంటారు. మీరు మౌనం వహించడం ప్రకటనలకు అందుబాటులో లేకుండా ఉండడం లాభిస్తుంది. విద్య, సాంస్కృతిక, సాహిత్య, భూమి సంబంధమైన వ్యవహారాలు లాభిస్తాయి. అన్ని విషయాల్లోను ఎంతో కొంత ఇతరులపై ఆధారపటం వల్ల లెక్కలకు సంబంధించిన మోసాలు జరుగుతాయి. వస్తు జాగ్రత్తలో పొరబడతారు. థెఫ్ట్ ఇన్సూరెన్స్, వాహనాల ఇన్సూరెన్స్ అవసరం.

స్వంత విషయాల్లో, ప్రజా సంబంధిత, వ్యాపార సంబంధిత విషయాల్లో మీ పరోక్షంలో ముఖ్యమైన నిర్ణయాలు మీతో సంప్రదించకుండా మీ వాళ్ళు ప్రకటించడం జరుగుతుంది. మీరు ఇచ్చిన స్వేచ్ఛకు, చూపించిన అభిమానానికి కచ్చితంగా వక్ర భాష్యాలు, పెడర్థాలు చెబుతారు. నష్టం తెచ్చిపెట్టడానికి కారణం మీరేనని చెప్పినా ఆశ్చర్యపడవద్దు. పశ్చాత్తాపం కూడా వ్యక్తం చేయలేని వ్యక్తుల ప్రవర్తన కోపానికి, ఆశ్చర్యానికి కారణం అవుతుంది. పదిమందికి న్యాయం చెప్పి ధర్మం తప్పని వ్యక్తులుగా మహా పురుషులుగా ఖ్యాతి వహించిన వాళ్ళు మీ విషయంలో పూర్తి అధర్మ నిర్ణయాలు ప్రకటిస్తారు. దైవబలం, ప్రజాబలం, గతంలో మీకున్న మంచిఖ్యాతి చాలా సందర్భాలలో రక్షణ కవచంవలె కాపాడుతుంది. స్వంత మనుషులు సైతం డబ్బు ఆశించడం, పైరవీలు చేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది. విద్యా సంబంధమైన విషయాలు లాభిస్తాయి. మీ రికమండేషన్స్ ఫలిస్తాయి. ఫలితాలు ఎలా ఉంటాయో ఊహించి సిఫార్సులు చేయడం ఉత్తమం, కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టులు, ప్రచార సంబంధమైన పనులు, సామాజిక సేవా సంస్థల విషయాలు ఖ్యాతిని తెచ్చి పెడతాయి. లోపాలకు అవకాశం లేకుండా అన్ని పనులూ చేస్తారు. ధనం చేతికి రావడానికి దొడ్డిదారి మార్గాలే శరణ్యం కావడం మనోవేదనకు దారితీస్తుంది. బాధ్యతలు సక్రమంగా నిర్వహించడం తప్పగా ఎంచబడుట ఆశ్చర్యం కలిగిస్తుంది. అత్యంత కీలక సమయంలో మీ వర్గంలోని కొందరు శత్రువర్గంతో చెట్టా పట్టాలేసుకొని తిరగడం ఇబ్బందికరంగా మారుతుంది. ఉపయోగపడతారని భావించి అందలం ఎక్కించిన మనుషులే తమ తమ అధికారాలను, అవకాశాలను ఉపయోగించి మీకు ప్రత్యుపకారానికి బదులుగా అపకారం చేస్తారు. దైవానుగ్రహం వల్ల అంతకంటే శక్తివంతులైన వాళ్ళు మీ దరిని చేరడం మీకు ఉత్సాహం విజయం కలిగిస్తుంది. సిద్ధాంతాలను విజయం కొరకు, ప్రతిష్ఠ కొరకు తాత్కాలికంగా ఎదుర్కోవలసిన పరిస్థితి రావచ్చు. మీకు అండదండలుగా ఉండే అధికారులకు స్థానచలనం కలుగుతుంది. తదుపరి వచ్చేవాళ్ళ వలన అంతకంటే మేలు జరుగుతుంది. ప్రచారం, ఆర్భాటం లేకుండా జరిగే మేలు వలన అధికంగా ప్రయోజనాలు సమకూరతాయి. విదేశాలలో నున్న సన్నిహిత స్నేహ వర్గం నుండి సాధారణ సహాయ సహకారాలు అందుతాయి. విదేశీ ప్రయత్నాలు లాభిస్తాయి. సందేహాలకు అతీతంగా కొందరిని గుడ్డిగా నమ్మవల్సిన స్థితి వస్తుంది. నకిలీ సర్టిఫికెట్స్ తప్పుడు డాక్యుమెంట్స్ ద్వారా మిమ్మలను మోసం చేసే యత్నాలకు బంధం వేస్తారు. అవరోధాలను అధిగమించి మీరు అనుకున్న శుభకార్యాలు నిర్వహిస్తారు. వంశ వృద్ధి విషయంలో మీ చింత తీరుతుంది. పెద్దల ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ, ఖర్చు తప్పకపోవచ్చు. ఇందులో బాధ్యతలు పంచుకోవలసిన వాళ్ళు జుగుప్సాకరంగా లెక్కలు మాట్లాడడం మీకు అవమానం కలిగిస్తుంది. బాధ్యతలతో పాటు పుణ్యం కూడ దక్కిందన్న తృప్తి కలుగుతుంది. ప్రతి విషయాన్ని డబ్బుతోనే తూచే వ్యక్తులతో సంబంధ బాంధవ్యాలు కొనసాగించడం అవసరం లేదనే కఠిన నిర్ణయానికి వస్తారు. భాగస్వాములతో చేసే కార్యక్రమాలలో మీదే పైచేయి అవుతుంది. మంచి ఫలితాలు సాధిస్తారు. అందర్నీ కలుపుకుపోతారు. వర్గ విబేధాలను పరిష్కరిస్తారు. సంస్థ పురోగతి

సంవత్సర మధ్య కాలం నుండి బాగుంటుంది. ఈ లోపు సాధారణ లాభాలకు, ఫలితాలకు ఇబ్బంది లేదు. నిలువ వుంచిన సరుకునకు విలువ పెరుగుతుంది. ఖర్చులు తగ్గించడమే ఆదాయానికి ప్రాముఖ్యమైన అంశమని గుర్తించండి. సిద్ధ గంధంతో పూజ, సిద్ధగంధము ధరించుట మంచిది. క్లబ్బులు, సేవాసంస్థలు, సామాజిక సంస్థలు మీ సేవల్ని ఉపయోగించు కుంటారు. రివాల్యుయేషన్, రీకౌంటింగ్ లాభిస్తుంది.

సంవత్సరం మొత్తం మీద ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా ఉంటుంది. అవివాహితులకు వివాహ యోగ్యతా సంవత్సరం వ్యాపారపరంగా వచ్చిన లాభాలతో ఋణాలు తీరుస్తారు. విలువైన ఆస్తులు కొనుగోలు చేస్తారు. ప్రభుత్వ అధికారులతో టాక్సులు వసూలు చేయు అధికార గణంతో చాలా జాగ్రత్త వహించండి. నమ్మకానికి తావు ఇవ్వకండి. అందువల్ల ఇబ్బంది ఉంటే నమ్మకాన్ని వదులుకోండి. అపనిందలు, ఉద్యోగానికి ఇబ్బంది కలిగే సంఘటనలు సన్నిహిత సహచరుల వలననేనని గ్రహించి జాగ్రత్త వహించండి. చట్ట వ్యతిరేక కార్యక్రమాలలో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని సంబంధం కలిగిన వాళ్ళతో మీ సంబంధాలు పూర్తిగా రద్దు చేసుకుంటారు. కామన్ ఫండ్‌లో మీ వాడకాలకన్నా ఇతరుల వాడకాలు అత్యధికం అవుతాయి. పొదుపు, జాగ్రత్తలు ఎక్కడ పాటించాలో ఎక్కడ పాటించకూడదో మీకు అర్థం అవుతుంది. ప్రింటింగ్, సమాచార సాధనాల ఖర్చు, స్టేషనరీ మెయిన్‌టెనెన్స్ ఖర్చులు రెట్టింపు అవుతాయి. జల సంబంధిత అంశాలు అనుకూలం. జల వివాదాలు కూడా ప్రభావితం చేస్తాయి. సంతాన పురోగతికి మీరు చేసిన కృషిని గొప్పంగా ఉంచుతారు. బ్యాంకు ఋణాలు త్వరితగతిన తీరుస్తారు. ఈ విషయంలో మీకు గతంలో ఉన్న ఆందోళన తొలగిపోతుంది. నూతన ఋణాలకు కార్యాచరణ సిద్ధమవుతుంది. ప్రకృతి, సుగంధ సంబంధిత, ఔషధ సంబంధిత, మొక్కల పెంపకం మొదలైన ఆధునిక వ్యవసాయ విధానాలు చర్చలలో ప్రధానాంశం కావచ్చు. సాంకేతిక రంగం, ఇందుకు సంబంధించిన వ్యాపార వ్యవహారాలు మధ్యస్తంగానే ఉంటాయి. భవిష్యత్ ప్రణాళిక రూపకల్పనలో ఏక పక్ష ఆలోచనల కన్నా సమిష్టి నిర్ణయాలకే ప్రాధాన్యతనిస్తారు. బాధ్యత పెంచుకోవడం కన్నా పంచుకోవడమే మేలని గ్రహిస్తారు. సిద్ధ గంధముతో వైష్ణవ దేవతార్చన విశేష శుభప్రదం. పడమటి దిక్కులో నున్న చెట్టుకు లేక మొక్కకు నీళ్ళు పోయండి మంచిది. పడమటి దిక్కుగా ఓ మంచి చెట్టు నాటండి. రావిచెట్టుకు నీళ్ళు పోయండి-మరింత శుభప్రదం, విజయప్రాప్తి. శనివారం నాడు శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి కట్టె పొంగలి నివేదన చేయండి, చంద్ర గ్రహ ప్రతిష్ట శివలింగాన్ని అర్చించండి. విశేషమైన మేలు జరుగుతుంది. శక్తి కంకణ ధారణ మంచిది. అలంపురం జోగులాంబను అర్చించండి. ఆపదలు తొలగిపోతాయి. గ్రహస్థితి మరింత అనుకూల ఫలితాల కొరకు ఈ సూచనలు చేయడం జరిగింది. అష్టమూలికా తైలంతో దీపారాధన, నాగసింధూరం ధరించుట మంచిది. ఈ సంవత్సరం వచ్చే ఫలితాల ప్రభావం దీర్ఘకాలికమైనది కనుక జాగ్రత్తలు అధికంగా అవసరం. ఎక్కడా, చేతనయినంతవరకు మీ వైపు నుండి లోపం దొర్లనీయవద్దు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారు ఆరావళి కుంకుమతో లక్ష్మీదేవి పూజ చేయండి.

## స్త్రీలకు ప్రత్యేకం

ఈ రాశివారికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆర్థిక వ్యవహారాలు లాభిస్తాయి. బంధువులు, గురువులు, ఉన్నత స్థానాల్లోని వారు మీ మీద వ్యతిరేకత కలిగి ఉంటారు. రాజకీయ, అధికార గణానికి దూరంగా ప్రయత్నిస్తారు. కోర్టులలో, పోటీ పరీక్షలలో, మీకు అనుకూలమైన విజయం వరిస్తుంది. మీకు లభించిన అరుదైన అవకాశాన్ని మీరు ఉపయోగించు కుంటారు. ఇతర భాషలలో

ప్రావీణ్యం కొరకు షార్ట్ టైం కోర్సులు చేస్తారు. విద్యారంగములో ప్రావీణ్యత సంపాదించి ఉన్నత స్థానాన్ని అధిష్టిస్తారు. ఆరోగ్యం విషయంలో కొన్ని ఒడిదుడుకులు ఏర్పడతాయి. కొన్ని ఆహారపు నియమాలు మార్చుకోవడం మంచిది. స్నేహితులతో భేదాభిప్రాయాలు ఏర్పడతాయి. నిరుద్యోగులు ఉద్యోగం కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విదేశీ విద్య కోసం విదేశాలకు వెళ్ళే వారికి వీసా, పాస్‌పోర్ట్ లభిస్తాయి. కుటుంబ పరిస్థితుల అనుకూలంగా వుండి జీవిత భాగస్వామితో అన్యోన్యత పెరుగుతుంది. సంతానం లేని వారికి సంతాన ఫల సిద్ధి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. గురు, శుక్ర మౌఢ్యమిల సమయంలో జాగ్రత్త అవసరం. ప్రతి రాశివారు శక్తి కంకణం ధరించడం మంచిది.

**పవిత్రమైన అష్టమూలికా తైలము, నాగసింధూరము, సరస్వతీ తిలకం, అష్టమూలికా గుగ్గిలం, సిద్ధగంధము - స్వాతీ హెర్బల్స్ శ్రీశైలం వారు నా పర్యవేక్షణలో నా ఫార్ములాను అనుసరించి చేయుచున్నారు. వీటినే కొందరు రకరకాల పేర్లతో తయారు చేసి విక్రయించుచున్నారు. అట్టివాటికి నాకు సంబంధం లేదని. అది నేను సూచించినవి కావని తెలియచేస్తున్నాను. స్వాతీ హెర్బల్స్ - శ్రీశైలం లేబుల్‌ను పరిశీలించండి మీ సందేహాలకు స్వాతీ హెర్బల్స్ డిస్ట్రిబ్యూటర్‌ను సంప్రదించండి.**
**ఫోన్ : 040-24758435, సెల్ : 98492-38958**
**పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు, సిద్ధాంతి**

# మీనరాశి ఫలితములు

| ఆదాయం-5 | వ్యయం-5 | గౌరవం-3 | అగౌరవం-1 |
|---|---|---|---|

పూర్వాభాద్ర 4వ పాదము, ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు, రేవతి 1,2,3,4 పాదముల యందు పుట్టినవారు "ది,దు,శ్యం,ఝా,దా,దే,దో, చా,చి" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మీనరాశికి చెందినవారు.

## ఈ రాశిలో జన్మించినవారి సాధారణ లక్షణాలు-ఫలితాలు

ఈ రాశిలో జన్మించినవారు ప్రశాంత మనస్కులై ఉంటారు. కోపం తొందరగారాదు. ఎప్పుడో ఒకసారి విపరీతమైన కోపం వస్తుంది. వృత్తి ఉద్యోగాలు స్వయంగా ఏర్పరుచుకోగల సామర్థ్యం ఉంటుంది. స్థిరత్వం కోసం కష్టపడతారు. వృత్తి ఉద్యోగాలలో ఒడిదుడుకులు తరచుగా ఎదురవుతుంటాయి. ఆదరించి అండగా నిలిచే వాళ్ళు ఉంటారు. ఎన్ని సమస్యలు ఉన్నా ప్రశాంతంగా నిద్రపోగలరు నీళ్ళు ఎక్కువగా తీసుకుంటారు. స్నానాభిలాషులు, బంధువర్గం ఉన్నత స్థానాలలో ఉంటారు. వాళ్ళ సహాయ సహకారాలు నామమాత్రం. బాధ్యతలు ఎక్కువగా ఉంటాయి. విద్యారంగంలో రాణింపు ఆరోగ్యస్థితిపై ఆధారపడి ఉంటుంది. కళాసాహిత్య రంగాలలో మంచి ఆసక్తి, నిపుణత ఉంటుంది. అనువంశిక ఆస్తులను వృద్ధిచేయగల తెలివి తేటలు ఉంటాయి. ఆస్తులు దక్కడం అనుమానస్పదం. బంధువర్గం తండ్రిని మోసగించి ఆర్థికంగా నష్టపరుస్తారు. వ్యక్తిగత సంపాదన, జీవిత భాగస్వామి అదృష్టం తోడయి, మంచితనంతో ఆస్తి, ధనం సంపాదిస్తారు. మంచి ఆశయం కోసం మంచి వాళ్ళ సాంగత్యం కొరకు, భాగస్వామ్యం కొరకు ఎదురు చూస్తారు. ఇలాంటి ప్రయత్నాలు ఫలించి ఐకమత్యంతో మంచి ఫలితాలు సాధిస్తారు. మరింత మంచి ఫలితాలు సాధించే సమయంలో విభేదాలు, సత్ ప్రవర్తన

లేని వ్యక్తుల జోక్యం వల్ల ఆశయసాధనకు విఘాతం కలుగుతుంది. ఆధ్యాత్మిక విషయాలు, ఆచార వ్యవహారాలు, వేదాంత, తత్వ సంబంధిత, జ్యోతిష, వాస్తు, హోమియోపతి, గణితం మొదలైన వాటిల్లో ప్రావీణ్యత కలిగి ఉంటారు. సంగీతాభిమానులు, క్రీడాభిమానులు. ఈ అభిమానం జీవితంలో ముఖ్యమైన మలుపులకు దారితీస్తుంది. ఇతరుల మాయమాటల ప్రభావం చాలా కాలం వీరి మీద పని చేస్తుంది. తనకంటూ సొంత శైలి అవసరమని ఆలస్యంగా గ్రహిస్తారు. భూమి, కట్టడాలు, జల సంబంధిత వ్యాపారాలు కలిసివస్తాయి. స్వయం పర్యవేక్షణ లేక ఇతరుల మీద పూర్తిగా బాధ్యతలు వదిలివేయడం వల్ల కొన్ని అనుభవాలు నేర్చుకుంటారు. మంచితనం, కుటుంబ, వంశగౌరవం చాలా సందర్భాలలో ఆదుకుంటుంది. ఎవరో అద్భుతాలు సాధించి ఉద్ధరిస్తారని ప్రోత్సహిస్తారు. అవి ఫలించవు మీరే కష్టపడి సాధిస్తారు. అంటే సామర్ధ్యం లేని వ్యక్తులను ప్రోత్సహించడం ద్వారా, కార్య నష్టం, సమయం వృధాకావడం జరుగుతుంది. ఎవరిని ఏ పనికి వినియోగించాలో బేరీజు వేయడంలో చాలాసార్లు పొరబడతారు. విదేశాలకు సంబంధించిన అంశాలు, అన్యభాషలకు సంబంధించిన అంశాలు ముఖ్య సమయంలో కలసి వస్తాయి. ధనవంతులైన స్నేహితవర్గం మధ్య మధ్యలో సహాయపడతారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సభా కార్యక్రమాల నిర్వహణలో మంచి పేరు లభిస్తుంది. సంతానం మంచి స్థాయిని సాధిస్తారు. జీవితంలో అందరు నిలబడతారు. గురు, శుక్ర, శని దశలు బాగుగా యోగిస్తాయి. ప్రకృతికి, సహజత్వానికి దగ్గిరగా జీవితం గడపాలన్న ఆశయం నెరవేరుతుంది. ప్రచార సాధనాలు, మీడియాతో ముఖ్య విషయాలు ముడిబడి ఉంటాయి. స్వజనులు, బంధువర్గం లేక కులవర్గానికి చెందిన ఓ వ్యక్తి వల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతాయి. నిష్కారణ శతృత్వం ఏర్పడుతుంది. మనుషుల మనోభావాల్ని స్పష్టంగా చదవగలరు. ధనం లేకపోయినా దర్జాగా జీవిస్తారు. విలాసవంతమైన జీవితం గడుపుతారు. మీతో ఉన్న అవసరాలే స్నేహానికి, బంధువర్గానికి కారణం అవుతాయి. మీతో అవసరాలు తీరిన తర్వాత కూడా స్నేహ బాంధవ్యాలు నిలబడతాయి. ఆర్థిక ప్రయోజనాలు, ఆశించిన గుర్తింపు మాత్రం లభించకపోవచ్చు. ప్రతిసారీ ఏదో ఒక కారణం వల్ల రావలసిన ప్రయోజనాలు వాయిదాపడతాయి. ఇతరుల పద్ధతులే మీకు తప్పని పరిస్థితిలో ఆదర్శం అవుతాయి. మీ శక్తి సామర్ధ్యాలకు తగిన గుర్తింపు, ఆర్థిక స్థిరత్వం వృత్తి స్థిరత్వం పోరాటం ద్వారా సాధించుకుంటారు. ఎక్కువ ఆశలు లేకపోవడం కొన్ని విషయాలపై మాత్రమే దృష్టి సారించడం మీ విజయానికి మానసిక ప్రశాంతతకు దారి తీస్తుంది. వివాద రహితమైన వ్యక్తులగా ఉండాలని భావిస్తారు. వివాదాలు, గొడవలు మనస్పర్థలు ఇతరులతో సొంతవాళ్ల వలన ఏర్పడతాయి. జీవితంలో సాధించే విజయాలకు ప్రధానంగా దైవానుగ్రహమేనని నమ్ముతారు. సుదర్శ కవచ పారాయణ, విష్ణు సహస్రనామ పారాయణ నిత్య జీవితంలో ఓ భాగం చేయడం చెప్పదగిన సూచన. సువర్ణ ఆభరణాలు, సెంటిమెంట్ వస్తువులు, భూములు ఎట్టి పరిస్థితిలోను తనఖా పెట్టవద్దు. భద్రత విషయంలోను జాగ్రత్త వహించండి. కాస్త ఆలస్యమైనా అదృష్ట దేవత అనుగ్రహం పొందుతారు.

## 2004-2005 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి ఈ సంవత్సరం కష్టతరమైన పనులు, పూర్తి అవుతాయి. బలవంతులైన వారి మీద విజయం సాధిస్తారు. ఊహించని విజయాలు, అనుకూల ఉత్తర్వులు కీర్తి ప్రతిష్ఠలు సూచిస్తున్నాయి. సాధారణమైన, దైనందిన విషయాలు, రొటీన్‌లో జరగవలసినవి కొంత మేరకు ఇబ్బంది కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితిలో సమతుల్యత (బ్యాలన్స్) ను సాధిస్తారు. ఆరింట గురువు, నాలుగవ స్థానంలో శని, రెండవ స్థానంలో రాహువు, ఎనిమిదవ స్థానంలో కేతువు, సూర్య చంద్ర గ్రహణాలు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తాయి. శక్తి కంకణం ధరించండి మంచిది. వివాదాలు లేని చోట ప్రశాంతంగా ఉన్న పరిస్థితిలో, వాతావరణాన్ని కలుషితం చేసి గొడవలు సృష్టించే వ్యక్తులు సమస్య అవుతారు. ముఖ్యంగా వివాదాలకు మీరే కారణమని చెబుతారు. ఉద్యోగపరంగా రెండు

నెలలు కొంత అశాంతి ఏర్పడుతుంది. శత్రువర్గంగా భావించిన వాళ్ళు మిత్ర వర్గంగా మారి మీ ఉన్నతికి కృషి చేస్తారు. క్రొత్తగా వచ్చిన శక్తివంతమైన వర్గానికి ప్రాముఖ్యతనివ్వాలో లేక ఎంతో కాలంగా నమ్ముకొని ఉన్న వాళ్లకు ప్రాధాన్యతనివ్వాలో తేల్చుకొనడం కష్టమవుతుంది. సంప్రదింపులు మాట్లాడే విధానంలో ఉపయోగించే పదజాలం వల్ల మీకు మంచి జరుగుతుంది. చిన్న చిన్న సంభాషణలలో ఓర్పు వహించడం, ఎదుటి వాళ్ళు మాట్లాడిన తరువాత మాట్లాడడం వల్ల మీకు మంచి జరగడం గమనిస్తారు.

స్థిరాస్థి వ్యవహారాలు లాభిస్తాయి, వివాహ సంబంధిత అంశాలు చికాకు కలిగిస్తాయి. వ్యాపార సంబంధమైన లావాదేవీలు అందుకు సంబంధించిన ఒప్పందాలు కుదురుతాయి. వ్యాపారాలలో అనారోగ్యకరమైన పోటీ ఏర్పడుతుంది. మిమ్మల్ని తేలికగానే అధిగమించవచ్చని ఎక్కువ మంది భావిస్తారు. వాళ్ల అంచనాలు తలక్రిందులవుతాయి. స్త్రీల సహాయ సహకారాలు, బంధువుల సహాయ సహకారాలు నామ మాత్రమే. మీ అభివృద్ధిని చూసి అందరూ సంతోషిస్తారని భావించటం పొరపాటు. ఈ విషయాన్ని కాస్త ఆలస్యంగా తెలుసుకుంటారు. ఆంతరంగిక చర్చలు, విషయాలు బైటకి పొక్కడం వల్ల ప్రయోజనాలు దెబ్బతినే పరిస్థితి వస్తుంది. సహచర వర్గం వల్ల ఇలాంటి అడ్డంకులు అధిగమిస్తారు. ఆపద్ధర్మ అబద్ధాలు, ఇతరులకు నష్టం చేయని అబద్ధాలు తప్పకపోవచ్చు. కుటుంబ పురోగతి బాగుంటుంది. సంతానంపై మీ ఆశలు చాలా వరకు ఫలిస్తాయి. పెద్దవాళ్ళ అండదండలు లభిస్తాయి. ఉపయోగపరచుకోగలరు. శత్రువర్గంలో విభేదాలు ఆలస్యంగా తెలుస్తాయి. అయినా మీరు తగిన విధంగా అనుకూలంగా మలుచుకుంటారు. కోర్టు తీర్పు కీలకం అవుతుంది. అది మీకు అనుకూలం అవుతుంది. విదేశీ వ్యవహారాలు, దూర ప్రాంత విషయాలు లాభిస్తాయి. పోటీ పరీక్షలలో స్వజనుల విజయప్రాప్తి ప్రయాణాల వల్ల అధికంగా అలసట సూచిస్తుంది. ముఖ్య ప్రయాణాలు లాభిస్తాయి. బంధు వర్గం, రక్త సంబంధీకులతో సిద్ధాంత పరమైన అంశాల ప్రతిపదికగా కొంతకాలం విభేదాలు రావచ్చు. సిద్ధాంతాల మీద నిలబడే మనిషిగా ఖ్యాతి వస్తుంది. అవకాశవాదిగా ముద్రపడదు. కాంట్రాక్టులు లాభిస్తాయి, ప్రింటింగ్, ప్రచార సంబంధిత అంశాలు అనుకూలం - లాభాలు వస్తాయి. వ్యతిరేక ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండండి. మీ పేరు, సంస్థ గుడ్‌విల్‌ను మీ అనుమతి లేకుండా ఉపయోగించుకొనడం జరుగుతుంది. ఈ విషయం ఆలస్యంగా తెలుస్తుంది. వివాహాది శుభకార్యాలు, ఇతరుల జీవితాన్ని సరిదిద్దే యత్నాలు ఫలిస్తాయి. అన్య భాష, అన్య ప్రదేశం, నూతన వ్యవహారములు చాలా వరకు లాభిస్తాయి. విశేషించి స్త్రీలకు సంబంధించిన విషయాలు వివాదాలు లేకుండా పరిష్కరించుకుంటారు. ఆత్మీయుల అనుచిత ప్రవర్తన బాధ కలిగిస్తుంది. కొద్ది మంది అధికారులు మీపైన వ్యతిరేక భావం పెంచుకుంటారు. నిందా రోపణలు మరియు ద్రోహం చేయడానికి యత్నిస్తారు. దైవానుగ్రహం వల్ల బయటపడతారు. ఈతలు, విందులు, వినోదాలు, సెల్ఫ్ డ్రైవింగ్ జులై వరకు చెప్పదగినవి కావు. జాగ్రత్తలు అవసరం. దొంగల గురించి, ఇంటి దొంగల గురించి విశేష జాగ్రత్తలు అవసరపడతాయి. పరిస్థితులు ఎవరినీ నమ్మలేనట్లుగా మారుతాయి. చట్టపరమైన చిక్కులలో ఉన్నవారిని రక్షించాల్సిన బాధ్యతలు తప్పవు. ఇందుకొరకు మీ పరపతి దుర్వినియోగం అవుతుంది. టాక్సులు వసూలు చేయు అధికారులు, నిఘా విభాగం అధికారులు మీ గురించి అపోహపడే అవకాశం ఉంది. ఇందువల్ల మీ శత్రువర్గం నష్టపోతుంది. మీరు క్షేమంగా ఉంటారు. గృహంలో ప్రశాంత వాతావరణం కరువై మానసిక అశాంతికి దారితీస్తుంది. పిల్లలపై అధిక ప్రభావం చూపే అవకాశం ఉంది. కనక తప్పలు ఎంచకుండా మీరే సర్దుకుపోవడం ఉత్తమం. అన్ని బాధ్యతలు తీరేవరకు ఇది తప్పదని భావిస్తారు. బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. సిద్ధి గంధముతో విష్ణుపూజ చేయండి. అష్టమూలికా తైలముతో దీపారాధన, నాగసింధూరము ధరించుట శుభప్రదము. విద్యార్థినీ, విద్యార్థులు సరస్వతీ తిలకం ధరించుట చెప్పదగినది.

## స్త్రీలకు ప్రత్యేకం

ఈ రాశివారు ఆర్థికపరంగాను, వ్యాపారపరంగాను కొంత పోరాటం

అవసరం. ఆర్థిక స్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. మీరు ఒక దారిని అనుసరిస్తూ వెళుతుంటే మీ వాళ్ళు మరొక దారిన లాగుతారు. అతి కష్టం మీద మీ పనులు నెరవేరుతుంటాయి. ఉద్యోగులకు, ప్రభుత్వ సిబ్బందికి కొన్ని ఆటంకాలు తప్పవు. విద్యారంగంలోనూ, క్రీడారంగంలోనూ, సాహిత్య రంగంలోనూ, కళారంగంలో కొంత అనుకూలమైన గ్రహస్థితి ఏర్పడుతుంది. విదేశీ వ్యవహారాలు కొంత ఊరట కల్గిస్తాయి. ఆరోగ్య పరిస్థితి కూడా అంతంత మాత్రంగా ఉండి కొన్ని వైద్య విధానాలు అమలు చేయాల్సి వస్తుంది. కుటుంబ సభ్యులను అతి కష్టం మీద క్రమశిక్షణలో పెట్టాల్సి వస్తుంది. వివాహం కాని వారికి వివాహ సమయంగా చెప్పవచ్చు. వాహనాలు నడిపేవారు డ్రైవింగ్ విషయంలో కొంత జాగ్రత్త అవసరం. సూర్యచంద్ర గ్రహణాల ప్రభావం ఉంటుంది. గ్రహణాలకు శాంతి జరిపించండి. నిత్యం సిద్ధగంధం ధరించి కనకధార స్తోత్రమ్ చదవడం వల్ల మేలు జరుగుతుంది. ఈ రాశివారు శక్తి కంకణం ధరించడం ఉత్తమం.

**పవిత్రమైన అష్టమూలికా తైలము, నాగసింధూరము, సరస్వతీ తిలకం, అష్టమూలికా గుగ్గిలం, సిద్ధగంధము - స్వాతీ హెర్బల్స్ శ్రీశైలం వారు నా పర్యవేక్షణలో నా ఫార్ములాను అనుసరించి చేయుచున్నారు. వీటినే కొందరు రకరకాల పేర్లతో తయారు చేసి విక్రయించుచున్నారు. అట్టివాటికి నాకు సంబంధం లేదని. అది నేను సూచించినవి కావని తెలియచేస్తున్నాను. స్వాతీ హెర్బల్స్ - శ్రీశైలం లేబుల్‌ను పరిశీలించండి మీ సందేహాలకు స్వాతీ హెర్బల్స్ డిస్ట్రిబ్యూటర్‌ను సంప్రదించండి.**

**‡¦é€ : 04024758435,** సెల్ : 98492-38958

**పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు, సిద్ధాంతి**

## ఇచ్చిపుచ్చుకొనడానికి అనుకూలం - ప్రతికూలం

అప్పులు-చేబదుళ్ళు ఇచ్చువారికి. వడ్డీ వ్యాపారం చేయువారికి. ఓ సూచన : డబ్బు లిచ్చి విరోధం పిల్లనిచ్చి విరోధం అన్నారు. ఇది మాత్రం యదార్థం. అడగ్గానే చేబదులు ఇస్తే ఎక్కువై ఇచ్చి ఉంటారు. ఇప్పడప్పడే కట్టనక్కరలేదని భావన. ఇవ్వకపోతే చెడు ప్రచారం, దీనాలాపన పొయ్యేటప్పడు కట్టుకుపోతారా అని వైరాగ్యపరమైన తిట్లు శాపనార్థాలు. సమాజ జీవులైన వారికి, డబ్బులు ఇచ్చి పుచ్చుకోవడాలు తప్పవు. (డబ్బులు ఏ నక్షత్రంలో అయినా తీసుకోవచ్చు).

ధనం ఇచ్చేటప్పడు మాత్రం ఈ నక్షత్రాలు ఉన్న రోజున మాత్రం అప్ప ఇవ్వడం చేయద్దు. డబ్బు రాకపోగా. విరోధాలు ఇతరత్రా ఏర్పడే అవకాశం ఉంది. ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, విశాఖ, కృత్తిక, రోహిణి, ఆరుద్ర, మఘ, భరణి, మూల.

ఈ నక్షత్రాలు ఉన్న రోజున వస్తువులు తాకట్టు బెట్టటం మంచిది కాదు. ఋణాలు ఇచ్చే విషయమై పై నక్షత్రాల ఫలితం బ్యాంకులకు కూడా వర్తిస్తుంది.

## తులసీ దళం కోయుట - నిబంధనలు

సంధ్యా సమయమునందు, రాత్రి పూట, సంక్రమణ దినమున, తిథి ద్వయమున్న రోజున వ్యతీపాత యోగము. వైధృతి యోగము ఉన్న రోజున తులసీదళములు కోయరాదు.

## ఆదాయ వ్యయాలు రాజపూజ్య అవమానాలు వాస్తవంలో వీటి వాసి ఎంత?

ములుగు సిద్ధాంతి

మేషం నుండి మీనం వరకు గల 12 రాశుల వార్కి శ్రీ తారణనామ సంవత్సరంలోని ఆదాయ, వ్యయాలు, రాజ్యపూజ్యం, అవమానం పంచాంగ ధర్మాన్ని అనుసరించి తెలియజేస్తున్నాను. రాజపూజ్యం-అవమానంకు బదులుగా గౌరవం, అగౌరవం అని వ్రాయడం నాకు పరిపాటి గాన గమనించగలరు. గౌరవం, అగౌరవం అనేది మనస్సుకు సంబంధించినది. దీనికి కొన్ని పాళ్లను అని (నిర్వచించడం) చెప్పనక్కరలేదు. అన్నీ విడిచిన వాళ్లకు అగౌరవం ఒక్కపాలైనా, 140 పాళ్లయినా లెక్కేమిటి? కొన్ని సందర్భాలలో అగౌరవాన్ని ఎత్తి చూపిన వాళ్లకే సిగ్గుపోతుంది. ఒకప్పుడు దొంగతనమో, హత్య చేసినా ఏదైనా దుర్మార్గమైన పనిచేసినా సమాజం వాళ్లను వెలివేసినట్లు చూసేది. ఆ వ్యక్తి కుటుంబానికి, వంశానికి సమాజంలో "అవమానం" ఎదురయ్యేది. ఈ రోజుల్లో రెండు మూడు హత్యలు చేసినా వాళ్ల కన్నా పది పదిహేను హత్యలు చేసిన వాళ్ళుకు గౌరవం ఎక్కువ. వాళ్ల కుటుంబాలకు కూడా గౌరవం అధికంగానే లభిస్తుంది. వాళ్ళు వస్తే కుర్చీ ఖాళి చేసి కూర్చోబెట్టి మర్యాదలు చేస్తున్నారు. ఫలానా ఫలానా కేసుల్లో ముద్దాయి, హంతకుడు మా యింటికి వచ్చారు. అని ఘనంగా చెప్పకుంటున్నారు. నేటి సమాజంలో ఎన్ని దుర్మార్గాలు చేస్తే అంత గౌరవం లభిస్తుంది. చదవడానికి మీకు ఎంత ఇబ్బందిగా ఉందో రాయడానికి నాకు ఇబ్బందిగానే ఉంది. కాని ఇది వాస్తవం, కాదనలేని సత్యం మొండి వాదనలు వ్యర్థం. ఇది కలియుగం గదా. చట్టం తనపని తాను చేసుకుపోతుంది. అనే గంభీరమైన నినాదాన్ని గుర్తు చేసుకొని సరిపెట్టుకోవాలి. కనుక ఆదాయ-వ్యయాలు, అవమాన-గౌరవాలు అందరికీ సమంగా వర్తించవు
.

ఇక గౌరవం పాళ్ళు నిర్ణయించడం చాలా కష్టమైన పని. ఓ అధికార పదవిలో ఉన్న వారి సంతానమో, బంధువులో ఓ చిన్న "పతకం" తెస్తే వాళ్లకి తాటికాయంత ప్రచారం సత్కారాలు అదే ఒక సామాన్యుడు గొప్ప విజయం సాధించి తీసుకు వస్తే తాటికాయంత పతకం తెస్తే వాళ్లకి చింతాకంత గౌరవం, ఆవగింజంత ప్రోత్సాహం లభించదు. సమాజంలో వాస్తవ పరిస్థితి ఇదే కదా ఇందుకు భిన్నంగా ఏమి జరగడం లేదు. గౌరవ ప్రాప్తికి, అగౌరవప్రాప్తికి సమాజంలో అర్థాలు మారిపోయాయి. దేశకాలమాన పరిస్థితులను బట్టి రాజ్యాంగ, సామాజిక విషయముల ప్రామాణికతననుసరించి, గమనించి శాస్త్ర ప్రయోజనాలు అందరికీ ఉపయోగపడేలా తెలియజేయాలని నా అభిప్రాయం. వాస్తవ పరిస్థితులను బేరీజు చేయకుండా తెలియజేస్తే ఆచరణ కష్టం అవుతుంది. ఇబ్బంది కలిగినా వాస్తవాన్ని గ్రహించడం మంచిది కదా. శుభముహూర్తాలు వివాహ, గృహ ప్రవేశాలకు పరిమితం కాదు కార్యసిద్ధి సమయాలు అనేకం ఉంటాయి. కృషి చేసే వారికే ఏ శాస్త్ర ఫలితాలైనా అమలులోకి వచ్చేది. సోమరిపోతులకు ఏ శాస్త్రం వల్ల ప్రయోజనం చేకూరదు. పాస్‌పోర్ట్, వీసా, కోర్టు వ్యవహారాలు, పెళ్ళి చూపులు, వాహనం కొనుగోలు, అధికార బాధ్యతల స్వీకృతి, రాయభారాలు, కొనుగోళ్లకు అడ్వాన్సులు, నామినేషన్ పత్రాలు వేయడానికి విద్యసంస్థలలో చేరడానికి నిత్యకృత్యంలో చేసే ముఖ్యమైన పనులకు వ్యక్తిగత జాతకాన్ని అనుసరించి మంచి సమయం నిర్ణయించడం మేలు. ఇందువల్ల చేసే కృషికి జ్యోతిష శాస్త్రపరంగా మీకెంతో మేలు జరుగుతుంది. శాస్త్రం ముఖ్యోద్దేశం ప్రజలకు ఉపయోగపడాలి. ప్రజలు మంచి శాస్త్రాలను ఉపయోగించుకొని మరింత అభివృద్ధి సాధించాలి.

# బుద్ధులను బట్టి గ్రహగతులు నడుస్తాయా !

గ్రహస్థితిని అనుసరించి మంచి, చెడు ఫలితాలు ఉంటాయని జ్యోతిషశాస్త్ర సిద్ధాంతము. అన్ని శాస్త్రాల కెల్లా గొప్పది వేదం. ఈ వేదానికి ధర్మం, న్యాయం, సత్యం అనునవి మూలాధార స్తంభాలు. ధర్మాన్ని రక్షించే ప్రయత్నం చేస్తే ధర్మమే మనల్ని రక్షిస్తుంది. ధర్మాన్ని అనుసరించి ఎవరికి వారు సక్రమంగా నడుచుకుంటే ప్రపంచ స్థితి, దేశ స్థితి, ఇప్పటికంటే భిన్నంగా ఉండేది. మార్పు అనేది ఎక్కువ మందిలో కలిగితేనే సమాజంలో మంచి అయినా చెడు అయినా ప్రభావం చూపుతాయి. ధర్మం ప్రస్తుతం ఒంటికాల మీద కూడా నడవడం లేదు. పూర్తిగా చతికలబడిపోయింది. స్వార్థం, కోరికలు, విలాసాలు, క్షణిక సుఖం అనే అగ్ని జ్వాలలు ధర్మాన్ని చుట్టుముట్టాయి. అందుకే ప్రపంచంలో అశాంతి, అరాచకం అధికమయిపోయింది. మన దేశం గురించి చెప్పాలంటే ధర్మం చాలా రంగాల్లో క్షీణించింది. ఆ ప్రభావం ప్రకృతి రూపంలో, అలవిగాని, మహమ్మారి వ్యాధుల రూపంలో మన దేశాన్ని బాధిస్తుంది. సామూహిక బాధలు, భయాలు, వ్యక్తిగత బాధలు, మానసిక వత్తిడి అధికం అవుతున్నాయి. వీటన్నింటికి కారణం కేవలం "గ్రహస్థితి" ఒక్కటే కాదు. మానవులు నిర్వర్తిస్తున్న కార్యక్రమాలు, ప్రవర్తన, ధర్మాతిక్రమణ కూడా కారణం అయింది. ఎక్కడ చూసిన స్వార్థం, సంకుచిత స్వభావం అధికం అయ్యాయి. నైతిక ధర్మానికి పూర్తిగా "తిలోదాకాలు" అనడం 'అతిశయోక్తి' ఎంత మాత్రం కాదు. కృతజ్ఞత అనేది కుందేటి కొమ్ములా వెదికినా కనిపించనిది అయినది. వ్యక్తులపట్ల, సంస్థలపట్ల, కృతజ్ఞత లేకపోవడం, తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత లేకపోవడం ఒకెత్తయితే దేశంపట్ల భక్తి కృతజ్ఞత లేకపోవడం ఈ రకమైన స్వార్థం పెరిగిపోవడం తప్పక పరిశీలించదగినది. ఇక్కడి జాతీయ సంపదతో, పుట్టి పెరిగి డాక్టరుగానో, ఇంజనీరుగానో లేక మరొక రంగంలోనే ప్రగతి సాధించినవారు. ఇక్కడ అవకాశాలు లేవని ఇతర దేశాలు వెళ్తున్నారు. ఇక్కడి వాళ్లను దెప్పిపొడవడం, అసమర్థులుగా ప్రచారం చేయడం,

విమర్శించడం చేస్తూ, మానసికంగా బాధించేవాళ్ళు ఉన్నారు. చెవులను నిప్పులతో కాల్చిన విధంగా ఉన్న ఈ పదజాలం వాస్తవం. సమాజం పట్ల చిన్న చూపు స్వదేశం మీద జోకులు వేయడం, పగలబడి నవ్వడం విదేశాలు వెళ్లినా వారు కూడ ఇక్కడ ఉన్న వాళ్ళు కానట్లు ప్రవర్తించే విధానము బాగా పెచ్చరిల్లిపోయింది. ముఖ్యంగా మన దేశంలోనే ఈ వాతావరణం బాగా జీర్ణించుకుపోయింది. సాంప్రదాయాలు, మర్యాదలు, పెద్దంతరం, చిన్నంతరం, దాదాపుగా మృగ్యమైపోయింది. ధర్మాన్ని, నైతిక ధర్మాన్ని మానవుడు విస్మరించి అశాంతిని కొని తెచ్చుకుంటున్నాడు. ఇది చాలనట్లు, పులి చర్మాలు, ఏనుగు దంతాలు, చందనపు చెక్కలు, ఈ దేశ పురాతన సంస్కృతికి నిదర్శనమైన అద్భుత కళాఖండాలు విదేశాలకు కొట్టుకుపోతున్నాయి. గ్రహస్థితి బాగులేదని బాధపడడానికి దేవుడు దయచూపలేదని విమర్శించేవారికి ముందు ఆత్మపరిశీలన అవసరం. "చూడలేని ప్రతి అంశానికి గ్రహస్థితిని దేవుడిని అడ్డం పెట్టడం అవకాశవాదము అవుతుంది".

నిర్వర్తించు. ఈ విధమైన చైతన్యం అందరిలో కలిగినపుడు (ఎక్కువ శాతం) ధర్మం నిలబడుతుంది. ధర్మం నిలబడితే ప్రకృతి శాంతిస్తుంది. గ్రహ బాధలు తగ్గి దుస్సంఘటనలు దూరం అవుతాయి. మానవుని స్వార్థం అధికమయితే మేధస్సు వికటించినపుడు చేదు ఫలితాలే దక్కుతాయి. ఇందుకు దైవాన్ని జాతకాలను, గ్రహాలను, విమర్శించడం, విశ్లేషించడం వృథా.

## శుభ నక్షత్రం - కార్య జయం

వ్యాపార - ధన సంబంధిత, భూమి సంబంధిత, వ్యవహారములకు లావాదేవవీలకు సాధారణ శుభ నక్షత్రాలు గల తేదీలు

గురుమౌఢ్యమి - శుక్రమౌఢ్యమి సమయాలు పరిశీలించండి.

ఆ సమయంలో శుభ నక్షత్రాలు ముఖ్యమైన వాటికి పనికిరావు. దైనందిన సాధారణ కార్యక్రమాలు చేయచ్చు.

గురు మౌఢ్యమి - కాలం - 7-9-2004 - 3-10-2004 వరకు

శుక్ర మౌఢ్యమి - కాలం - 3-6-2004 - 12-6-2004 వరకు

**2004 - మార్చి**

| తేది వారము | శుభ నక్షత్రం |
|---|---|
| 28-ఆది | మృగశిర |

**2004 - ఏప్రిల్**

| తేది వారము | శుభ నక్షత్రం |
|---|---|
| 6-మంగళ | చిత్త |
| 7-బుధ | స్వాతి |
| 9-శుక్ర | అనూరాధ |
| 14-బుధ | ధనిష్ఠ |
| 24-శని | మృగశిర |
| 26-సోమ | పునర్వసు |

**2004 - మే**

| తేది వారము | శుభ నక్షత్రం |
|---|---|
| 6-గురు | అనూరాధ |
| 12-బుధ | ధనిష్ఠ |
| 13-గురు | శతభిషం |
| 16-ఆది | రేవతి |
| 20-గురు | రోహిణి |
| 21-శుక్ర | మృగశిర |
| 24-సోమ | పునర్వసు |
| 30-ఆది | హస్త |

**2004 - జూన్**

| తేది వారము | శుభ నక్షత్రం |
|---|---|
| 3-గురు | అనూరాధ |
| 7-సోమ | శ్రవణం |
| 9-బుధ | శతభిషం |
| 12-శని | రేవతి |
| 20-ఆది | పునర్వసు |
| 21-సోమ | పుష్యమి |
| 26-శని | హస్త |
| 28-సోమ | స్వాతి |
| 30-బుధ | అనూరాధ |

**2004 - జులై**

| తేది వారము | శుభ నక్షత్రం |
|---|---|
| 4-ఆది | శ్రవణం |
| 15-గురు | మృగశిర |
| 18-ఆది | పుష్యమి |
| 23-శుక్ర | హస్త |
| 24-శని | చిత్త |
| 25-ఆది | స్వాతి |

**2004 - ఆగష్టు**

| తేది వారము | శుభ నక్షత్రం |
|---|---|
| 1-ఆది | శ్రవణం |
| 2-సోమ | ధనిష్ఠ |
| 6-శుక్ర | రేవతి |
| 11-బుధ | మృగశిర |
| 13-శుక్ర | పునర్వసు |
| 14-శని | పుష్యమి |
| 22-ఆది | స్వాతి |
| 28-శని | శ్రవణం |

**2004 - సెప్టెంబర్**

| తేది వారము | శుభ నక్షత్రం |
|---|---|
| 9-గురు | పునర్వసు |
| 10-శుక్ర | పునర్వసు |
| 11-శని | పుష్యమి |
| 16-గురు | హస్త |
| 17-శుక్ర | చిత్త |
| 18-శని | స్వాతి |
| 20-సోమ | అనూరాధ |
| 25-శని | శ్రవణం |

**2004 - అక్టోబర్**

| తేది వారము | శుభ నక్షత్రం |
|---|---|
| 4-సోమ | రోహిణి |
| 7-గురు | పునర్వసు |
| 8-శుక్ర | పుష్యమి |
| 22-శుక్ర | శ్రవణం |
| 23-శని | ధనిష్ఠ |
| 24-ఆది | శతభిషం |

**2004 - నవంబర్**

| తేది వారము | శుభ నక్షత్రం |
|---|---|
| 1-సోమ | మృగశిర |
| 3-బుధ | పునర్వసు |
| 4-గురు | పుష్యమి |
| 5-శుక్ర | పుష్యమి |
| 10-బుధ | హస్త |
| 18-గురు | శ్రవణం |
| 19-శుక్ర | ధనిష్ఠ |
| 27-శని | రోహిణి |
| 28-ఆది | మృగశిర |

**2004 - డిసెంబర్**

| తేది వారము | శుభ నక్షత్రం |
|---|---|
| 2-గురు | పుష్యమి |
| 8-బుధ | చిత్త |
| 9-గురు | స్వాతి |
| 16-గురు | ధనిష్ఠ |
| 17-శుక్ర | శతభిషం |
| 24-శుక్ర | రోహిణి |
| 26-ఆది | మృగశిర |
| 29-బుధ | పుష్యమి |

**2005 - జనవరి**

| తేది వారము | శుభ నక్షత్రం |
|---|---|
| 3-సోమ | హస్త |
| 5-బుధ | స్వాతి |
| 7-శుక్ర | అనూరాధ |
| 12-బుధ | శ్రవణం |
| 16-ఆది | రేవతి |
| 21-శుక్ర | రోహిణి |
| 22-శని | మృగశిర |
| 24-సోమ | పునర్వసు |
| 31-సోమ | హస్త |

**2005 - ఫిబ్రవరి**

| తేది వారము | శుభ నక్షత్రం |
|---|---|
| 4-శుక్ర | అనూరాధ |
| 9-బుధ | ధనిష్ఠ |
| 13-ఆది | రేవతి |
| 18-శుక్ర | మృగశిర |
| 20-ఆది | పునర్వసు |
| 21-సోమ | పుష్యమి |
| 27-ఆది | హస్త |

**2005 - మార్చి**

| తేది వారము | శుభ నక్షత్రం |
|---|---|
| 3-గురు | అనూరాధ |
| 12-శని | రేవతి |
| 16-బుధ | రోహిణి |
| 17-గురు | మృగశిర |
| 20-ఆది | పునర్వసు |
| 21-సోమ | పుష్యమి |
| 27-ఆది | చిత్త |
| 28-సోమ | స్వాతి |
| 30-బుధ | అనూరాధ |

ఏ నెంబరు టెలిఫోన్ అయినా బిల్లు కట్టనిదే మ్రోగదు. (న్యూమరాలజీ)

కరెంటు మీటర్ల నెంబర్లు మారినా బిల్లులో మార్పు రాదు. (న్యూమరాలజీ)

'రాహుకాల దీపం' అను తైలంతో రాహుకాల దీపారాధన విశిష్టమైనది.

గవర్నర్ల అధికారాలు-నిర్ణయాలు అత్యంత వివాదాస్పదం అవుతాయి.